# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES

[*Part II–Proceedings other than Questions and Answers*]

## OFFICIAL REPORT

---

*Sixth day of the Eleventh Session of the*
*Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Saturday, the 3rd December, 1960*

The House met at Nine of the Clock

[*The Deputy Speaker in the Chair*]

QUESTIONS AND ANSWERS

( SEE PART I )

### PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

*Amendments to the Madras Public Service Commission Regulations, 1950, as adopted in Andhra Pradesh*

Notification issued with G. O. Ms. No. 1094, General Administration (Services A) dated 19–7–1960.

**The Chief Minister (Sri D Sanjivayya)*: Sir, I beg to lay on the Table: (1) a copy of notification issued with G. O. Ms. No. 1094, General Administration (Services–A) dated 19–7–1960 making an amendment to the Madras Public Service Commission Regulations, 1950, as adapted in Andhra Pradesh in accordance with Clause (5) of Article 320 of the Constitution.

Notification issued with G. O. Ms. No. 1217 dated 9–8–1960.

(2) a copy of notification issued with G. O. Ms. No. 1217, General Administration (Services-A) dated the 9th August 1960 making an amendment to the Madras Public Service Commission Regulations, 1950, as adapted in Andhra Pradesh in accordance with Clause (5) of Article 320 of the Constitution.

Notification issued with G. O. Ms. No. 1259 dated 16th August 1960.

(3) a copy of notification issued with G. O. Ms. No. 1259, General Administration (Services-A) dated the 16th August, 1960, making an amendment tothe Madras Public Service Commission Regulations 1950 as adapted in Andhra Pradesh in accordance with clause (5) of Article 320 of the Constitution.

Notification issued with G. O. Ms. No. 1318 dated 27th August 1960.

(4) a copy of notification issued with G. O. Ms. No. 1318, General Administration (Services-A) dated the 27th August 1960 containing an ad hoc Regulation in accordance with Clause (5) of Article 320 of the Constitution.

*The Deputy Speaker*: Papers laid on the Table.

*Annual Report on the Working and Affairs of the Nizam Sugar Factory Limited.*

*Sri D. Sanjivayya* : I beg to lay on the Table the Annual Report on the working and affairs of the Nizam Sugar Factory Limited and Audit Report made by the Comptroller and Auditor General of India for the year ending 30th June, 1959, in compliance with Section 639 (2) of the Companies Act, 1956,.

*The Deputy Speaker*: Papers laid on the Table.

## GOVERNMENT RESOLUTION

### *re : Allocation of Waters of Krishna and Godavari Rivers*

*శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: సభాధ్యక్షా, ఈ సమస్యమీద దాదాపు ముఖ్యమైన విషయాలన్నీ మంత్రిగారు మొదట చేసిన ప్రసంగంలోను, తరువాత ప్రతిపక్షనాయకులు సుందరయ్యగారు చేసిన ప్రసంగంలోను అన్ని దృక్కోణాలనుంచి తీసుకురాబడ్డాయి. తరువాత ఇచ్చిన ఉపన్యాసాలలో వావిలాల గోపాలకృష్ణయ్యగారు, రాజగోపాల నాయుడుగారు, అంతర్జాతీయ చట్టరీత్యాకాని ఇపుడు ఆచరణలో ఉన్నవిధానం దృష్ట్యాకాని మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న stand, దృక్పథం ఎంతపొరపాటుగా ఉందో, దేశ అవసరాలకు ఎట్లు నిరర్థకం అవుతుందో తుణ్ణంగా చెప్పారు. అంతర్జాతీయ చట్టాల

రీత్యా ఇటువంటి సమస్యలమీద ఇటీవల మెహతా అనే ప్రధానులైన ఇంజనీరు ఒకరు వ్రాసినవ్యాసాన్ని దృష్టిలో పెట్టుకుని మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న stand ఎంత అసందర్భంగా ఉన్నదో చెప్పడానికే నేను ఇపుడు మాట్లాడ దలచాను. మహారాష్ట్ర ప్రభుత్వం 1951 ఒప్పందాన్ని తిరుగదోడాలని మార్చా లని మొట్టమొదటగా raise చేసినది. దానికి కారణం లేకపోలేదు వారు ఎన్ని ఇతర కారణాలు చెప్పినా కొన్ని సత్యాలను మాత్రం మహారాష్ట్ర ప్రభుత్వం మరచిపోలేదు 1951 ఎగ్రిమెంటును ఆనాటి బొంబాయి ప్రభుత్వం ratify చేసిన విషయాన్ని ఏవిధంగా మహారాష్ట్ర ప్రభుత్వం మరచిపోయిందో అర్థం కాదు. ఆ ఎగ్రిమెంటులోనే 25 సంవత్సరాలైతేనే కాని దానిని పునరాలో చించ డానికి వీలులేదని ఖచ్చితంగా వ్రాయబడ్డది. 25 సంవత్సరాలవరకు చేసుకున్న ఎగ్రిమెంటును గౌరవింపలేకపోతే పరిస్థితులు ఏ విధంగా ఉండ గలవో సుందరయ్యగారు వివరించి చెప్పారు. ఇక్కడ ఉపన్యాసాలను పూర్తిగా నార్త్ ఇండియా పత్రికల్లో వేసినట్లయితే, నేను ఈ సభద్వారా కొన్ని విషయా లను భారతదేశ ప్రజలందరి దృష్టికి తీసుకురాదలచాను. 25 సంవత్సరాల వరకు అంగీకరిస్తూ ఒక తడవ చేసుకొన్న ఎగ్రిమెంటును ఉల్లంఘిస్తూ దానిని తిరుగ దోడాలని ప్రయత్నము చేయడము న్యాయం కాదని అనుకుంటున్నాను. ఆ ఎగ్రిమెంటును అంగీకరించినపుడు కండిషన్సు కాని షరతులుకాని ఏమైనా పెట్టారా అంటే ఏమీ పెట్టలేదు. ఆ అగ్రిమెంటు జరిగిన సందర్భములో కేంద్ర మంత్రివర్గములో మంత్రిగా ఉండే గాడ్గిల్‌గారు కేవలము మహా రాష్ట్ర మంత్రి అనిపించేటట్లు, కేవలము బొంబాయి రాష్ట్రములోని మహా రాష్ట్రులకు మాత్రమే తాను మంత్రిగావున్నట్లు మాట్లాడారు. బొంబాయి రాష్ట్రంలోని వెనుకబడ్డ ప్రాంతాలకు నీరు చాలా తక్కువ అయిపోతుంది. కాబట్టి తమకు ఇంకా ఎక్కువ కోటా నీరు కావాలని గాడ్గిల్‌గారు వాదిం చారు కేంద్రమంత్రులుగా ఎవరున్నప్పటికి వారు యావద్భారత దృక్పథాన్ని కలిగి ఉండవలసి ఉంటుంది. కాని అప్పట్లో ఆ రకంగా జరిగినట్లు కనిపించదు. ఆంధ్రదేశంనుంచి కాని హైదరాబాదునుంచి కాని ఆంధ్రులైన వారెవ్వరూ ఆ సమావేశంలో పాల్గొన్నారని చెప్పాటానికి వీలుపడదు. ఆంధ్రులతరఫున ఆ సమావేశంలో పాల్గొన్నవారు అన్యాయం చేశారని ఆపాదించడంకాదు. వారు ఆంధ్రుల మేలుకోసము ప్రయత్నము చేశారు. ఆంధ్రాభిమానముతో వారు పనిచేయలేదని చెప్పడానికి మాత్రమే నేను చెబుతున్నాను హైదరా బాదు ప్రభుత్వం తరఫున వెల్లోడిగారు, మద్రాసు ప్రభుత్వం తరఫున భక్త వత్సలంగారు ఆ సమావేశంలో పాల్గొన్నారు. వారెవరూ ఆంధ్రులుకారు, న్యాయంగా కొన్ని ఫండమెంటల్ సూత్రాల ననుసరించి ఏ విధంగా water

distribution జరగాలో హైదరాబాదు ప్రభుత్వం తరఫున వెళ్ళిన వెల్లోడీగారు కాని మద్రాసు ప్రభుత్వం తరఫున వెళ్ళిన భక్తవత్సలంగారు కాని చెప్పి మద్రాసు, హైదరాబాదు ప్రభుత్వాలకు రావలసిన కోటాను fix చేయించడం జరిగింది. ఇందులో ప్రధానంగా ఏదో ఆంధ్ర chauvinism తో ఏదో చేసి ప్రత్యేకంగా ఒరగబెట్టారనుకునేందుకు వీలులేదు న్యాయంగా ఎంతవరకు రావాలో ఆ విధంగా మాత్రమే వచ్చింది. ఆ నాడు కేంద్రంలో మంత్రిగా వున్న గాడ్గిల్ గారు మరీ పట్టుబట్టడంవల్ల, సభ్యులందరిమీద వత్తిడి తేవడంవల్ల ఆనాడున్న బొంబాయి ప్రభుత్వానికి రావలసిన వాటాకంటె 4% ఎక్కువగా ఇవ్వడం జరిగింది అయితే ఈ సందర్భంలోనే మహారాష్ట్ర ప్రభుత్వం కొన్ని విషయాలు తీసుకువచ్చి చెబుతోంది. ఇప్పటికే ఆంధ్రదేశంలో వ్యవసాయాభివృద్ధి విపరీతంగా జరిగిపోతోంది; irrigated land చాలా ఎక్కువగా ఉంది, మా రాష్ట్రంతో పోల్చిచూస్తే చాలా ఎక్కువగా ఉందని వారు చెబుతున్నారు. ఒక రకంగా చూస్తే ఎక్కువగా ఉన్నమాట వాస్తవమే దానికి ప్రధానమైన కారణం ఎక్కువ వనరులు వుండడం, వ్యవసాయానికి లాయకీ అయిన భూమి ఎక్కువగా ఉండడం అందువల్లనే వ్యవసాయం ఎక్కువగా అభివృద్ధి చెందుతున్నది. ఈ సందర్భంలో నేను మహారాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన మెమోలో ఒక విషయం తీసుకువచ్చి చెబుతున్నాను. Cultivable area 100 ఎకరాలను ఒక యూనిట్‌గా తీసుకుంటే మహారాష్ట్రంలో 1,34,086 ఎకరాలుంటే ఆంధ్రలో 1,12,152 ఎకరా లున్నాయి. అంటే మొత్తము తీసుకుంటే 3 లక్షల ఎకరాలు మాత్రమే వారు చెప్పిన ప్రకారంగా చూసుకుంటే మహారాష్ట్రకంటె మనకు ఎక్కువ సాగవుతున్నట్లు కన్పిస్తుంది. మన ప్రాజెక్టులన్నీ పూర్తి అయితే ఇంకా ఎక్కువ సాగవుతుంది అంటున్నారు. ఒక్క 3 లక్షల ఎకరాలకు గందరగోళం చేస్తున్నారంటే నాకు మాత్రము ఏ విధంగాను అర్థంకావడంలేదు. దీని ఉద్దేశం బోధపడడం లేదు. అయితే వారికి పరిశ్రమలలోను ఇతర విధాలుగాను జరిగిన అభివృద్ధిని తీసుకుచూస్తే మనం మాత్రమేకాదు, భారతదేశంలోని ఏ ప్రాంతంకూడా అంతగా అభివృద్ధి చెందలేదని బోధపడుతుంది. మైసూరు ప్రభుత్వాన్ని కాని ఒరిస్సా ప్రభుత్వాన్ని కాని మధ్యప్రదేశ్ ప్రభుత్వాన్ని కాని రాజస్థాన్ ప్రభుత్వాన్ని కాని మనమీద రెచ్చగొట్టడానికి చూస్తే అది అంత సరియైన పద్ధతి కాదేమో అనిపిస్తుంది. మన జాతీయ ఐక్యత దృష్ట్యా చూస్తే అలాంటి విధానాలను అవలంబించడం వల్ల దక్షిణాది రాష్ట్రాలను రెచ్చగొట్టడం చాలా తేలిక అనే విషయం జ్ఞాపకం పెట్టుకోవాలి. ఈనాడు బొంబాయిలో జరిగిన పారిశ్రామికాభివృద్ధి, ఇతర అభివృద్ధులను చూస్తే మిగిలిన అన్ని రాష్ట్రాలుకూడా చాలా బాధపడాలేమో

అనిపిస్తుంది. మొత్తం దేశం దృష్ట్యా చూస్తే ఒక ప్రాంతం అయినా అభివృద్ధి చెందుతోందని మనం అనుకుంటుంటాము ఆంధ్రదేశంలో ఏదో మూడు లక్షల ఎకరాలు ఎక్కువ సాగులోనికి తీసుకువచ్చారని గోరంతలు కొండంతలు చేసి ఒప్పుకున్న ఎగ్రిమెంటును తిరగదోడాలనే దృక్పథం ప్రకటిస్తున్నారంటే చాలా దురదృష్టకరమైన ఫలితాలకు దారితీస్తుందని చెప్పకతప్పదు

మన అభివృద్ధిని గురించి ఒక విషయం చెప్పారు ఈ సందర్భంలో సభ దృష్టికి ఇంకొక విషయం తీసుకురావలసి వస్తుంది. నేను చెప్పబోయే పాయింటు శ్రీ సుందరయ్యగారు తమ ప్రసంగములో ముగింపుముందు చెబుదాం అనుకున్నారు చెప్పడానికి అవకాశం దొరక్క ఆ విషయాన్ని నాకు వదలిపెట్టారు వారు యిచ్చిన లెక్కలదృష్ట్యా చూచుకున్నా విద్య విషయంలో, పరిశ్రమల విషయంలో ఆంధ్రప్రాంతంకంటె మహారాష్ట్ర మైసూరు ప్రాంతాలు ఎన్నిరెట్లు ఎక్కువ అభివృద్ధి చెందినవో యీనాడు సభవారి దృష్టికి తీసుకువస్తున్నాను

| | మహారాష్ట్ర | మైసూరు | ఆంధ్ర |
|---|---|---|---|
| జనాభా | 350 లక్షలు | 220 లక్షలు | 340 లక్షలు |
| జాయంటుస్టాకు కంపెనీలు | 314 కోట్లు | — | 22.7 కోట్లు |

ఎంత శాతము ఎక్కువగా ఉందో దానినిబట్టి బోధపడుతుంది

| | మహారాష్ట్ర | మైసూరు | ఆంధ్ర |
|---|---|---|---|
| పెట్టుబడి తలకు | 90 | — | 6 2 |
| ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులు | 7 లక్షలు | 1,13,000 | 1,97,000 |

ఆ రకంగా ఫ్యాక్టరీ కార్మికులు ఆంధ్రకంటె 350% మహారాష్ట్రలో ఉన్నారు. మైసూరు రాష్ట్ర జనాభాతో పోల్చినప్పుడు మనకంటె ఎక్కువగా కార్మికులున్నారు.

| | మహారాష్ట్ర | మైసూరు | ఆంధ్ర |
|---|---|---|---|
| తలకువచ్చే ఆదాయం | 294.5 | — | 214.5 |
| పెద్ద ఫ్యాక్టరీలలో పెట్టుబడి | 198 కోట్లు | 41.8 కోట్లు | 37.5 కోట్లు |

పెట్టుబడి విషయంలో ఆంధ్రప్రాంతం ఎంత వెనుకబడివుందో తెలుస్తుంది. మైసూర్లులో 41.8 ఉంటే మనకు 37.5 ఉంది. ఇంత అధ్వాన్నంగా పరిస్థితులుంటే ఏమి సమాధానం చెబుతారు? మనంకూడా 198 కోట్లవరకు

వచ్చేంతవరకు మహారాష్ట్రవారు ఏ విధమైన పరిశ్రమలు కోరకుండా అట్లాగే ఆగిపోవడానికి సిద్ధంగా ఉన్నారా ? అందుకు వారు అంగీకరిస్తారేమో తెలుసుకో వలసిన అవసరముంది వారు చెప్పినవాదన చూసుకుంటే "మాకు elecrtic power కావాలి. నేను నీరంతా తీసుకునిపోయి అరేబియా సముద్రములో పారబోయాలి" అని కోరుతున్నారు. ఇరిగేషను కోసం కాదు. వారిచ్చిన మెమోరాండం చూస్తే యిప్పటికి కూడా వారి irigation projects finalise చేసుకోలేదు. పరిశ్రమల అభివృద్ధికి power కోసం నీటిని కోరుతున్నారు. వారిదృష్టి పరిశ్రమలమీద కేంద్రీకరిస్తూ పదో ఆంధ్రులు కొద్దిగా వ్యవసాయం అభివృద్ధి చెందినదని సమస్యను తిరుగదోడడంలో వ్యవసాయంలో యే యితర ప్రాంతం అభివృద్ధికాకుండా ఉండాలనే ధోరణి ఏ విధముగాను సవ్యంగా లేదనుకొంటాను

| | మహారాష్ట్ర | మైసూరు | ఆంధ్ర |
|---|---|---|---|
| క్రొత్తగా తయారయ్యే ఫ్యాక్టరీ విలువ. ఎంత produce చేస్తున్నారనేది | 110.24 కోట్లు | 12.89 కోట్లు | 10 55 కోట్లు |
| కార్మికుని సగటు సంవత్సర ఆదాయం | 1671 | 1023 | 752 |
| తలకు విద్యుచ్ఛక్తి | 64 యూ. | 41 యూ. | 8 యూ. (1957 లెక్కల ప్రకారం) |
| పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి వినియోగం | 156 కో.యూ. | 54 కో.యూ. | 26 కో.యూ. |
| ప్రాథమిక విద్య | 37.42 ల. విద్యా | 18.30 ల. విద్యా. | 25 7 ల. విద్యా. |
| సెకండరీ విద్య | 7 ల. విద్యా. | 222 వేలు | 384 వేలు |
| కాలేజీలలో విద్యార్థులు | 95 వేలు | 42 వేలు | 55.5 వేలు |
| ఆహార ధాన్యాలు | 65 ల. టన్నులు | 33.80 ల. టన్నులు | 55.43 ల. టన్నులు |

వ్యవసాయం ఆంధ్రలో అభివృద్ధి చెందినదని చెబుతున్నారు, అక్కడున్న లెక్క చూసుకొంటే మహారాష్ట్ర అధికంగా పండిస్తోన్నదనే విషయం బోధ

పడుతున్నది. జనాభాతో పోల్చిచూస్తే 117% వాళ్ళది, మనది 100% అని తీసు కొన్నప్పుడు.

| | మహారాష్ట్ర | మైసూరు | ఆంధ్ర |
|---|---|---|---|
| చెరకు | 776 వేల టన్నులు | 313 వేల టన్నులు | 513 వేల టన్నులు |

అంటే మనకంటె మహారాష్ట్ర 115% ఎక్కువ ఉత్పత్తి చేస్తున్నది

| | | | |
|---|---|---|---|
| ప్రత్తి | 1239 వేల బేళ్లు | 512 వేల బేళ్లు | 135 వేల టన్నులు |
| నూనెగింజలు | 841 వేల టన్నులు | 667 వేల టన్నులు | 1251 వేల టన్నులు |
| పొగాకు | 14 వేల టన్నులు | 21 వేల టన్నులు | 129 వేల టన్నులు |

మనం ఎక్కువగా పొగాకు పండిస్తున్నాం, అంతేకాదు Net area sown తీసుకుంటే మహారాష్ట్ర 63% ఆంధ్ర 43%. ఈ లెక్క ప్రకారం చూసు కుంటే ఆంధ్రకు విపరీతంగా ఎవరికీ ఎక్కువకాకుండా అంతా వస్తుందనేవాదన సరిగా లేదని నేను సభవారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ రకమైన వాదన మంచిది కాదనే విషయాన్ని సభద్వారా మహారాష్ట్రలో ఉన్న వివిధ పార్టీల నాయకులందరికి విజ్ఞప్తి చేయదలచుకున్నాను అగ్రిమెంటును తిరగ దోడి నప్పుడు వారు దేనిమీద ఆధారపడుతున్నారు. River basin to be taken as the area. ఎంతసేపూ మా ప్రాంతంలో ఎన్నివేల చదరపుమైళ్ళలో నది ప్రవహిస్తున్నది, ఆంధ్రలోనూ మిగిలిన చోట్లనూ ఎంత ప్రవహిస్తున్న దనే దాంతో పోల్చి ఆంధ్రకు ఎక్కువయిందనే విషయాన్ని తీసుకు వస్తున్నారు. నా పాయింటు ఏమంటే River basin మహారాష్ట్ర ప్రభుత్వము తప్ప ఏ యితర ప్రభుత్వాలైనా అంతర్జాతీయంగా గాని భారతదేశంలో గాని starting point గా తీసుకున్న ఘటనలు ఎక్కడైనా ఉన్నవా అని అడుగుతున్నాను. River basin ను ప్రాతిపదికగా తీసుకోవడం అంటే ఎవరికి ఏది ఉపయోగంగా ఉంటే అదే తీసుకోవడమా లేక అందరికీ అంగీ కారమైన సూత్రాలు ఎవైనా ఉన్నాయా ? నిన్న సుందరయ్యగారు పంజాబు నదీజలాన్ని రాజస్థాన్ ప్రాంతములో సాగుచేయడానికి ఏ విధముగా తీసుకు వెళ్ళారో చెప్పారు. అప్పుడు యీ సూత్రము యేమైపోయింది ? ఆనాడు బొంబాయి ప్రభుత్వంగాని కేంద్రప్రభుత్వంలో ఉన్న బొంబాయి ప్రభుత్వ నాయకులు గాని ఎందుకు అభ్యంతరాలు తెలియజేయలేదు అని మనం ఆలో చించవలసి వస్తుంది. ఈ సందర్భంలో సభవారి దృష్టికి కొన్ని విషయాలు తీసుకువస్తున్నాను. అంతర్జాతీయంగా తీసుకోండి. మొన్న సుందరయ్యగారు మాట్లాడుతూ అమెరికాలో Irrigation Development and Public Water Policy అనే పుస్తకంనుంచి extrats టైపు చేయించి తెచ్చాను.

River water ను యే విధంగా distribute చేయాలని River basin ఎక్కడైనా starting point గా తీసుకున్న ఘటనలున్నాయా అనే దానికి సంబంధించినది మీ దృష్టికి తీసుకువస్తాను

"The wood settlers were confronted with the problem of distributing a meagre supply of water for irrigation purposes. The doctrine of riparian rights was not suited to the development of the irrigation farming and it was promptly repudiated. The water law developed in wood and those which evolved in other isolated communities of the west had one thing in common which was foreign to the riparian doctrine: Beneficial use was declared to be the basis, the measure and the limit of water right. No man has a right to waste one drop of water that another man can turn it into bread." అని యిక్కడ చెప్పారు. అధ్యక్షా, అర్ధగంటలో పూర్తి చేయాలని చెప్పారు. మరొక 15 నిముషాలు యివ్వండి. చాలు

డిప్యూటీ స్పీకర్: అర్ధగంటలోనే ముగించవలసి ఉంటుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: అలా అయితే ముగించేస్తాను దాని గురించి యింకొకటి చదువుతాను.

"Western water law, then, as we know it today, is a result of trial and error, gradual experimentation and the obvious need for the new rules of the game. If water was to be used effectively for irrigation purposes as well as other uses, land contiguous to the stream was not the place where water was to be utilised."

నేను ఈ వాక్యాన్ని మహారాష్ట్ర ప్రభుత్వముయొక్క దృష్టికి తీసుకొని రావాలని కోరుతున్నాను.

"For irrigation purposes as well as other uses, land contiguous to the stream was not the place where water was to be utilised. In the case of irrigation, drench land some distance above and remote from the stream channel was often more fertile and the better adapted to agriculture."

ఇది దృష్టిలో పెట్టుకొంటే మన ఆంధ్రప్రాంతములో వ్యవసాయం ఏ విధముగా అభివృద్ధిచెందినదో బోధపడుతుంది. ఈ సందర్భములో నిన్న సుందరయ్య

గారు refer చేశారు 'Inter State water relations of the Nations' by Dr. Mehata, Central Water and Power Commission దానికి సంబంధించినవారు వ్రాసిన వ్యాసములోనుంచి రెండుభాగాలు మాత్రమే చదువుతాను

"... that the water of a river should be utilised to the best possible advantage for the maximum good of the maximum number in the tanks commanded by the river irrespective of territorial boundaries."

"The Principle of Water Distribution—The general principle governing the utilization of water of the Inter-State rivers or river valleys is that the water should be distributed in the best interests of the public at large irrespective of the State boundaries subject always to the proviso that the established rights are fully safeguarded or compensated for and that prior recognition is given to the riparian owners and that their rights in the water are limited only by the economic factor."

అనేది మనకు స్పష్టముగా బోధపడుతుంది బ్రిటిష్ ప్రభుత్వమున్న రోజులలోకూడ ఈ సూత్రాన్ని ఖాతరుచేయకుండా ఈనాడు మహారాష్ట్ర ప్రభుత్వము river basin ను మాత్రమే దృష్టిలోకి తీసుకోవాలని చెప్పడము సరియైనదికాదు. మహారాష్ట్ర ప్రభుత్వము కొన్ని అభ్యంతరాలు చెపుతూ వచ్చింది. "1951 conference జరిగిన రోజున మావద్ద సరియైన information లేదు మా Potentiality ఎంతో విచారణ చేయకుండా Agreement జరిగింది" అని చెబుతున్నారు ఆ రోజున conference జరిగేటప్పుడు The object of the conference ఏమిటని ఆ conference కు అధ్యక్షత వహించిన వి. టి. కృష్ణమాచారిగారు అడిగారు. వి. టి. కృష్ణమాచారిగారు "The object of the conference was to discuss the utilisation of the supplies in Krishna and Godavari so that an assessment could be made of the relative merits of the projects proposed for inclusion in the Second Part of the Five Year Plan" అని చెప్పారు. రెండవ పంచవర్ష ప్రణాళికలో ఏయే ప్రాజెక్టులు చేర్చాలి అనే విషయము మీద నిర్ణయము తీసుకోవాలని అన్నారు. ఆ నిర్ణయము తీసుకొనేటప్పుడు రెండవ ప్రణాళికలో వేసిన ప్రాజెక్టులన్నికూడ రెండవ ప్రణాళికలోనే పూర్తి చేయడానికి పూనుకోలేదు. అంతకుతగ్గ డబ్బుకూడ ఇవ్వలేదు. తగిన డబ్బు అయినా ఇచ్చినట్లయితే మన ఇంజనీర్లు రెండవ ప్రణాళికా కాలములోనే

పూర్తిచేయడానికి అవకాశము వుండేది బొంబాయి ప్రభుత్వము తరఫున కేంద్రములో పనిచేస్తున్న గాడ్గిల్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భములోనే బొంబాయి ప్రభుత్వము ఈప్రాజెక్టులను మాత్రమే కాదు, అనేక క్రొత్తప్రాజెక్టులను propose చేసినది. ఈప్రాజెక్టులన్నింటికి నీరు కావాలని చెప్పింది ఆ సమావేశములో బొంబాయి ప్రభుత్వమువారు వారికి ఏయే ప్రాజక్టులు కావాలో వివరముగాపెట్టారు. Estimates లేనివికొన్నిటిని ఊహించిపెట్టారు. ఎన్ని projects propose చేయడానికి వీలుందో అన్ని Projects Propose చేసి ఈరోజున "మేము ఆలోచించుకోకుండా వచ్చాము ఆంధ్ర ఇంజనీర్లు, హైదరాబాద్ ఇంజనీర్లు తయారుగావచ్చి మామీద రుద్దారు" అని అనడము సరియైనది కాదు 1951 conference లో ఈ allocation జరిగినపుడు వున్న relative data సరిగా లేదని వారు చెపుతున్నారు మహారాష్ట్ర ప్రభుత్వము కొయినా ప్రాజెక్టుమీద వివరాలన్నీ ప్రకటించింది. దాన్ని చదివితే ఈనాటికికూడ వారి ప్రాజెక్టులకు estimates సరిగాలేవని బోధపడుతుంది. మహారాష్ట్రవారు వారి పరిశ్రమలన్నింటిని అభివృద్ధిచేసుకొన్న తరువాత వారికి ఏయే ప్రాజెక్టులు ఎక్కడున్నవో ఆలోచించుకోడానికి పూనుకొన్నారనేది స్పష్టముగా బోధపడుతుంది. ఆ ప్రాజెక్టులన్నీ నిర్ణయించుకొని వారు చెప్పేవరకు ఇతర రాష్ట్రాల వారు ఊరుకోవలసినదేనా? అంతవరకు ఈ నీరంతా సముద్రముపాలు కావల్సిందేనా ? 1951 agreement సరిగాలేదని వారు చెపుతున్నారు. దానికి మన ఇంజనీర్లు సరియైన సమాధానమిచ్చారు. ఈ రోజునవున్న సూత్రాలు ఏమిటి ? కొత్త సూత్రాలను కనిపెట్టారా అంటే దానికి సమాధానములేదు. వారికి కేంద్రములో ఎక్కువ పలుకుబడి వుందనో, పెట్టుబడిదారులు back చేసే వారున్నారనో వాటిని ఆధారముచేసుకొని తిరగతోడ్డముగా కనపడుతోంది. నిష్పక్షపాతముతో ఆలోచించినట్లయితే ఎక్కడా తిరగదోడేందుకు ఆస్కారము లేదు 1951 అగ్రిమెంటు ప్రకారం 67,500 m. c feet మాత్రమే వారు తీసుకోవలసివుంటే ఈరోజున దానికి రెండుమూడు రెట్లు తీసుకోడానికి పూనుకొంటున్నారు. Andhra Valley లో వున్న టాటాగారు ఇప్పటికే ఒక బ్రహ్మాండమైన Power project కట్టారు. ఇంకా పెంచడానికి పూనుకొంటున్నారు. ఒక సమాచారము తెలియజేయమని మంత్రిగారిని అడుగుతున్నాను. ఈ విధముగా మహారాష్ట్రవారు పునాదులు ఎక్కువగావేసి ఎత్తును పెంచడానికి పూనుకొంటూంటే మన ప్రభుత్వము అభ్యంతరము తెలిపిందా ? టాటాగారు power project పెంచడానికి ప్రయత్నము చేస్తూవుంటే అభ్యంతరం తెలిపిందా లేక మనకు తెలియకుండా జరిగిపోతుందా అనేది తెలియజేయాల్సివుంది. కోయినాకు ఎక్కువనీరును ఉపయోగించుకోవాలని మహారాష్ట్రవారు

నిశ్చయించుకొన్నారు. మైసూరువారు దానికి అంగీకరించినట్లులేదు అవన్నీ చూస్తే బొంబాయి ఇంజనీరుగారు ఒకచోట అంగీకరించిందని చెప్పారు మరొక చోట మైసూరు అంగీకరించలేదని ఆ రిపోర్టుచదివితే బోధపడుతుంది మైసూరు ప్రభుత్వానికి రావలసిన నీరును ఏదోవిధముగా మన వాటాలోనుంచి తీసుకొని వెళ్ళి ఇస్తామని వాగ్దానం చేశారో ఏమోగాని మొత్తముమీద వారు కోయినా ప్రాజక్టును పూర్తిచేయదలచు కొన్నారు Electricity కావలసివుంటే దానిని ఉత్పత్తి చేసుకోడానికి అనేక మార్గాలున్నవి అంతర్జాతీయ సూత్రాలను అనుసరించి చూసినా, బ్రిటిష్ప్రభుత్వ మనుసరించిన విధానము చూసినప్పటికి మహారాష్ట్ర ప్రభుత్వము తీసుకొన్న stand చాల వ్యతిరేకముగా వుందని చెపుతూ మన ప్రభుత్వము తగినచర్యలు తీసుకొంటుందనే విశ్వాసముతో ముగిస్తున్నాను

*శ్రీ పి రామాచార్లు (ధర్మవరం - జనరల్) అధ్యక్షా, ఈ విషయాన్ని గురించి చాలామంది మాట్లాడారు దీనిపై వేరువిధంగా చెప్పటానికి తగిన ఆర్గ్యుమెంట్స్ ఏమీ కన్పించటంలేదు. ఆంధ్రులందరు, శాసనసభ్యులందరు ఈ విషయములో ఏకీభావంతో వున్నారు అందుకు సంతోషము కాని మనం ఎక్కువ చర్చ జరిపినందువల్ల లాభంవుంటుందా అని అనుమానంగావుంది. మనం 3, 4 రోజులు చర్చిస్తే మైసూరువారు, మహారాష్ట్రంవారు 5, 6 రోజులు చర్చించవచ్చు. అందువల్ల దీర్ఘకాలం ఉపన్యాసాలావల్ల లాభం వుంటుందని నేను అనుకోవటంలేదు. P W. D. మంత్రిగారు విషయాలన్నీ చక్కగా తెలిపారు. ప్రతిపక్ష సభ్యులు కూడ చక్కగా మాట్లాడినారు. ఆంధ్రులు చాలా ఉదారమైనవారు. ఎంతైనా త్యాగానికి అయినా ఓర్చుకోగలరు ఏదైనా దానం చేయటానికి సిద్ధంగా వుంటారు. మనం మద్రాసుకు గోదావరినీరు మళ్ళిస్తామని ఉపన్యాసాలు ఇచ్చాము. వారు వస్తుందనుకొన్నారు మళ్ళీ పునరాలోచించి తరలించటం చాలా కష్టమవుతుందనుకొంటున్నాము. రాష్ట్రం ఏర్పడినప్పుడు బరంపూర్ పోయింది. బళ్ళారి పోయింది. వాటిని మనం ఉపేక్షచేశాము. ఏ దేశమైనా తనదేశపు సరిహద్దును అప్పుడప్పుడూ పరిశీలిస్తూ వుండటములోనే దానియొక్క భద్రత ఆధారపడివుంటుంది. మనం సరిహద్దులను ఎప్పుడుఉపేక్షచేస్తామో అప్పుడే ఇటువంటి చిక్కులువస్తాయి. ఇండియాకూడ తన సరిహద్దులను సరిగా చూసుకోకుండా వుండటంవల్లనే చైనా ఆక్రమించిందని మనకు తెలుస్తోంది. గోపాలకృష్ణయ్యగారు ఆంధ్రులపౌరుషాన్ని వ్యక్తీకరిస్తారు. వారినిరెచ్చగొట్టటం ప్రమాదానికి హేతువని చెప్పారు. కాని మనది కొంచెం వ్యగ్రోత్సాహం అని చెబుతున్నాను, ఎప్పుడు బాధకల్గుతుందో అప్పుడు కొంచెం ఉద్రేకంగా మాట్లాడటం తరువాత మానుకోవటం జరుగుతుంది. మా అనంతపురం జిల్లా మైసూరురాష్ట్రా

నికి చాల చేరువుగావుంది. మాకు తుంగభద్ర వస్తే మా క్షామం పోతుందని మా చిన్నతనంనుండి అనుకొన్నాము, పేపరునడిపి ఆందోళనచేశాము ఏదో ప్రారంభమైనది ఎగువకాలువ త్రవ్వుతూవుండగా ఇటువంటి విషయాలు వచ్చి అది సాధ్యమవుతుందా లేదా అనే అనుమానం కల్గటానికి అవకాశం ఏర్పడింది త్రవ్విన కాలువలు పూడ్చుకోవలసి వస్తుందా ? లేక నీరు పారుతుందా అనే ఆలోచనలో పడ్డాము. తుంగభద్ర ఎగువకాలువ వచ్చినా కొద్ది తాలూకాలకే ఉపయోగపడుతుంది అందుచేత కడపజిల్లావరకు ప్రవహింపచేస్తే తప్ప మెట్ట తాలూకాలకు న్యాయం కలుగదు. ఎన్నోసార్లు ఈ విషయాన్ని చెప్పాము శాసనసభలో, ఆంధ్ర మహాసభలో 20 సంవత్సరాలనుండి చెబుతున్నాము. మాకు పెన్న జలాధారమైనది అనంతపురంజిల్లాలో 7 తాలూకాలలో ఇది ప్రవహిస్తున్నది పూర్వం ఏవో సౌకర్యాలువున్నా ఇప్పుడు ఒక చుక్కనీరులేకుండా చేయబడింది గత శతాబ్దంలో మైసూరువారితో చేసుకొన్న ఎగ్రిమెంటులో వారు కొన్ని చెఱువులు కట్టకూడదని వున్నది. పెన్నకు ఉపనది అయిన చిత్రావతి నదిక్రింద బుక్కపట్నం చెఱువు వుంది దాని ఆయకట్టు 3 వేల ఎకరాలు దాని క్రింద 10 వేల ఎకరాలు సాగవుతుంది అదేవిధంగా 9 శతాబ్దంలో కట్టిన నోలంబుపల్లం చెఱువు పరిగి చెఱువులు వున్నాయి. పూర్వం వున్న ఒడంబడికను వారు పాటించకుండా మైసూరువారు ఎక్కడపడితే అక్కడ కొత్త చెఱువులు కట్టుకొన్నారు. వారు వాటిని వృద్ధిచేసుకొన్నారు. అక్కడకు వెళ్ళిన మన వారు చూచి అవి ఎట్లా జరిగాయి ? అని ఆక్షేపించకుండా ఉన్నారు దురదృష్ట వశాత్తూ బ్రిటిష్ ప్రభుత్వం కాలంలో కూడ ఆంధ్రులు, ఆంధ్రేతరులు కూడ ఇంజనీర్లుగా వుండి వాటిని పరిశీలించటానికి పోయినప్పుడు మైసూరువారు చాలా మర్యాద చూపి బృందావన్, హవేలి ప్రాంతాలను చూపించి సంతోష పెట్టటం, వారు సంతోషపడి వాటిని చూడకుండా తిరిగి రావటంవల్ల వారేది చేసినా చెల్లింది. మన అన్వేషణలను మనవారే ఉపేక్ష చేయటంవల్లనే ఈ పరిస్థితి ఇంతవరకు వచ్చింది. 1951 ఒప్పందాన్ని తిరగతోడటం ఆవశ్యకత అయితే మొత్తం యావత్తు విషయాలన్నీ విచారించవలసి వస్తుంది. పెన్న విషయంకూడ విచారణ చేయవలసి వస్తుంది. అదీ ప్రమాదమైన విషయమే. తుంగభద్ర డాము మల్లాపురం వరకూ రావాలనే ఉద్యమం బళ్ళారివారు సాగించారు. ఇప్పటికి సాగిస్తున్నారు కాని అది కొనసాగటంలేదు. వాంఛూ మనకు అనుకూలంగా వ్రాస్తారని పెద్దలు చెప్పటంవల్ల, మనం ఏమరి వుండటం వల్ల మనం బళ్ళారి పోగొట్టుకొన్నాము. హోస్పేట మొదలైన తెలుగు ప్రదేశాలు వున్నాయి. అక్కడవున్న తెలుగు స్కూల్సును ఇప్పుడు కన్నడిగ స్కూల్సుగా మార్చారు అక్కడ తెలుగు మాట్లాడేవారు విశేషంగా ఉన్నారు

అటువంటి భాగాలు—హోస్పేట వరకూ మన ప్రదేశంలో వుండాలని మనం ఆందోళన చేయాలి మనం తప్పు చేశాము. ఒక పెద్దమనిషి చేసిన దానికి లోబడిపోయాము ఇప్పటికి అదేతప్పు చేయటానికి పూనుకొన్నాము ఇది పంచాయితీలకు వదులుతున్నామని మన పెద్దలు చెబుతున్నారు మనం పోట్లాడు కొన్నామా ? మనకు భూమి తగాదా వున్నదా ? వీటిని పంచాయితీలు ఏమి చూస్తాయి ? అని ప్రశ్నిస్తున్నాను దీనివల్ల ఏమీ లాభం జరగదు అందుచేత ఆర్బిట్రేషన్‌కు ఒప్పుకోకుండా మన హక్కులను కాపాడుకోవటానికి మనం ప్రయత్నించాలి ఇప్పటికైనా ఇంజనీర్లు, మంత్రులు మైసూరుకు వెడితే, బెంగుళూరు, బృందావన్ చూసి రాకుండా మన సరిహద్దు ఏది ? మనకు నీరు లేకుండా ఏ విధంగా అరికట్టుతున్నారు ? గత శతాబ్దిలో జరిగిన ఒప్పందాన్ని ఏ విధంగా ఉల్లంఘించారు అనే విషయాలను జాగ్రత్తగా పరిశీలించాలి మా జిల్లాకు క్షామం కలిగేటట్లు చుక్క నీరు రాకుండాచేస్తున్నారు బుక్కపట్నం చెఱువులో, పరిగి చెఱువులో నీరు లేదు పెన్నకు ఎన్ని ప్రాజెక్టులు కట్టినా పైనుండి నీరు రాకపోతే ఏమి ప్రయోజనం వుంటుంది ? వారు నీరంతా తమ సరిహద్దులో నిలద్రొక్కిసి మనకు చుక్క నీరు దక్కకుండా చేస్తున్నారు. మా జిల్లాకు కృష్ణా గోదావరి జలాలు ఎక్కువగా ఉపయోగపడకపోయినా తుంగభద్ర ఎగువ కాలువ పూర్తి అయితే కొంత మేలు కల్గుతుంది. అదికూడ క్షీణిస్తున్న దేమో అనిపిస్తున్నది. ప్రభుత్వం ఈ విషయాలన్నీ భోగట్టాతీసి వెనుకటి ఎగ్రీమెంట్ ప్రకారంచేస్తే తప్ప లేకపోతే మా జిల్లాకు క్షామం పోదని, క్షేమం కాదని మనవిచేసుకొంటూ ఇంతటితో విరమిస్తున్నాను

*డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి (వికారాబాద్-జనరల్): అధ్యక్షా ! ఈగోదావరి-కృష్ణానదీ జలాల పంపకంగురించి ఆంధ్రప్రదేశ్ మొత్తంలో ఏధోరణిలో ఆందోళనగా ఉందో, దానిని గురించి ఆంధ్రప్రజలు ఎంతగా బాధపడుతున్నారో ఆ సంగతి గత కొన్ని మాసాలనుంచి ఈ గోదావరి-కృష్ణా నీటి పంపకము విషయంలో మన ప్రక్కనుండే రాష్ట్రాలు అవలంబిచుచున్నపద్ధతి, బైటికి వచ్చినప్పటినుంచి చాలాబాధాకరంగాఉన్నది. దీనికిపూర్వం, పోచంపాడుప్రాజెక్టుకావాలి. పోచంపాడు ప్రాజెక్టు రావడంవల్ల తెలంగాణా ప్రాంతంలోని 5, 6 జిల్లాలకు నీటి వసతి ఏర్పాటు కావడానికి వీలుంటుందని, అటువంటి పోచంపాడు ప్రాజెక్టు ఏర్పాటు కావాలనే ఆందోళన ఎంతగానో ఉండి వెనుకటి హైదరాబాద్ ప్రభుత్వంచే రెండవ పంచవర్ష ప్రణాళికయొక్క draft తో దానికి 34 కోట్ల రూపాయలను కేటాయించి కేంద్రప్రభుత్వానికి **Planning Commission** కు అర్పించబడినది. సహజంగా దానిలో తగ్గింపు చేయబడ్డది. ఆ తగ్గింపు చేయడం

మూలాన, ఆ సందర్భములోనే, ఆ పోచంపాడు ప్రాజెక్టును రెండవ ప్రణాళికలో తీసుకొనడానికి సాధ్యంకాకుండా పోయింది అందుకని అప్పటినుంచి ప్రతిసారి ఈ విషయమై ప్రయత్నంచేస్తూ మనకున్నటువంటి ఆర్థిక పరిస్థితులు, ఆర్థిక ఇబ్బందులు లేకుండా వీలైనంతవరకు రెండవ పంచవర్ష ప్రణాళికలో దీనిని చేరుస్తారనే ఆశతో, ఆలోచనతో రాష్ట్రప్రభుత్వమేమి మంత్రులు, ముఖ్య మంత్రిగారు ఎన్నిసార్లు ఏ విధంగా చెప్పారో, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజలంతా ఏవిధంగా ఆశిస్తూ ఆలోచనచేస్తూ వచ్చారో, ఇవన్నీ దృష్టిలో నుంచుకొని తెలంగాణా Regional Committee వారు రెండుపర్యాయములు అదేపనిగా ఈ ప్రాజెక్టు గురించిన వివరాలను సేకరించి ప్రభుత్వాధికారులతో చర్చించి ఒక నివేదికను కూడా సమర్పించుకొన్నారు దానితో తృప్తిపడక, ఆలస్యం అవుతుంది, కనీసం రెండవ పంచవర్ష ప్రణాళిక చివరి భాగంగానైనా, లాంఛన ప్రాయంగానైనా దీనిని మొదలుపెడితే మూడవ పంచవర్ష ప్రణాళికలోనైనా చిక్కులు లేకుండా చేరిపోతుందనే ఆలోచనతో, Telangana Regional Commttee వారు తమ ఆందోళనను వ్యక్తపరుస్తూ ఒక deputation కేంద్ర ప్రభుత్వం వారివద్దకు వెళ్ళి Planning Commission వారితో, కేంద్రప్రభుత్వ మంత్రులతో మాట్లాడి, ఈ విషయాలన్నీ వారితో చెప్పుకోవాలనే ఆలోచనతో వారు జూలై మాసంలో ఆ విధంగానే ఒక deputation కూడ ఢిల్లీకి వెళ్ళ డము జరిగింది. అపుడు ఢిల్లీకివెళ్ళి అక్కడఉండే అధికారులతో, కేంద్రప్రభుత్వ మంత్రులతో, ప్లానింగు కమిషను సభ్యులతో చర్చించిన విషయాలన్నిటిని గురించి ఒక రిపోర్టును Regional Committee కి ఇవ్వాలనుకున్నారు. అందుచేత అవన్నీ అచ్చువేయించి సభ్యులందరికి పంచిపెట్టడానికి అవకాశం ఉంటుందని నేను ఇప్పటికి ఆశిస్తూ ఉన్నాను. అపుడు ఏ వివరాలను మనము తెలియచేసి నామో అవి ఆనాడు Regional Committee లో తిరిగి చర్చించినటువంటి విషయాలను మనం దృష్టిలో పెట్టుకొని రెండు రోజులపాటు అన్ని వివరాల పైన చర్చించడానికి అవకాశం, సందర్భం దొరికింది. పరిస్థితులు ఎప్పటికప్పుడు బాగుపడడానికి బదులు. పరిస్థితులు మరింత విషమిస్తూ వచ్చాయి. కేంద్ర ప్రభుత్వమునకు మేము memorandum ఇవ్వడం కేంద్ర ప్రభుత్వం వద్దకు deputation పోవడం ఇవన్నీ జరిగి వారు తప్పని సరిగా హామీ ఇచ్చారని చెప్పేపరిస్థితిలో నేను ఉన్నానని మనవి చేస్తున్నాను. రెండవ ప్రణాళికలో చివరి భాగంగా చేర్చుకొని మూడవ ప్రణాళికలో మొదటిసారిగా తప్పకుండా చేర్చి త్వరగా పూర్తిచేసేటువంటి హామీ కేంద్ర ప్రభుత్వమునకు సంబంధించి నటువంటి మంత్రిగారు, Planning Commission లో, ఈ Irrigation శాఖనుచూసే Planning Commission సభ్యులు శ్రీ త్రివేదీగారు ఇచ్చి

నారు అని ఈనాడు చెప్పడానికి, బాధ్యతతో చెప్పడానికి సాహసిస్తున్నాను. ఆ విధంగా వ్యవహారం జరిగిపోతూ వచ్చినది. అంతేకాకుండా వెంబడే ఒక expert committee ని ఏర్పాటుచేసి ఆ expert committee కూడా ఇక్కడ ఉండే ఇంజనీర్లతోను, అక్కడ బొంబాయి రాష్ట్రంలో ఉండే ఇంజనీర్లతోను మాట్లాడుకొని, చర్చలు జరిపి వారు ఆ వివరాలన్నీ సేకరించేటట్లు మనము వారికి చెప్పుకోవాలనే టటువంటి పద్ధతి ఏర్పాటు చేస్తాము అని చెప్పారు మేము Delhi కి deputation పోయివచ్చినా రెండువారాల లోపలనే "ఆ విధంగా ఒక కమిటీ నేర్పాటుచేసి, ఆ వివరాలను మేము సేకరిస్తాము" అని వారు చెప్పారు అయితే ఇవన్నీ ఇలా జరుగుతూ ఉంటే మంత్రుల సమావేశము నేర్పాటుచేసి, ఆ మంత్రుల సమావేశాన్నికూడా అనేక పర్యాయాలు, అనేక మాసాలుగా వాయిదావేస్తూ ఈ సమావేశాన్ని దగ్గరలో పూర్తిచేయండి అని చెప్తున్నప్పుడు ఒకప్రక్క నాగార్జునసాగర్ డాము ఎత్తు తగ్గించాలనే సమస్య లేవదీశారు నాగార్జునసాగర్ dam ఎత్తును పెంచడమా ? తగ్గించడమా ? Dam ఎత్తును మరింత తగ్గించాలని చెప్పి ఒక వితండమైన సూచన చేసినపుడు ఇది న్యాయముకాదు అని రాష్ట్ర ప్రభుత్వంతో పాటు Assembly లోనే కూడా అనేక పర్యాయాలు సభ్యులందరూ ఈ విషయమై dam ఎత్తు తగ్గించవద్దు అని ఎంతో ఆందోళనను వ్యక్తపరచినపుడు, ఇది న్యాయం కాదు అని గాడ్గిల్ కమిటీవారు ఇచ్చినటువంటి ఆలోచనలన్నిటిపైన, నివేదికపైన చెప్పినపుడుకూడా "మేము 1951 లో జరిగిన మొత్తం ఒప్పందాన్ని తప్పకుండా సవరణ చేస్తాము, ఆ సవరణ ఎంత వరకూ అంటే ఒక re-organisation కు సంబంధించినంతవరకూ మాత్రమే ఉంటుందని" స్పష్టంగాచెప్పారు. ఆ విధంగా చెపుతూ ఆ సమావేశమును వాయిదావేస్తూ ఇన్ని మాసాలు గడచిన తరువాత ఈనాడు ఈ సమావేశంలో ఎందుకు ఏ ధోరణిలో ఈ విధంగా తెచ్చారో అదిమాత్రం ఊహించడానికి కష్టసాధ్యంగా ఉందని నేను మనవి చేస్తున్నాను ఈ చర్చలలో ఎంతమంది ఎన్ని విషయాలను, ఎన్నిసార్లుచెప్పినా అది repetition అవుతుందనే భయంఉన్నా, ఒక్కొసారి ఒక్కొక్కరు ఒక్కొక్క విషయాన్ని తప్పనిసరిగా చెప్తున్నారంటే అది వారికి ఉండేటటువంటి ఆవేదనను రాష్ట్రంలోని ప్రజల ఆవేదనను ప్రకటించే ధోరణిలోనే. అందుచేత ఈ విషయములో ఆవేదనను, రాష్ట్రప్రజల ఆవేదనను ప్రకటించేందుకుగాను ఇవన్నీ తప్పనిసరిగా repetition ఐనా చెప్పవలసి వచ్చినందుకు నేను చాలా విచారిస్తున్నాను. ఈ విధమైన వాతావరణాన్ని కేంద్రప్రభుత్వం ఎందుకు సాగనిచ్చింది? Planning Commission వారు వారికి ఎందుకు చెప్పరు? Planning Commission వారు నిస్సహాయులా ? అసహాయులుగా ఉండికూడా వ్యవహా

రాలు చేస్తున్నారా? Silent spectators, helpless spectators అని చెప్పి నాకు ఇప్పటికీ అర్థంకాకుండా ఉంది లేదా ఈనాడు బొంబాయిరాష్ట్రం వారు, ప్రత్యేకంగా మైసూరు రాష్ట్రంవారు కూడా ఈ విషయాలన్నింటిపైన Plan భోగట్టా అంతా ఈ విధంగా సేకరించి legal గా, మరి ఇతరత్రా దీనిపైన ఆక్షేపణలు తెలుపడానికి వారు ఈ యుద్ధసామగ్రినంతా ఈ విధంగా తయారుచేస్తూంటే దీనినిబట్టి చూస్తే కేంద్ర ప్రభుత్వంలోఉండే అధికారుల యొక్క, కేంద్ర ప్రభుత్వంలో ఉండే బాధ్యత గలిగినటువంటి వారందరి యొక్క సంప్రతింపులా? లేక వారి ఇష్టప్రకారంగానే ఈ వ్యవహారాలన్నీ కూడా జరిగాయా అనే అనుమానం రాకుండాపోదు ఇటువంటి వాతావరణంలో "మేము ఈ సమావేశాన్ని పిలుస్తామని, ఇన్ని మాసాలు వాయిదా వేసి, చివరకు ఇపుడు ఈ సమావేశం జరిగినపుడు దీనిలో ఈ విధమైన వైఖరిని అవలంబించడం మాత్రం చాలా శోచనీయంగా ఉంది. ఇటువంటి సమావేశాలు అంతర్జాతీయంగా కూడా ఉన్నాయి UNO సమావేశం ఉంది కాంగోలో ఈనాడు జరుగుతున్నటువంటి వ్యవహారాలను ఇది మించిపోయిందేమోనని కూడా అనిపించడం జరుగుతోంది నిజానికి మనకు ఈనాడు ఒకరిపైన దుమ్ము కొట్టి భారతదేశంయొక్క ఐక్యతను భంగపరచడమో, దెబ్బతీయడమో అనే ఆలోచన ఉందని అనుకుంటే అది చాలాపొరపాటు. దానికి మనమందరం ఈ విషయాలను సమగ్రంగా ఆలోచన చేసికొని అన్నిరాష్ట్రాలకు లాభకరంగా ఉండేటటువంటి ఆర్థికసమస్యలపట్ల అనుసరించవలసి ఉన్నటువంటి దేశమంతటా, ప్రపంచమంతటిలోను మూలమైన సూత్రాలను దృష్టిలోపెట్టుకొని ఇటువంటి సమస్యలను పరిష్కారము చేయవలసిన అవసరం చాలా ఉంది. మనరాష్ట్ర మంత్రిగారు మనకు ఇచ్చినటువంటి దాంట్లో దీనికి సంబంధించిన అన్ని మూలసూత్రముల గురించి వివరించబడింది. నైలునదివ్యవహారం ఏవిధంగా జరుగుతోంది? అమెరికాలో ఒక నదియొక్క నీరు ఏ విధంగా పంపకం జరుగుతోంది? ఆ విధంగా పంపకం జరిగినపుడు ఒకరాష్ట్రంలో పుట్టిన నది వేరు రాష్ట్రానికి పోతూఉన్నా పరవాలేదు. అదేపద్ధతిలో కాలిఫోర్నియాలోను అభివృద్ధిచేయడానికి దేశాభివృద్ధి కొరకు ఆ నదీజలాలను సంపూర్ణంగా ఉపయోగించడం ఎట్లా జరిగిందో ఆ విషయాలన్నీ ఉన్నాయి. నేనిప్పుడు ఈ వివరాలన్నిటిలోకి పోయి ఈ సభ వారి సమయాన్ని అధికంగా తీసుకొనదలచుకోలేదు. నిజానికి నీటివసతి బాగా ఉండాలనేటటువంటి పారిశ్రామికంగా బాగా అభివృద్ధి చెందినటువంటి అమెరికా దేశంలో కూడా, electricity ని పెంచాలని నీటిని ఎంతగా ఉపయోగించినా, నీటిని ఉపయోగిస్తూండేటటువంటి ప్రాధాన్యతను, basis ను, వ్యవసాయాన్ని - వారు వ్యవసాయాన్నిమాత్రం ప్రత్యేకంగా దృష్టిలోపెట్టు

కొని, వ్యవసాయానికిగల నీటివసతికి నష్టంలేకుండా, భంగంరాకుండా, దెబ్బ తగులకుండా, విద్యుచ్ఛక్తిని అభివృద్ధి చేసుకోవలసినటువంటి ఒక ఆర్థికవిషయ సంబంధమైన ధోరణిలో ఆలోచనచేసి ఒక ముఖ్యమైన సూత్రాన్ని ఆదేశాల వారు పాటిస్తూంటే మనదేశంలో మరేమీ దిక్కులేకుండా ప్రధానంగా వ్యవసాయంమీదనే ఆధారపడి పరిశ్రమలంటూ పెట్టుకోడానికి వీలులేకుండా ఉండే మన మొత్తం దేశంసంగతి చూస్తే అందులోను మనరాష్ట్రంలో మరీ విపరీతంగా పరిశ్రమలకు స్థానంలేకుండా చేసే ఆలోచనతో వాటన్నిటికి అడ్డంకులు పెట్టడం జరుగుతూ వస్తున్నది గత 10 సంవత్సరాలనుంచి మద్రాసులో ఉండగా ఆంధ్రప్రాంతములో నేమి, హైదరాబాదులో నుండగా తెలంగాణా ప్రాంతములో నేమి మనము చెప్పుకోతగినటువంటి పెద్ద పరిశ్రమలు పెట్టుకోలేకుండా ఉండే పరిస్థితిలో ఉండి వ్యవసాయమే ప్రధానంగా ఉన్నటువంటి ఈ రాష్ట్రంలో నీటి వసతుల గురించి ఆలోచన చేస్తున్నప్పుడు, బియ్యము కావాలన్నప్పుడు మనరాష్ట్రంప్రక్క మరలిన ఈ S. K. Patil గారు ఎన్నిసార్లో చెప్తూ ఉటాంరు; "The state has stood by me and I will stand by it" అని. I don't know how he wants to stand by us? అది ఏ విధంగానూ అనేది నాకిప్పటికీ అర్థంకాకుండా ఉన్నది. వారంటే వ్యక్తిగతంగా నాకు చాలా అభిమానము, చాలప్రేమ, గౌరవంకూడా ఉంది. Personal గా అనేక సంవత్సరాలు వారితో ఉన్నటువంటి పరిచయం ఉన్నది. నేను ఈనాడు Sri S. K Patil గారు నేరుగా దీనితో సంబంధం లేనివారైనా ఎన్నాళ్ళ వరకు అమెరికానుంచి లేక ఇతర దేశాలనుండి ఈ rice imports తెచ్చుకుంటారో అని అడుగుతున్నాను ఒక rice project మాత్రం ఒకటి 15 కోట్ల రూపాయలతో మూడు సంవత్సరాలలోనే తయారుచేసుకొని అదనంగా ఖర్చు లేకుండా ఉండే ఒక ఆనకట్టతో మూడులక్షల ఎకరాల వరకు సాగయ్యే ఒక rice project ఇస్తామని ఇక్కడచెప్తుంటే ఎందుకని వారిదృష్టి దీనిపై కేంద్రీకరింపబడదో, ఎందుకని వారు కేంద్రప్రభుత్వంలో కాని, Planning Commission లో కాని ఈ విషయాలను తేజాలకుండా ఉన్నారో అనే సంగతి నాబోటి వారికిప్పటికీ అర్థంకాకుండా ఉన్నది ఈ విషయంలో ఆయా రాష్ట్రప్రభుత్వాల వారు అంతా మా ప్రక్కన నిలబడాలని చెప్పి నేను కోరుతున్నాను మేము కూడా వారి ప్రక్కన నిలబడదలచుకొన్నాము బొంబాయి, మైసూరు రాష్ట్రాలకు బలంగా ఉండే, లాభకరంగా ఉండే ఏ స్కీమునైనా సరే బలపర్చదలుచుకున్నాము. అట్లాగే మాకవసరమైనటువంటి పరిస్థితులలో బలపరచడానికి వారు మా ప్రక్కన నిలబడాలని నేను కోర్తున్నాను. అయితే 1951 వ సంవత్సరపు ఒడంబడికను sentimental గానే ఏమైనా దానిని మాత్రం సాధించాలి.

ఇదిమాకు దొరికిందికాబట్టి Shylock వలె Pound of flesh మీకు ఏమినష్టము వచ్చినా సరే తీసుకుంటామనే పంథా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వానిది కాని, ఆంధ్రదేశములో ఉండే ప్రజలది కాని అని అనుకుంటే మాత్రము అది పొరపాటు ఆ అపకీర్తి మాకు రాకూడదు ఆ అప్రతిష్ఠ మాకు రాకూడదు మేము ఈపూట ఈ ప్రాంతము ఎంతపైకి పోవాలి, అభివృద్ధి కావాలని అంటూ ఉంటామో, అంతకుమించి మొత్తం భారతదేశం యొక్క ఐక్యత, భారతదేశముయొక్క ఆర్థికాభివృద్ధి కావాలని కలలు కనడానికి అవసరమైతే త్యాగాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని నేను వేరుగా చెప్పనవసరం లేదు అటువంటప్పుడు ఈ 1951 లో దొరికింది ఇక మేము వదలము అని చెప్పవలసిన అవసరం మాకులేదు 1951 లోవి సవరణ చేయాలని ఆలోచన ఉంటే ఆ విధంగా నిజంగా ఒక constructive ఆలోచన చేయడానికి ఎవరైనా పూనుకొన్నారనే నమ్మకం కల్గడంలేదు. వారు కోరినటువంటి కోర్కెలు, ఎన్ని విధాలుగా ఉన్నాయో, వారి arguments ఏమేమి చేశారో అవన్నీ మంత్రిగారు ఇచ్చిన Note లో చూస్తూ ఉంటె మాత్రం చాలా ఆశ్చర్యంగా ఉన్నది. Catchment area లో ఉండేజనాభానుబట్టి నీటి సరఫరా కావాలంటూ కేంద్రప్రభుత్వానికి ఈ మధ్యనే ఒకసారి ఈ రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి చెప్పినప్పుడు, వారి జవాబు ఆశ్చర్యం కలిగించింది అంతకుమించి ఈ రాష్ట్రం వ్యవసాయిక రాష్ట్రం, ఇక్కడ fertilizers సరిపోవడం లేదు. ఇక్కడ ఎక్కువగా పండిస్తున్నారు. ఎక్కువ fertilizers supply చేయవలసి యుంటుందని అంటే, జనాభాను బట్టి ఎరువులను పంచుతున్నారట. బొంబాయిలో ఉండే ప్రజలకు, కలకత్తాలో ఉండే ప్రజలకు, అక్కడ సిటీలలో ఉండే ప్రజల జనాభాను దృష్టిలో పెట్టుకొని ఈనాడు ఎరువులు పంచుతున్నారు బొంబాయిలో ఆ విధంగా పెంచడం బట్టి, ఈనాడు ఇప్పటికే నిజామాబాదు మొదలగుచోట్లలో అంతర్ రాష్ట్రీయంగా తీసుకుపోవడానికి ఆటంకాలు ఏమీ లేనందుకు, ఇప్పటికీ అక్కడ మంచి manures ఇక్కడికి రావడం జరుగుతున్నది. Agricultural State అనేది లేకుండా ఆ అవసరాలను దృష్టిలో పెట్టుకోకుండా, population పట్టే ఈనాడు manures పంచిపెడుతున్నారు. అది మహా అన్యాయంగా ఉన్నది అని చెప్పుతూ ఉంటె, ఇంకా ఒక విపరీతమైన వాదము చేస్తున్నారు, జలం పంపకం కూడా population బట్టి జరగాలనే ఒక వాదన చేస్తూఉంటే నాకు చాలా ఆశ్చర్యంగాఉన్నది. Catchment area లో ఉండేటటువంటి జనాభాను బట్టి చేయాలి అనేటటువంటి ఆలోచనే లేకుండా, commandable area అనే సంగతే లేకుండా, నది ఎట్లా ప్రవహిస్తుంది, ఎత్తుమీద ఏమవుతుంది, లోను ఏమి

అవుతుంది, ఎక్కడ ఏ విధంగా ఏమి చేయగలుగుతాము అనేది లేకుండా ఒక ఎకరాకు నీటివసతికి ఎంత ఖర్చు పెట్టుకోగలుగుతున్నాము, ఒక కిలోవాట్ electricity generate చేయాలంటే ఎంత మనం ఖర్చుపెట్టుకోవాలి అనేది లేకుండా ఈనాడు జనాభానుబట్టి ఈ రాష్ట్రములో ఉన్నవారు ఆరాష్ట్రములో ఉన్నవారు అని ఆలోచనచేస్తూ ఉండడం చాలా అన్యాయంగా ఉన్నది కాబట్టి బొంబాయి వారికి అన్యాయం జరిగింది, వారికి కావలసినంత గోదావరి నదిలో కావలసినంత నీరు దొరకలేదు అని ఈనాడు ఈ శాఖకు సంబంధించిన బొంబాయి శాఖామంత్రి హైదరాబాద్ రాష్ట్రములో మాతోకలిసి పనిచేసినటువంటివారు వారు మరాట్వాడా ప్రాంతానికి ఇంకా అభివృద్ధి జరగలేదు ఇంకా ఎన్నెన్నో వసతులు కావాలి అని ఆందోళన చేసేటటువంటి ముఖ్యులుగా ఉన్నందుకు, నాకు దానియొక్క background అర్థం కనపడుతున్నది, మరాట్వాడా ప్రాంతం హైదరాబాదునుంచి తొలగిపోయి బొంబాయి రాష్ట్రంలో కలిసింది కనుక వారికి అభివృద్ధి కావాలి, గోదావరి నది మా ప్రక్కన పోతున్నది మా ప్రాంతములోనుంచి పోతున్నది, కాని మాకు వసతిలేదు, అని వారికి జరుగుతున్నటువంటి బాధలు మేము సంపూర్ణంగా అర్థం చేసుకోగలుగుతున్నాము. కాని ఇది ఎక్కడ సాధ్యమవుతుంది, ఎన్ని ప్రాజెక్టులు వారు చేసుకోగలుగుతారు, మొదటి పంచవర్ష ప్రణాళిక పూర్తి కాకముందే పూర్ణా ప్రాజెక్టు ప్రభుత్వము ఒప్పుకోనీ, ఒప్పుకోకపోనీ, ఎన్నో ఒత్తిడులు చేసి, అటు ప్రక్కన ఆంధ్ర, హైదరాబాదు కలిపి నాగార్జునసాగర్ ప్రాజెక్టు మొదటి పంచవర్ష ప్రణాళికలో చివరి భాగములో లాంఛనప్రాయంగా మొదలుపెట్టినట్లుగానే మరాట్వాడా ప్రాంతములో గోదావరికి సంబంధించినటువంటి పూర్ణా ప్రాజెక్టు కట్టడం జరిగింది. వారియొక్క ఆదుర్దాను అర్థంచేసుకొనే ఆనాడు సమష్టిగా ఉండే హైదరాబాదు ప్రభుత్వము చేసింది ఆనాడు కూడా మరాట్వాడా ప్రాంతముపైన శీతకన్ను వేసి లెక్కపెట్టలేదని ఎవరైనా అనుకొంటె, అది పొరబాటు అవుతుంది వారికి ఎక్కడ ఏది సాధ్యమవుతుందో, అది చేయాలిగాని, ఎక్కడ సాధ్యంకాకుండా ఉంటుందో, uneconomic గా ఉంటుందో ఒక చెరువుకట్టడానికిగాని, ఒక ప్రాజెక్టు కట్టడానికిగాని ఎంత ఖర్చుఅయినా లెక్కపెట్టము అనే పద్ధతికి ఆధునిక ఆర్థికశాస్త్రములో మాత్రం స్థానం లేకుండా పోతుంది, ఒక గ్రామంలో ఒక నవాబుగారు, ఏమైనాసరే తన యింటికి ప్రత్యేకంగా ఒక electric generator పెట్టుకొని సుఖపడి, ఆనందించి, భోగాలు అనుభవించేటటువంటి కాలము లేదు ఈనాడు మాకు ఏమైనాసరే, ఎక్కడ ఏ ప్రాంతములో economic గా development కాజాలుతుందో న్యాయశాస్త్రంగా development కాజాలుతుందో, దానిని

దృష్టిలో పెట్టుకోవలసినటువంటి అవసరం ఉన్నది. అందుకని ఈనాడు మరాట్వాడాకు చెందినటువంటి మంత్రిగారు ఈనాడు బాధపడుతూఉంటే, వారు వివరాలు కూడా చూడకుండా చేస్తున్నారనే అనుమానం నాకు కలుగుతున్నది. కాని వారు ఆ ప్రాంతములో అభివృద్ధి కాకుండా ఉండాలని మాకు ఎవరికి లేదు కాని గోదావరినది యొక్క చరిత్రగాని, దానియొక్క వివరాలను నేను అధికంగా చెప్పి అందరి సమయం తీసుకోదలచుకోలేదు. 1951 agreement లో ఇచ్చిన decision గురించి Planning Commission లో వారు మాట్లాడినప్పుడు వచ్చినటువంటి వివరాలు, దాంట్లో నదికి ఎంతశక్తి ఉన్నది, ఎన్ని T M. C. feet దానికి capacity ఉంటుంది అనే సంగతంతా కూడా వివరాలు అన్నీ చర్చించబడినాయి నేను టూకీగా చెప్పుతున్నాను మొత్తము 2750 T. M. C. feet గోదావరినదికి ఉండే capacity అని తేల్చి, 66 సంవత్సరాలపాటు దాని లెక్కలను తీసుకొని, ధవళేశ్వరంలో ఆ లెక్కలను తీసుకొని ఈ విధంగా ఒక నిర్ణయానికి మేము రావడానికి వీలుఉన్నది. ఆ వివరాలనుబట్టి 3,000 కన్నా అధికంగా ఉండేటటువంటివి 66 సంవత్సరాలలో ఎన్ని సంవత్సరాలు ఉన్నాయని ఆ వివరాలు ఆ రిపోర్టులో ఉన్నాయి. నేను ఆ వివరాలు చెప్పి అధికంగా సమయం తీసుకోదలచుకోలేదు. కాబట్టి 1951 లో మాకుఏదో దొరికింది, అది మాకు ఉండిపోవాలి అని చెప్పడంకాదు ఒక్కొక్క ప్రాజెక్టును మొదలుపెట్టడానికి పూర్వము మొదట ఎస్టిమేట్ వేసేటప్పుడు అంత వివరాలు రావు, technical details రావు ఈ విధముగా వివరాలను దృష్టిలో పెట్టుకొని మనము ఈ నాడు తోసివేయడము జరిగింది. ఒక్కొక్క చోట, ఒక్కొక ప్రాజెక్టు అనుకూలంకాదని చెప్పితే, నేను ఒప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నాను. బొంబాయి ప్రభుత్వంగాని, కేంద్రప్రభుత్వంగాని Central Water and Power Commission గాని ఆనాడు 1951 లో హైదరాబాదు, మద్రాసులో ఉంటేటటువంటి ప్రాజెక్టులగురించి, ఆనాడు ఉన్నటువంటి వివరాలు సరిగా లేవని, అందులో తప్పులు ఉన్నాయని economic గా ఉండడము లేదని ఏమైనా చేసినట్లయితే, అవి మనం ఆలోచించడానికి సిద్ధంగా ఉంటాము, అట్లా ఏమీ చేయలేదు. కాని వారు కోరినటువంటి కోరికలు గొంతెమ్మ కోరికలు. క్రిష్ణానదిలో నుంచి మాకు అధికంగా రాలేదని మైసూరు వారు ఒక వాదన లేవదీశారు. బొంబాయివారికి యిప్పటికే కోయినా ప్రాజెక్టులో కావలసినంత నీరు అధికంగా దాంట్లోంచి ఆరేబియా సముద్రంలోకి పోతున్నది. ఆ నీరు ఎంతవడిపోతూ ఉండేది లెక్కపెడితే, ఆ నీటికి నిజంగా ఖర్చుపెట్టవలసివస్తే, కనీసం 32 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని కొందరు experts అన్నారు. అంతనీరు వృథాగా waste అయిపోతుందని

అంటున్నారు. అంతేకాదు, దానికన్నా రెండింతలు నీరు ఇప్పుడు కావాలనే మరొకవాదన లేవదీశారు Hydro-electric power వారికి కావాలంటున్నారు Hydro electric power కు కిలోవాట్‌కు 16, 18 వందలు చొప్పున వారు ఖర్చుపెట్టడం జరుగుతున్నది. ఇంతపెద్ద ఎత్తున ఖర్చుపెట్టడం economical కాదు. ఒక కిలోవాట్‌కు వెయ్యిరూపాయల చొప్పున చూచిన, అది economical అనిపించుకోదు మనకు కావాలంటే అంతకన్నా ఎక్కువ ఖర్చుపెట్టి కిలోవాట్‌కు 4 వేలు చొప్పున ఖర్చుపెట్టి చేసుకోవచ్చు అది సరిఅయినది కాదు ఆ agreement లో ఉన్నటువంటి list లోని ప్రాజెక్టులు అన్నీ, ఏవి సరిఅయినవో, economic గా ఉపయోగపడతాయో, అది చేసుకోడానికి మనకు అవసరం అని చెప్పేది ఉన్నది అయితే ఒకటేమాట ఈ పోచంపాడు సందర్భమున, ఇంత తీవ్రంగా వ్యవహారం జరగడానికి ఒక కారణం ఉంది. వెనుక కృష్ణాపురం అని అనుకొన్నారు. ఇప్పుడు పోచంపాడు అని అంటున్నారు. అక్కడ ఎంతనీరు దొరుకుతుందో ఆ నీరు అక్కడ దొరికిపోతే, మిగిలేనీరు అంతా దెబ్బతినిపోతుంది కాబట్టి మీరు కొంచెం ఆగండని చెప్పడం ఒకప్రక్క, ఒక ప్రక్క మర్యాదగా ఉన్నంతసేపు, అదికాదు చెప్పేది, మీకు ఇది ఇస్తాము. మీరు 16, 17 కోట్లు medium projects కట్టుకొంటామని అంటున్నారు. దానికి మాకేమీ అభ్యంతరంలేదు. కాని, దాని తరువాత మళ్లీ ఒక ప్రాజెక్టు కట్టుకోడానికి పూనుకొంటారేమో, అది వదులుకోవాలి, కాబట్టి హామీ ఇవ్వమని కోరడం జరుగుతున్నది నిజానికి ఈ విధంగా చూస్తే, ఈ 16 కోట్లు దానికి వారికి ఆక్షేపణలేదు, కాని లంఖణానికి పెడితేతప్ప పథ్యం కుదరదన్నట్లుగా అన్నీ ఆపివేస్తే ఏమైనా దొరుకుతుందేమోనని వారి ఆలోచన ఉన్నట్లుగా కన్పడుతుంది. అది న్యాయంకాదు, నిజానికి ఇప్పుడు వారుచెప్పే వాదము ఒకటే,—technical experts పునరాలోచించాలనేది Gadgil Committee వారి ప్రభావం మారిపోయిందని, కోస్లా కమిటీవారి అభిప్రాయాలు తారుమారైనాయని ఎవరైనా అనుకొంటున్నారా ? ఎందుకు మారిపోయినాయి ఏమిటి ? Technical గా ఉండేటటువంటి పెద్దలగురించి మనము ఎవరు కూడా ఏవిధంగాను అనుమానపడడం ధర్మంకాదు, న్యాయం కాదు. ఐతే ఆ విధంగా ఆలోచనలు రావాలి. రెండవ పంచవర్ష ప్రణాళికలో పోచంపాడు, శ్రీశైలం మొదలు పెట్టించి ఉంటే ఆంధ్రరాష్ట్ర ప్రజలు సంతోషించెడివారు; 3వ ప్రణాళికలో ఒప్పుకొంటాము, సాగనివ్వండి, details సమిష్టిగా పరిశీలిద్దాము అంటే బాగుండేది. దానికి ఇంత గొడవ ఎందుకు; ప్రచారాలు, దుష్ప్రచారాలు ఎందుకు ? ఒకరిమీద ఒకరిని రెచ్చగొట్టడం

ఎందుకు ? ఒక రాష్ట్రంమధ్య యింకొక రాష్ట్రంమధ్యగాని, ఒకే రాష్ట్రంలో ఒక జిల్లాకు ఇంకొక జిల్లాకుమధ్య economic disputes వస్తుంటాయి ఉదాహరణకు దేవనూరు ప్రాజెక్టువుంది. దానిని గురించి మాట్లాడేటప్పుడు నిజామాబాదు జిల్లావారికి లాభం అవుతుందని, మెదక్ జిల్లావారికి నష్టం అవుతుందని ఆలోచన వున్నంతసేపు అది అసహ్యకరమైన పద్ధతిగా వుంటుంది. నిజమైన పద్ధతి—దేవనూరు ప్రాజెక్టు కిలోవాట్లశక్తి ఖర్చుపెట్టుటకు ఎన్నిరూపాయలు అవుతున్నదో, ఒక ఎకరం irrigate చేయుటకు ఎంతఖర్చు అవుతుందో చూడాలిగాని, నిజామాబాదు ప్రజలకు లాభమా, మెదక్ ప్రజలకు లాభమా అనేది ఆలోచించడం అసహ్యకరమైనది అలాగే రాష్ట్రాలమధ్య యిటువంటి గందరగోళాలు, వాదోపవాదాలు, అసభ్యకరమైన స్టేటుమెంట్సు, కౌంటర్ స్టేటుమెంట్సు యిచ్చుటకు ఎవరి ప్రతిష్ఠకు మంచిదికాదు. భారత దేశములో biggest river గా ఉన్న గోదావరిలో 80 పాళ్లు సముద్రంలో పడుతుంటే అసమర్థంగా, ఇంజనీర్సు అయితేనేమి, రాజకీయవేత్తలు administrators అయితేనేమి, శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు అయితేనేమి, ఈ విధంగా వ్యవహారం చేస్తున్నారని జనసామాన్యంలో అసహ్యం కలిగించకుండా చేసుకోవాలి. తలపెట్టిన ప్రాజెక్ట్సు, పోచంపాడు, శ్రీశైలం, నాగార్జునసాగర్ పూర్తిచేసుకోవాలి. ఇంకా గోదావరి నీటిని తీసుకుపోయి కృష్ణలో కలుపుటకు టెక్నికల్ కమిటీవారు 1953లో పరీక్ష చేసినపుడు చెప్పారు. గోదావరి నీరు 100 T.M.C. నుంచి 130 T.M C. వరకు తీసుకుపోవచ్చునని, అయితే కొద్దిమొత్తం కాబట్టి తీసుకుపోవడానికి చాలా ఖర్చు అవుతుందన్నారు. గోదావరి నీటిని పోచంపాడు నుంచియో మరెక్కడనుంచి ఐనాగాని తీసుకుపోయి నందికొండ వద్ద కృష్ణలో కలిపితే, అదనంగా మైసూరు వారికికూడ దొరికే వీలుండవచ్చును. ఐతే దానికి ఖర్చు, కెనాల్స్ మొదలైనవి ప్రత్యేకంగా కట్టితే రూ. 100 కోట్లు అవుతుంది. 100 to 130 T.M C వరకు నీరుతీసుకొని పోవుటకు ఇంతడబ్బు ఖర్చుపెట్టడం న్యాయంకాదనిచెబితే, ఇప్పుడు 430 T.M C.ft. కావాలని కోరుతున్నారు. ఇది ఎక్కడ దొరుకుతుంది? ఈమధ్య ఢిల్లీకి deputation వెళ్ళి ప్లానింగ్ కమిషన్‌తో చర్చించినప్పుడు వారు కొన్ని విషయాలు చెప్పారు: (1) డబ్బు ఎక్కడున్నది ? అదనంగా డబ్బు సెకండ్ ప్లాన్‌లో రాదు కదాఅన్నారు. గౌ. త్రివేదిగారు ఆనాడు ఆంధ్రరాష్ట్ర గవర్నరుగా ఉన్నప్పుడు బ్రహ్మాండంగా పోరాటంచేసి మొదటి పంచవర్ష ప్రణాళికలో నాగార్జునసాగర్ చేర్పడానికి ప్రయత్నం చేశారు; వారే యీనాడు ప్లానింగ్ కమిషన్ మెంబరు అయినంతమాత్రాన పోచంపాడును రెండవ ప్రణాళికలో చేర్పడానికి సాధ్యం కాకుండ ఉన్నదని చెప్పటం ఎట్లా ఉంటుందని వారితో సవినయంగా మనవి

చేశాను. డబ్బు కావాలంటే దానిని గురించి ఆలోచించుటకు సిద్ధముగా ఉన్నాము. తెలంగాణా సెక్యూరిటీస్, Second Plan commitment లేకుండా additional resources రూ. 22 కోట్లు ఉన్నట్లు రాష్ట్రప్రభుత్వం తెల్పింది అందువల్ల యీ ప్రాజెక్టు మొదలుపెట్టితే డబ్బు యిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెబితే, పోచంపాడు ప్రాజెక్టుకు డబ్బు సమస్య ఉన్నదని చెప్పడము న్యాయంకాదు. అయితే ఆ డబ్బు నాగార్జునసాగర్‌కు ఎందుకు యివ్వరు—అనే మాటవస్తే నాగార్జునసాగర్‌కు కావలసిన అదనపు మొత్తాలగురించి యీనాడు తెలంగాణ బడ్జెటులో కావలసినన్ని అవకాశాలున్నవి, యిస్తున్నారు. పోచంపాడు గురించి చెప్పేటప్పుడు యిది మరచిపోలేము తెలంగాణాలో canal irrigation 2% మాత్రమే ఉన్నది పంజాబ్‌లో 50% canal irrigation ఉన్నది తెలంగాణాలో అధికంగా చెరువులు నిండితేతప్ప, యితరంగా నీటి వసతులు లేవు రాష్ట్రప్రభుత్వంకూడ పోచంపాడు గురించి పట్టుదల చూపించడానికి ప్రధాన కారణం—తెలంగాణాప్రాంతం వెనుకబడి యుండి, నీటి పారుదల సౌకర్యాలు లేకున్నందున, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే గాఢమైన కోరిక గలిగి, ఎక్కువ పట్టుదల చూపిస్తోంది కేంద్రప్రభుత్వంవారు కూడ regional imbalances ఉండకూడదంటున్నారు. ఈ పరిస్థితులలో, గోదావరి పట్ల యీనాడు యీ వాతావరణం తయారు కాకుండ చూడవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైనకూడ ఉన్నదని మనవిచేస్తున్నాను. ఈ మధ్య జరిగిన Inter-ministerial conference లో చూస్తే పరిస్థితులు విషమించినట్లు కనబడుతున్నవి ఉద్రేకాలకు పోయి స్టేటుమెంట్సు యిస్తున్నారు, దానివల్ల న్యాయంజరగదు. ఉద్రేకం సమస్య వస్తే ఆంధ్ర ప్రజలు పార్టీ విభేదాలను వదలి, అందరూ కలసి సత్యాగ్రహం చేయాలంటే చేయగలరు. కాని ఎవరిమీద సత్యాగ్రహం చేసేది ? ఉద్రేకం లేకకాదు, సమయంవస్తే దేనికి ఆంధ్రులు వెనుదీయరనేది మన చరిత్రయే చెబుతున్నది , మన మంత్రులు గట్టిగా జవాబు చెప్పగలుగుతారు, ప్రజలు జవాబు చెప్పగలుగుతారు, రాజకీయ పార్టీలు తమ విభేదాలు వదులుకొని అందరూ సమిష్టిగా కలిసి పనిచేయడానికి తయారుగా ఉంటారు. కాని యిదియా పరిష్కారమార్గం ? ఇది తప్పనిసరి చేయబడుతుందా అనే సంగతి బాధ్యతగలవారు చాల నిదానంగా ఆలోచించుకోవాలి. అయితే యీ సమస్యమీద వివరాలలోకి పోయి, ఒక్కొక్క విషయం పరిశీలించి మన రాష్ట్రప్రభుత్వంవారు మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలకు తగిన సమాధానాలు యివ్వగలరు, యిస్తుంటారు. నేను ఒక సలహా చెప్పదలచుకొన్నాను. కేంద్రంవారు పోచంపాడు ప్రాజెక్టు చేయించండి, కేసును చెడగొడుతున్నారు, న్యాయంగా చూడడానికి తయారుగా లేరు, prejudice తో

యీ వ్యవహారం చేస్తున్నారనేది స్పష్టంగా కనబడుతోంది. Prejudice తో చేయడానికి, ఒక విధంగా సాకు కలిగించడానికి వాతావరణాన్ని పురికొల్పితే, యీనాడు యీ కృష్ణా, గోదావరి నదులతో తేలిపోదు, భారతదేశములోని అన్ని రాష్ట్రాలను కలుపుకొని ఐక్యంగా ఆర్థికాభివృద్ధి చేసుకోవాలని కలలు కంటున్నాము, మనం కొద్దికాలమే ఉండవచ్చును గాని యీ దేశము కలకాలము ఉండి, జవహర్ లాల్ నెహ్రూవంటి సమర్థనీయులైనవారి నాయకత్వాన ఐకమత్యంతో ఉండిపోవాలనే అన్ని రాజకీయ పార్టీలవారమూ కలలు కంటున్నాము. అటువంటప్పుడు మనం మంచి సాంప్రదాయాలు, conventions ఏర్పాటు చేసుకొనుట అవసరం. వారికి అభిప్రాయభేదాలు ఉంటే అర్థం చేసుకొనుటకు తయారుగా ఉన్నాము. కాని యీ రెండు ప్రాజెక్ట్సు, శ్రీశైలం పోచంపాడు నిర్మాణం కొరకు, కేంద్రప్రభుత్వమువారు పూనుకొని వారిని అంగీకరింపచేయాలి. మిగతా విషయాలు యింత బహిరంగంగా విచారణ చేయడం అనవసరంగా ఉంటుందని మనవిచేస్తున్నాను.

ఆనాడు అందరూ కూర్చుని, అన్ని విషయాలు వివరంగా చర్చించుకొని ఆ ఒడంబడిక కుదుర్చుకున్నారు. మళ్ళీ ఇప్పుడు ఆ విషయాలను ఆర్బిట్రేషన్‌కు పంపిస్తామంటే, యీ సమస్య మరింత జెడిసిపోతుంది. దానివల్ల ఒక అపార్థం ఏర్పడటానికి అవకాశం కలుగుతుంది. "ఆనాడు ఏదో పరిష్కారం అయిపోయింది, ఇక మాట్లాడటానికి వీలులేదు" అనే వాదనకూడ మనది కాదు ఆనాడు అందరూ జాగ్రత్తగా పరిశీలించి, చర్చించి, ఆ ఒడంబడిక చేశారు అన్నది మనయొక్క నిండైన విశ్వాసము. ఇది ఒక పార్టీ సమస్య కాదు. ఇక్కడ కాంగ్రెస్ వారికి, బొంబాయి, మైసూరు రాష్ట్రములలో ఉన్న కాంగ్రెస్‌వారికి మధ్య తీవ్రమైన అభిప్రాయభేదాలు ఉన్నవి. మేము బొంబాయి వెళ్ళినపుడు, అక్కడి కమ్యూనిస్టు పార్టీ లీడర్ ఐన శ్రీ వి. డి. దేశపాండేతో మాట్లాడినాము. ఇక్కడి కమ్యూనిస్టుపార్టీ వారికి, అక్కడ కమ్యూనిస్టుపార్టీ వారికి మధ్యకూడ యీ విషయంలో తీవ్రమైన భేదాభిప్రాయాలు ఉన్నవి. భేదాభిప్రాయాలు కమ్యూనిస్టు పార్టీలోను ఉంటాయి, కాంగ్రెస్ పార్టీలోను ఉంటాయి; ఇతర పార్టీలలోను ఉంటాయి. మనం యీ సమస్యను పార్టీ దృక్పథంతో ఆలోచించకూడదు. ఆ సమస్యను తిరిగి ట్రిబ్యునల్‌కు పంపిస్తామని చెప్పటం ధర్మం కాదు. "1951 ఒడంబడికను మేము అంగీకరించము" అని వారు చెప్పటం న్యాయం కాదు; మంచిది కాదు. ఆ ధోరణి దేశ ఐక్యతకు, దేశ భద్రతకు భంగం కలిగించేదిగా ఉంటుంది. మన సాంప్రదాయాలకు విరుద్ధంగా ఉంటుంది దీనివల్ల ముందుముందు అనేకచిక్కులు రావటానికి వీలుంటుంది.

ఈ 1951 ఎగ్రిమెంట్‌ను లెక్క పెట్టకపోతే — ఇదివరకు చేసుకొన్నటు వంటి అనేక విషయాలలో అనేకమైనటువంటి ఎగ్రిమెంట్లను కూడ లెక్క పెట్ట కుండాపోయే ప్రమాదం ఉన్నది. ఈనాడు కేంద్ర ప్రభుత్వానికి బెంగాల్ ప్రభు త్వానికి మధ్య ఒక ప్రాంతాన్ని పాకిస్తాన్‌కు మార్చే విషయంలో వివాదం జరుగుతున్నది బెంగాల్ ముఖ్యమంత్రి, మన ప్రధానమంత్రి నెహ్రూగారు వేరువేరు విరుద్ధమైన ప్రకటనలు చేయటంకూడ మనం చూస్తున్నాం. ముందు ముందుమన రాష్ట్రశాసనసభలలో అటువంటి సమస్యలు ఎన్నివస్తాయో ఆలోచిం చండి కాబట్టి మనం సత్సంప్రదాయాలను ఏర్పాటు చేసుకోవలసి ఉంటుంది. నేను రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలు ఉండకూడదని చెప్పేవాడిని కాను. రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు ఉండాలని చెప్పేవారిలో నేను ఒకడిని. ఈనాడు బొంబాయి, మైసూరువారికి యీ వితండవాదం తగదని కేంద్ర ప్రభుత్వము స్పష్టముగా చెప్పకపోతే — కేంద్రం తన ఉనికిని, తన మధ్య వర్తిత్వాన్ని, పటిష్టముగా వ్యవహారము చేసుకొని సమస్యలను పరిష్కరించే తన శక్తిని ఛాలెంజి చేసుకోవటం తప్ప మరేమీ కాదని నేను కేంద్ర ప్రభు త్వానికి మనవి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వము యీ విషయములో న్యాయముగా, సక్రమముగా వ్యవరించవలసి ఉంటుంది లేకపోతే ఆంధ్ర రాష్ట్రానికి వారు కావాలని అన్యాయం చేస్తున్నారనే అప్రతిష్ట వారికివస్తుంది. మొండితనం ఎవరువహిస్తే వారిమాట సాగుతుందనే అభిప్రాయం వస్తుంది. తంటాలు పెట్టటానికి ఎవరు తయారైతే వారిమాట సాగుతుందనే అభి ప్రాయం దేశంలో ఏర్పడుతుంది. అది మంచి సాంప్రదాయం కాదు భారత దేశంలో ఇప్పటివరకు సత్సాంప్రదాయాలు ఉన్నవి. వాటిని చెడకొట్టటం ధర్మం కాదని మనవి చేస్తున్నాను, ఒకవైపున మహారాష్ట్రమంత్రి శంకర్ దేవ్ చవాన్‌గారు అసెంబ్లీలో చెబుతూ, కేంద్రప్రభుత్వం ఇంకా ఏమీ నిర్ణయాలు చేసినట్లు లేదు అని అన్నారు. మరొక వైపున పత్రికలలో - కేంద్రము ఒక స్పెషల్ టెక్నికల్ కమిటీని ఏర్పాటు చేసినట్లు - ప్రచురిస్తున్నారు. ఇరిగేషన్ డిస్‌ప్యూట్ యాక్టు అని ఒక యాక్టు ఉన్నది. ఆ యాక్టును సక్రమంగా ఆచర ణలో పెట్టటానికి తయారుగా ఉంటే మంచిది. కోయనా ప్రాజెక్టు క్రింద ఎంతో నీరు సముద్రంలో పోయటం ఎందుకు, కోయినా ప్రాజెక్టును ఆపవల సిందిగా మనం వాదన చేసే అవకాశం ఉన్నదని నేను రీజినల్ కమిటీలో మంత్రి గారికి చెప్పాను. "మంచిచెడ్డలన్నీ ఆలోచించి 1951 లో ఒక ఒడంబడిక చేసు కోవటం జరిగింది." అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని యీనాడు "మీరు కోయినా ప్రాజెక్టును ఆపండి" అని బొంబాయి ప్రభుత్వంతో వాదన జరప టానికి మన ప్రభుత్వం ప్రయత్నం చేయటం లేదు. లేకపోతే ఇదివరకు చేసు

కొన్నటువంటి ఎగ్రిమెంట్లన్నీ పునరాలోచించాలనే సమస్యను లేవదీయ వచ్చును. నేను కేంద్రంతో ఒక మాట అన్నాను "పోచంపాడు ప్రాజెక్టు గురించి మహారాష్ట్ర ప్రభుత్వంవారికి అంత బాధ ఎందుకు? మహారాష్ట్ర మంత్రులు వచ్చి మా రికార్డులు చూడటానికి సిద్ధంగా ఉన్నారే! మేముకూడ మా మంత్రులను అమెరికాకో, రష్యాకో వారి రికార్డ్సు చూడటానికి ఎందుకు పంపించకూడదు ?"-అని అడిగాను మన ప్రభుత్వం మంచితనంతోనో, మెత్తతనంతోనో వారికి రికార్డ్సు చూపించటానికి ఒప్పుకొన్నది ఆ అవకాశాన్ని వారు దుర్వినియోగం, దురుపయోగం చేయకుండా మనం చూడవలసి ఉన్నది. దామోదరవాలీ కార్పొరేషన్‌లో ఒక కెనాల్ ఆపండి అని మన అసెంబ్లీ మొత్తం తీర్మానం చేస్తే ఎట్లా ఉంటుందో ఆలోచించండి బొంబాయివారు కూడ మన ప్రాజెక్టులు ఆపవలసిందిగా వారి శాసనసభలో తీర్మానం చేయటం కూడ అట్లాగే ఉంటుందని మనవి చేస్తున్నాను "మాకు పోచంపాడు, శ్రీశైలం ఈ రెండు ప్రాజెక్టులు ఇవ్వండి, మీరు ఆర్బిట్రేషన్‌కు పంపకండి, కావాలంటే మీరు మీ దగ్గర ఉన్న ఎక్స్‌పర్ట్సుతో విచారించండి."అని మనం స్పష్టంగా కేంద్రానికి వెల్లడించవలసి ఉంటుంది. మేము రీజనల్ కమిటీయొక్క డెవలప్‌మెంట్ సబ్‌కమిటీలో ఉండి—మన ప్రభుత్వంవద్ద లేని సమాచారంకూడ—కేంద్రప్రభుత్వం నుండి తెప్పించాము కేంద్ర ప్రభుత్వానికి కొన్ని అభిప్రాయాలు ఉన్నవి మన మందరం కలిసి, ఆ విషయాలన్ని చర్చించుకొని పరిశీలించుకొని, సమిష్టిగా ఆలోచించుకోటానికి వీలుగా ప్రభుత్వం కొంతమందితో ఒక కమిటీని వేయాలని శ్రీ సుందరయ్యగారు ఏదైతే సూచన చేశారో, ఆ సూచనను నేను బలపరుస్తున్నాను ఆ సూచనను రాష్ట్రప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను ఆ కమిటీ తరచు సమావేశమై అంతర్‌రాష్ట్రాల మంత్రుల సమావేశంలో మన మంత్రులకు తోడ్పడి, సహకరించటానికి వీలుగా ఉంటుంది ఏడుగురితో ఆ కమిటీ ఏర్పాటుచేయాలా, ఐదుగురితో ఆ కమిటీ ఏర్పాటుచేయాలా అన్నది తర్వాత ఆలోచించుకోవచ్చును అసలు కమిటీని వేయాలనే నిర్ణయానికి ప్రభుత్వం వస్తే, అందులో ఎందరు ఉండాలనేది తర్వాత యోచించుకోవచ్చును. ప్రభుత్వానికి వచ్చిన సర్క్యులర్స్ వివరాలు అన్నీ ఆ కమిటీముందు పెట్టి చర్చించుకొని అవసరమైన నిర్ణయాలు తీసుకొంటూ ఉండవచ్చును. 1960 సెప్టెంబరు వరకుకూడ— పోచంపాడు ప్రాజెక్టును ఒప్పుకొంటాము; అది ఆచరణలోకి వస్తుంది— అనే ధోరణిలోనే కేంద్ర ప్రభుత్వం సర్క్యులర్స్ మనకు పంపించింది. అంతర్‌రాష్ట్ర మంత్రుల సమావేశం జరిగేంతవరకుకూడ కేంద్ర ప్రభుత్వ ధోరణి అదేవిధంగా స్పష్టంగా ఉన్నది. ఈ వివరాలన్నీ సేకరించి, మన ప్రభుత్వానికి, మంత్రులకు అవసరమైతే

ప్లానింగ్ కమీషన్‌కు తోడ్పడటానికి అటువంటి కమిటీ ఉండటం అవసరమని మనవిచేస్తున్నాను కేంద్రం దగ్గరకు అవసరమైతే అసెంబ్లీ ప్రతినిధులుగా వెళ్ళి చెప్పుకోటానికి అటువంటి కమిటీ ఉండటం అవసరము మనకు వెంటనే యీ రెండు ప్రాజెక్టులు రావటం న్యాయం అవి వచ్చిన తర్వాతనే మిగతా విషయాలపై ఆలోచన జరగాలని నేను మనవిచేస్తున్నాను పోచంపాడు కట్టగానే గోదావరి, శ్రీశైలం ప్రాజెక్టు కట్టగానే కృష్ణ నదులు అసలు లేకుండా పోవు ఆ రెండు ప్రాజెక్టులు వెంటనే నిర్మించినట్లయితే ఆంధ్రరాష్ట్రంలోని ప్రజలలో ఉన్న అసంతృప్తి, బాధ, ఆందోళన తగ్గుతుందని తెలియజేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం ఇందుకు అనుకూలంగా ఆలోచన చేస్తున్నదనే నా నమ్మకం 1951 ఒడంబడికను చింపిపారవేస్తామంటే— దానిని ఒప్పుకోటానికి మనం ఏమాత్రం సిద్ధంగా లేమని నేను చెబుతూ, ప్రభుత్వంవారు ప్రతిపాదించిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

*శ్రీ ఎన్. వెంకయ్య అధ్యక్షా, 1951 వ సంవత్సరంలో ఏర్పాటుచేసుకొన్న ఒడంబడికను అతిక్రమించటం ఎంత సహేతుకంకాదో, అది ఎంత అక్రమమో, చాలా మంది పెద్దలు యీ రెండు దినాల చర్చలో వివరంగా చెప్పారు. ఇంత అక్రమానికి బొంబాయి, మైసూరు ప్రభుత్వాలు తయారు కావటం దేనికోసమో నాకు అర్థం కావటంలేదు తాము ఇంకా హెచ్చు నీటిని తమ భూములలో ప్రవహింపజేసుకోటానికి జలాశయములు కట్టాలని, విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని పెంచుకోవాలని అభిప్రాయపడి వారు ఆవిధంగా అక్రమానికి తయ్యారైనారనేది స్పష్టము అయితే— కృష్ణానదికి సంబంధించినంత వరకు కోయినా రిజర్వాయరును పెంచుకొని తద్వారా ఎక్కువ విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసుకోవాలనేది మహారాష్ట్ర ప్రభుత్వముయొక్క ఉద్దేశము దాని మీద జలాశయము కట్టాలనే ఉద్దేశం దానికి లేదు. ఆలస్యంగా వర్షాలు కురిసే ప్రాంతాలలో మే, జూన్ నెలలలో పంటలు వేసుకోటానికి, నార్లు వేసుకోటానికి యీ నదీ జలాలు ఎంత అమూల్యమైనవో, ఎంత అవసరమైనవో చెప్పవలసిన అవసరంలేదు. మనం 1951 ఎగ్రిమెంటులో ఒప్పుకొన్నదాని ప్రకారం దాదాపు 5 లక్షల ఎకరాలకు సాగయ్యే నీరు -67 శతకోట్ల ఘనపుటడుగుల నీరు— మహారాష్ట్ర ప్రభుత్వం అరేబియా సముద్రంపాలు చేయటం జరుగుతున్నది. మన రాష్ట్రంలో ఇరిగేషన్ పర్పస్‌కు, విద్యుచ్ఛక్తి ఉత్పత్తికికూడ పనికివచ్చే ప్రాజెక్టులు నిర్మించి, మన సంపదను పెంచుకొని, అధిక ఆహారోత్పత్తి గావించటానికి వీలైన అవకాశాలు ఉన్నవి అనేది అందరికీ తెలిసినటువంటిదే.

విద్యుచ్ఛక్తికోసం 5 లక్షల ఎకరాలకు ఉపయోగించే అమూల్యమైన జలాన్ని అరేబియా సముద్రానికి పంపిస్తున్నది అంటే అది చాల విపరీతమైన విషయం. దాదాపు 1500 కోట్లు రూపాయల ధాన్యం ఎకరం ఒకటికి 13 బస్తాలు అంటే ఒకటన్ను ధాన్యం మనం పండిస్తున్నాం 1500 కోట్ల రూపాయల ధాన్యం ఉత్పత్తిని ప్రతి సంవత్సరం భంగపరుస్తుంది అంటే అది చాల విపరీతమైన విషయం 5 లక్షల ఎకరాలలోని 5 లక్షల టన్నుల ధాన్యం ఎంత అమూల్యమైనదో 5 లక్షల టన్నుల ధాన్యం కోసం ఎన్నెన్ని దేశాలను ఎన్నెన్ని విధాల యాచించి ఎంతబాధ పడ్డామో గత చరిత్రలు అన్నీ ఆలోచించినప్పుడు అందరికీ స్పష్టంగా తెలుస్తాయి అలాంటప్పుడు అమూల్యమైన నీరును వృథా చేయడం ఇదివరకు తాము కేంద్రప్రభుత్వంలో ఉండి గత ఒడంబడిక మీద తమ శక్తియుక్తిలను ఉపయోగించి ఒప్పించడమేగాక ఈరోజున విపరీతమైన ఆందోళనద్వారా యింకా అంత నీరును తీసుకోవాలని ప్రయత్నం చేయడం చాల విపరీతంగా ఉన్నది. మహారాష్ట్ర ప్రభుత్వానికి విద్యుచ్ఛక్తిని ఉత్పాదన చేసుకొనే అవకాశాలు ఏమీలేవా, ఈ నీటిమీదనే ఆధారపడవలెనా అనేది మరొకప్రశ్న ఈ నీటిమీదనే ఆధార పడాల్సిన అవసరంలేదు. ఆవిరివల్ల, అణుశక్తివల్ల, బొగ్గువల్ల ఈ మూడింటివల్ల ఉత్పత్తిచేసుకోడానికి అవకాశం ఉన్నది. బొగ్గువల్ల ఉత్పత్తి చేసుకోవాలంటే వారికి విదర్భలో కావలసినన్ని బొగ్గు గనులు ఉన్నాయి. Oil వల్ల చేసుకోవాలంటే అది కొంచెం ఎక్కువ ఖర్చు కావచ్చు. కాని బొగ్గువల్ల చేసుకోవడం లాభకరమే అవుతుంది. నీటిపారుదలకు, సాగుకు కానప్పుడు గిట్టుపాటు సమంగానే ఉంటుంది అదికూడ కాకుండా అణుశక్తి reactors అక్కడనే ఆ ప్రాంతాలలోనే తయారు చేయడం, దాని ద్వారా విద్యుచ్ఛక్తిని ఉత్పాదన చేయాలనే ప్రయత్నాలు కూడ సాగుతున్నాయి వారికి విద్యుచ్ఛక్తి కొరవడినప్పుడు వారు reactor ద్వారా అణుశక్తిని ఎక్కువ ఉత్పత్తి చేసుకోడానికి కేంద్రప్రభుత్వం అనుమతి ఇవ్వవలసిన సమయంలో మనతోడ్పాటు యివ్వడానికి మనకేమీ ఆక్షేపణ వుండాల్సిన అవసరంలేదు. విద్యుచ్ఛక్తి కోసం ఆహారోత్పత్తిని చేయగలిగిన అమూల్యమైన జలసంపదను దుర్వినియోగం చేయడము మాత్రము సహింపరానిది. ఇదివరకు ఒకవేళ తెలివితక్కువగా గాని లేక కేంద్రప్రభుత్వంలో గాడ్గిల్ యొక్క ఒత్తిడి వల్ల గాని గత ఒడంబడికలో అది చేర్చినా యికను ఏమాత్రం అది చేర్చడానికి అవకాశంలేదని, అట్లా దుర్వినియోగం చేయడం ఎవరూ సహించకూడదని నేను మనవి చేస్తున్నాను. అన్నివిధాల అక్రమమైన ఒత్తిడులు సహేతుకం గాని ధోరణిలో ప్రారంభం చేస్తున్నారు అంటే ప్రజలను ఒక movement గా లేవదీయడానికి, శాసనసభద్వారా తీర్మానాలు pass చేయించడానికి తద్వారా కేంద్ర

ప్రభుత్వమును ఒత్తిడికి లోనుచేసి మనమీద ఒత్తిడిచేసి మనలను వంగదీయడానికి ఆ రెండు రాష్ట్రప్రభుత్వాలు ప్రయత్నం చేస్తున్నాయి. అంటే గత చరిత్రను కొంత మనం ఆలోచించక తప్పదు. గత చరిత్రలో మనం చాల అమాయికుల వలె, మెత్తని వాళ్ళవలె ప్రవర్తించాము ఆ ప్రవర్తనే ఆ రెండు రాష్ట్రప్రభుత్వాలు ఈ రోజున ఈ విధమైన ప్రయత్నాలు చేయడానికి కారణమై ఉండవచ్చు. 10 లక్షల చదరపు మైళ్ళు, 10 లక్షల జనాభాకు మించిన ప్రాంతాన్ని అందులో అదిలాబాద్ జిల్లాకు యిచ్ఛాపురమునకు మధ్య లోపలిభాగంలో 200 మైళ్ళు దూరి వచ్చిన ప్రాంతాన్ని ఒరిస్సా ప్రభుత్వానికి మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి, మహారాష్ట్ర ప్రభుత్వానికి కట్టబెట్టి నోరుమూసుకుని కూర్చున్నాం. అంటే మన సామర్థ్యం వారికి ఎందుకు తెలియదు. అక్కడ ఆంధ్రులు మెజారిటీ కాదని మన మహానాయకులు ఒకరు వ్రాయడం దానిని ఆధారంగా ఒరిస్సావారు వాదించడం జరిగితే జరగవచ్చు గాని ఒరిస్సావారు గాని, మిగతా భాషాప్రాంతములవారుగాని అక్కడ మెజారిటీయా? ఆంధ్రులు సగానికి సగంమంది ఉన్నారు అక్కడ. కొండజాతివారు majority ఉన్నారు. ఆ కొండభాష దక్షిణ దేశానికి సంబంధించినదా, ఉత్తరదేశానికి సంబంధించినదా అని సాహితీవేత్తలు భాషా పరిశీలకులు పరిశీలించినప్పుడు అది దక్షిణదేశానికి సన్నిహితమైనదని వ్రాశారు. దక్షిణదేశ పటంలోనే ఆ భాగాన్ని చేర్చి చూపెట్టారు. వారు సహజంగా మన భూభాగము మధ్యలో ఉన్నదానిని, తెలుగుభాష single majority ఉన్న ప్రాంతాన్ని ఒరిస్సావారు, మధ్యప్రదేశ్ వారు మహారాష్ట్రలు తీసుకోవడం జరిగితే మనం ఏ విధమైన సంచలనంలేకుండా ఉన్నప్పుడు మన ఆందోళన సామర్థ్యము కేంద్ర ప్రభుత్వంలో మన మొహమాటము అందరికీ తేటతెల్లంగా తెలిసే ఉంటుంది. అలాగే దక్షిణప్రాంతంలో తిరుత్తని తాలూకాను బుద్ధిపూర్వకంగా, మన నాయకుల యొక్క అసామర్థ్యంవల్ల దూరదృష్టి లేకపోవడంవల్ల దూరాలోచన లేకపోవడంవల్ల పోగొట్టుకున్నాం. జనాభా లెక్కలు తయారు చేయడానికి పటాలు తయారుచేయడానికి మన అధికారిని ఒకరిని, వారి అధికారిని ఒకరిని పంపించాము. మన బసవన్న ఏమి చేస్తున్నాడో కూడ మనం తెలుసుకోలేకపోయాము. మన బసవన్న ఏమిచేశాడో ఏమోగాని మొత్తంమీద అర్బుదనాథన్ తన యిష్టం వచ్చినట్లుగా maps తయారుచేశాడు. దానిని ఆధారం చేసుకుని తిరుత్తని తాలూకాను మధ్యవర్తిత్వానికి పెట్టి మద్రాసుకు అప్పగించడం జరిగింది. కాని ఆ map సరైనది కాదు మేము ఒక map యిస్తాము అంటే ఒక తీర్పు వ్రాశాను మరల ఆలోచించడానికి అవకాశంలేదు అని పటాస్కర్ చెప్పిన విషయం వారి report లోనే కనబడుతున్నది. అలాంటప్పుడు అది ఆలోచనలో ఉన్నప్పుడే, అమలులోకి రానప్పుడే మళ్ళీ ఆలోచన

చేయడానికి అవకాశం లేదన్నప్పుడు ఎంతోకాలం సమగ్రంగా ఆలోచించి అమలు చేసుకున్న ఒడంబడికను ఈ రోజున భగ్నపరచడానికి మిగతా ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తున్నాయనేది గమనించాలి. అలాగే కోలారు 100 కి 50 మంది పైగా ఉన్న జిల్లా. అది ఫజలాలీ కమిషన్ కూడ అంగీకరించారు.

మీ శక్తి సామర్థ్యాలవల్ల నిర్మాణం అయినది తుంగభద్ర జలాశయం. తుంగభద్ర జలాశయంవల్ల రాయలసీమలో అనేక ప్రాంతాలకు నీరు పారవలసి ఉన్నది. కాబట్టి కోలారును వారికిఉంచి బళ్ళారిజిల్లాను మీకు ఇస్తున్నాం అన్నారు. బళ్ళారిజిల్లాకోసం ప్రయత్నం చేయడంలో కోలారుజిల్లాను మరచి ఆఖరుకు వారి తీర్పుకులోబడి బళ్ళారిజిల్లాను కూడ కోల్పోవడం జరిగింది. అలాగే రాయచూరు తాలూకాలో ప్రధానమైన భాగాలను దృష్టిలో పెట్టుకోనందువల్ల ఈ రోజున రాజోలుబండ head works వారి ఆవరణలో ఉండి, వారి దయాదాక్షిణ్యాలకు లోబడాల్సిన దుస్థితి పట్టింది. ఒక్కొక్క విషయం ఆలోచించినప్పుడు మనంచేసిన తప్పులు ఎన్నెన్నో ఉన్నాయి. అందులో మన నాయకులు చేస్తున్న తప్పులు లేకుండాపోలేదు. బళ్లారిజిల్లా విషయంలో మొట్టమొదట కాంగ్రెసు కమిటీ ఏర్పాటుచేసినప్పుడు బళ్లారి తాలూకా ఏ ప్రాంతానికి చెందాలనే విషయంలో ఒక ఆంధ్ర నాయకుడు మెత్తబడడంవల్లనే అది కర్ణాటక కాంగ్రెసులో చేరినదనేది మనం మరచిపోకూడదు. ఆంధ్ర ప్రభుత్వ ముఖ్య మంత్రులుగా ఉన్నవారుగాని, లేకపోతే బాధ్యత వహించిన వారుగాని ఉపేక్షగా ఉండడంవల్లనే తిరుత్తని తాలూకాను అవతలివారికి కట్టబెట్టడం జరిగింది హోసూరులాంటివి వస్తాయన్న భ్రమతో తిరుత్తని తాలూకా కొరకు ఆందోళన చేయకుండా మెత్తగా ఒడంబడికకు ఒప్పుకొని ఆఖరకు తిరుత్తని పోగొట్టుకొని, హోసూరును కూడ పోగొట్టుకొనడం జరిగింది.

ఒక క్రమమైన, న్యాయమైన అంశాలమీద మన పోరాటము సాగించనప్పుడు న్యాయమైన విషయాలు మిగతా వారి దృష్టికి రాకపోవడం జరుగుతుంది. తిరుత్తని విషయంలోగాని, మిగతా విషయాలలోగాని మన నాయకులు మధ్యవర్తిత్వమును ఒప్పుకొనడంచేతనే ఆ ప్రాంతాలు మన చేతుల నుండి జారిపోయాయి. అందువలన మధ్యవర్తిత్వంవలన ఏదో ఒరుగుతుందనుకోవడం భ్రమే అవుతుంది. అయితే ఈరోజున మహానాయకులైనవారు మధ్యవర్తిత్వాన్ని సూచించడమేమిటి ? అది సరియైనది కాదని ప్రకటిస్తే ఎంతో సంతోషిస్తాం. ఆ వార్త నిజమైతే మాత్రం చాలా ప్రమాదకరం. ఇతరుల మొగమాటం కోసం మన ఒప్పందాలన్నింటిని భంగపరచడానికి మన నాయకులు తయారవుతున్నారనేది యిప్పుడేగాదు. గత చరిత్రనుబట్టికూడా స్పష్టమవు

తున్నది అది 'కాదు' అంటే నా అభిప్రాయాన్ని మార్చుకొనడానికి నేను సిద్ధంగా వున్నాను. 'మధ్యవర్తిత్వ పరిష్కారమును నేను సూచించలేదు' అని వెంటనే ప్రకటిస్తే మే మెంతయినా సంతోషిస్తామని మరొకసారి నేను మనవి జేయు చున్నాను, లేకపోతేమాత్రం ఒక న్యాయాన్ని పొందడానికి మన మే అంశాలమీదనయితే వున్నామో వాటికి విఘాతము కలిగించడం, ఒప్పందాలకు, ఒడంబడికలకు అన్యాయం కలిగించటం, చక్కని భవిష్యత్తును నాశనం చేయడం అవుతుందని చెబుతున్నాను గత ముప్పది సంవత్సరాలుగా నేను రాజకీయము లలో పనిచేయుచున్నాను అప్పటినుండి పరిస్థితుల నన్నింటిని జాగ్రత్తగా పరిశీలించుచున్నవాడను చరిత్రను తిరగవేస్తే మొదటినుండికూడ మన నాయకులు యీ విధముగనే ప్రవర్తిస్తున్నారు ఈ విషయం ప్రాజ్ఞులైనవారందరికి తెలుసు వివరములు తెలియక, మొగమాటమువలన యీ విధంగా చేయగూడదని మనవిజేస్తున్నాను తిరుత్తనితగాదాలో అప్పుడు జరుగుతున్న ఒడంబడికలుగాని, ఆలోచనలుగాని ఎప్పటికప్పుడు మద్రాసు ప్రభుత్వంవారు శాసనసభకు యితరులకు తెలియజేస్తూవచ్చారు ప్రకటనలు చేస్తూవచ్చారు అందువలననే ప్రతివారు వివరాలన్నీ తెలుసుకోగలిగారు. వివరాలన్నీ మేముకూడా మన ప్రభుత్వాన్ని అడుగుతూవచ్చాము ఏదో మభ్యపెడుతూవచ్చారు. క్రమక్రమముగా 'అవును' అంటూ వచ్చారు చివరకు అక్రమంగా ఒక లక్షమంది ఆంధ్రులు అక్కడకు వెళ్ళిపోవలసివచ్చింది అలాంటి విధానాన్ని మన ఇరిగేషన్ మంత్రిగారు అవలంబించకుండా వారు శాసనసభకు యీ సమస్యను తీసుకురావడం, ప్రజల ఎదుట యీ సమస్యను పెట్టడం, వివరాలను యివ్వడానికి ప్రయత్నించడం జరిగింది, అందుకు నేనెంతో సంతోషిస్తున్నాను వారిని నేను అభినందిస్తున్నాను. కాని, వారిమీద అధికారంచెలాయించే కాంగ్రెసు సంస్థగాని, లేక మహానాయకులుగాని, ఏ విధంగానయినా వారిని యీ పంథా నుండి తప్పించే ప్రయత్నం జరగదనే భయం నాకు లేకపోలేదు అటువంటి భయం వుండవలసిన అవసరం లేదని మంత్రిగారు మాకు హామీ యిస్తే బాగుంటుంది.

అధ్యక్షా, ఈనాడు మనం మన రాష్ట్రావసరాలకేగాక, మొత్తం భారత దేశానికి ఆహారాన్ని అందించగల స్థితిలో నున్నాము అయితే అమెరికాకు 600 కోట్ల రూపాయిలు ఆరు సంవత్సరములవరకు యివ్వడానికి తయారైంది మన ప్రభుత్వం. ఆ విధంగా ఆహారాన్ని తెప్పించడానికి ప్రయత్నిస్తున్నారు. ధాదాపు సంవత్సరానికి 150 కోట్ల రూపాయిలవరకు పంపిస్తున్నారు. ఈరోజున ఆంధ్రదేశంలో నాగార్జునసాగరం, గోదావరిమీద రెండు రిజర్వాయర్లు పూర్తి

చేసుకొనడానికి దాదాపు 400 కోట్ల రూపాయిలు గనుక యిచ్చినట్లయితే 50 లక్షల ఎకరాలు సాగుచేసుకొనడానికి అవకాశం కలుగుతుంది, 50 లక్షల టన్నుల ఆహారాన్ని మనమే యివ్వగలం 13 బస్తాల ధాన్యం మనం ఎకరానికి పండించకపోము ఈ విధంగా ఆంధ్రదేశములోని నదీజలాల వినియోగానికి కేంద్రం ఏమీ శ్రద్ధవహించడంలేదు వాగ్దానం చేసిన దేవనూరువంటివి యింకా యివ్వకపోవడమేగాక ఒడంబడికను మార్చడానికే ప్రయత్నాలు జరుగుతున్నవి. ఈ విధంగా యితర దేశాలకు కోట్ల రూపాయిలు పంపుకొనడం జరుగుతున్నది. ఎందువలన కేంద్రం యీ విధంగా ప్రవర్తిస్తున్నదో అర్థంకావడం లేదు ఈనాడు 400 కోట్ల రూపాయిలు ఆంధ్రదేశానికి గనుక యిస్తే తప్పకుండా 50 లక్షల టన్నుల ధాన్యం భారతప్రభుత్వానికి మనం అందించగలమని మరొకసారి చెబుతున్నాను. చేసుకున్నన్న ఒడంబడికల విషయంలోనే ఇంకా చిక్కులు పెడుతున్నారు. 62 తో పూర్తవుతుందన్న నాగార్జునసాగర్ 66 వరకుపోతున్నది. రెండవదశ పూర్తిచేయడానికి యింతవరకు అవకాశం యివ్వలేదు అధ్యక్షా, కేంద్రప్రభుత్వం మన హక్కులను ఏ విధంగా రక్షిస్తున్నదో నాకు అర్థంకావడం లేదు. అందువలన మనం వెంటనే మన హక్కులను నిలుపుకొనధానికి ప్రయత్నం చేయవలసి వుంటుందని, అందుకు మన ప్రభుత్వం తోడ్పాటు తప్పక వుంటుం దని విశ్వసిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

*శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (ఖమ్మం - జనరల్): అధ్యక్షా, 1951 నదీజలాల పంపిణీ ఒప్పందాన్ని తిరగతోడవలయునని మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు చేసిన వాదాలను ముక్కోటి ఆంధ్రులు తిరస్కరించి, యీ వాదనలు అసమంజసము, చట్ట విరుద్ధము, అన్యాయము, అక్రమము అసంద ర్భము అని ఏక కంఠముతో చెబుతున్నారు. ఇది అంతర్ రాష్ట్ర స్నేహసంబంధా లకు భంగం వాటిల్లేదిగా కూడావుంది. ఒకసారిఏకగ్రీవంగా జరిగిన ఈ ఒడం బడికను తిరగతోడవలయునన్న—ఒక అనుచితమైన సాంప్రదాయాన్ని మనం అమల్లోకి తీసుకువచ్చినట్లే అవుతుంది. ఒకవేళ యీ సమస్య ఈ దశలో పరి ష్కారం కాకపోతే సుప్రీం కోర్టువరకు పోతామనే అభిప్రాయం వారికి ఉన్నట్లుగావుంది. అయితే ఈ సంప్రదాయాలు, రిపోర్టు సూత్రాలు ఎందుకు వున్నట్లు? వాంఛూ రిపోర్టు విషయంలోగాని, యితర రిపోర్టు విషయంలోగాని నేను మరల సుప్రీం కోర్టుకు పోతాననడంలో ఎంత అర్థం వుంటుందో, ఎంత సహేతుకంగా వుంటుందో, ఊహించండి. కనుక వీరి యీ ఆటంకాలను మనం పాటించవలసిన అవసరం లేదు. ప్రజలలోగాని ప్రభుత్వంలోగాని యీ విష యంలో అభిప్రాయభేదం లేదు; పార్టీలలో అభిప్రాయ భేదాలులేవు, మా ఏ ఒక్కరిలోకూడ యీ విషయంలో అభిప్రాయ భేదాలులేవు. ఇది అన్యాయం అనేవిషయం అంతా తెలుసుకున్నారు.

1951 సంవత్సరం ఒప్పందం ఏ విధంగా జరిగింది ? పబ్లిక్ వర్క్స్ మంత్రి గారిచ్చిన పుస్తకంగాని, ఇతర ఆధారాలుగాని ఏది చూచినప్పటికీ కూడ గొప్ప నిపుణులైన ఇంజనీర్లు అంతా కలిసి కూర్చుని తయారుచేసిన న్యాయ మైన ఒప్పందం అది దానిపైన ఆ ప్రభుత్వాలు సంతకాలు చేశాయి, కేంద్రం ఆమోదముద్ర వేసింది. అందువల్ల ఇది న్యాయంకాదు చట్టబద్ధంకాదు అని వారు చెప్పే వాదనలో పసలేదు ఆమోదముద్ర వేసిన కేంద్రప్రభుత్వం యీ నాడు తన బాధ్యతను నిర్వహించుకోవలసి వుంటుంది దీని నములుజరి పే బాధ్యత కేంధ్రప్రభుత్వంపై నున్నది మైసూరు పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ చెన్నబసప్ప గారు దీనిని యీమధ్య వాదోపవాదాలలోనికి దించడం చాలతప్పు వారా విధంగా చేయడం సముచితంకూడ కాదు. అప్పట్లో మైసూరు ముఖ్యమంత్రిగా వున్న శ్రీ కె సి రెడ్డిగారు హైదరాబాదు వచ్చినప్పుడు దీనిని తిరగతోడాలని చెప్పడం అంతకంటె సబబుకాదు వారిప్పుడు కేంద్రమంత్రి. వారు అన్ని రాష్ట్రాలను సమదృష్టితో చూడాలి. కాని వారు వారి బాధ్యతలను విస్మరించి ఒక రాష్ట్రం పక్షాన యీ విధంగా మాట్లాడడం సముచితం కాదు. దీనికి మన మందరం బాధ వ్యతిరేకతను తెలియజేశాము. మైసూరు పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ చెన్నబసప్పగారి వాదనలో పసలేదని ఈ రెండు రోజులుగా జరిగిన చర్చల వల్ల తేలిపోయింది శ్రీ సుందరయ్యగారు, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గారు యింకా ముఖ్యులైన సభ్యులంతా వారి వాదన అన్యాయమని తెలియచేశారు కృష్ణా జలాలను మనం వాడుకోకుండా కేంద్రం తగు చర్య తీసుకోవాలని వారి వాదములో నున్నది. రెండవది ఆయా రాష్ట్రాలకు రావలసిన న్యాయమైన కోటాలను వారు నిర్ణయిస్తూ నిర్బంధాలు విధించాలట. అప్పట్లో ఉమ్మడి మదరాసు రాష్ట్రంలో ఆంధ్ర ప్రాంతంలోని ప్రాజెక్టులకు కావలసిన నీటిని మాత్రమే యీనాడు కోరుతున్నాము, అంతకంటె ఒక్క బొట్టు నీటిని కూడా అధికంగా కావాలని కోరడంలేదు. ఈనాడు నీటికోటా సక్రమంగా నిర్ణయించబడలేదని అనడంలో ఏమీ న్యాయంలేదు. సోషలిస్టు సంక్షేమ రాజ్యంలో వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం యివ్వా లంటున్నారు. ఆవిధంగా చూచినా కూడ మనదే వెనుకబడ్డ ప్రాంతమనీ, మనకే ఎక్కువ ప్రజానీకం ఉన్నదనీ, మనమే ఎక్కువ భూమిని సాగుచేయ గలమనీ మంత్రిగారు యిచ్చిన వివరాలవల్ల తెలుస్తోంది. అందువల్ల అవతలి వారి ఏ ఒక్క వాదనలో కూడ పస లేదని తేలిపోయింది. ఈ ఒప్పందం చట్ట రీత్యా చెల్లదని వారనడం తప్పు. శ్రీ సుందరయ్యగారు అనేక **books** నుంచి **International Law** నుంచి కూడా **quote** చేశారు. అమాయకంగా సంత కాలు పెట్టాము అని వారు అంటే దానివల్ల వారిమర్యాదకే భంగం వాటిల్లు

తుంది. పొరపాటు జరిగింది. అమాయకంగా సంతకాలు పెట్టారనుకోడానికి ఆ ప్రభుత్వంలోనివారు పసిపిల్లలా, అమాయకులా, ఏమీ తెలియనివారా? అందువల్ల యీ సాకుక్రింద shelter తీసుకోడానికి ప్రయత్నించడం వారికే సిగ్గుచేటని నేను భావిస్తున్నాను అప్పటి బొంబాయి ప్రభుత్వం 15 ఏండ్ల ప్లానులతో ఆ మీటింగుకు హాజరయింది. ఇతర రాష్ట్రాలు కూడ యీ ఒడంబడిక జరిగినప్పుడు అన్ని ప్లానులు దగ్గర పెట్టుకొని సిద్ధంగా ఉన్నారని తెలుస్తోంది. States re-organisation జరిగింది కాబట్టి దీనిని తిరగతోడా లనడం కూడ న్యాయంకాదు రాష్ట్ర భాషలలోనే ప్రభుత్వ నిర్వహణ జరగాలనే ఉద్దేశంతో భాషల ప్రకారం రాష్ట్రాల పునర్విభజన జరిగింది. అంతే కాని జరిగిపోయిన ఒప్పందాలను తిరగతోడాలనే ఉద్దేశ మేమీ లేదు. దీనిని మధ్యవర్తులకు పంపించాలనే విషయాన్నికూడ మన మంత్రిగారు ఖండించారు. దానిని తిరస్కరించారు. మన ఆంధ్రప్రదేశ్‌లోని ముక్కోటి ఆంధ్రుల అండదండలు వారికి ఉన్నాయి. ఆ తిరస్కృతితో మనమంతా ఏకీభ విస్తున్నాము. 10 సంవత్సరాల క్రిందట జరిగిన ఒప్పందాన్ని యీనాడు తిరగ తోడడ మనేది హాస్యాస్పదం. మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చావన్‌గారు దీనిని తిరిగి మధ్యవర్తులకు పంపాలని చెప్పడం అంతకంటే హాస్యాస్పదం. శ్రీ సంజీవరెడ్డిగారు మధ్యవర్తిత్వానికి అంగీకరిస్తా రన్నారని పేపర్లలో వచ్చినదానిని గురించి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు, శ్రీ రాజగోపాల నాయుడుగారు చెప్పారు. శ్రీ సంజీవరెడ్డిగారు 7 వ తేదీన యిక్కడకు వస్తు న్నట్లు పేపరులో చూచాము. వారు ఈ statement ను తప్పక ఖండిస్తారని ఆశిస్తున్నాను. ఇదివర కొకసారి ఈ నదీజలాల గురించి తగాదా వస్తే కేంద్ర ప్రభుత్వము, ప్రణాళికా సంఘము, జలవిద్యుత్ సంస్థ అన్నీ కలిసి పరిష్కారం చేశాయి. అప్పుడు అందరూకూడ ఆమోదించారు. ఇప్పుడు మరల దీనిని ఆమో దించము అనడంలో అర్థంలేదు. వారికి ఏ న్యాయసూత్రం ప్రకారం చెల్లు తుందో ఊహించలేకుండా వున్నాము ఒకసారి కోర్టులో పరిష్కారమైన ఒక తగాదాను తిరిగి పరిష్కరించమని కొంతకాలం పోయిన తరువాత కోర్టుకు వెళ్ళడంలో ఎంత అర్థం వుందో దీనిని తిరిగి పరిష్కరించ మనడంలో కూడ అంతే అర్థం ఉన్నది. ఏమైనా భేదా లుంటే ఆనాడే తిరగతోడవలసినమాట. ఇది అమలులో ఉండగా, తిరగతోడడ మనడంలో అర్థంలేదు. ఒకవేళ వారి వాదనను ఒప్పుకొని మహారాష్ట్రకు, మైసూరుకు ఎక్కువ నీరు పంపుతా మనుకోండి. వారు ఆ నీటిని ఏ విధంగా ఉపయోగించబోతున్నారు? మహా రాష్ట్రలో నదులు ప్రవహించేది ఎక్కువగా కొండప్రదేశంలోనే. అచ్చటి భూమి సాగుకు పనికిరాదు. దీనివల్ల వారు అధికాహారోత్పత్తిని సాధించ

గలుగుతారా ? వారు నీటిని కేవలం వృథా చేస్తారు. వారి వాదనను మన మంగీకరిస్తే కలిగే ప్రమాదాల గురించి యీ రెండు రోజులనుంచీ మనం చర్చించుకున్నాము నాగార్జునసాగర్‌లో రెండవదశ పని జరగకూడదని వారంటున్నారు. ఆ వాదన నంగీకరిస్తే ఆ పని ఆగిపోతుంది ఖమ్మంజిల్లాలోని ప్రజలు నాగార్జునసాగర్ ప్రాజెక్టు కావాలని ఆ రోజులలో ఒక ఉద్యమాన్ని లేవదీశారు మహాసభలు జరిపారు. నాగార్జునప్రాజెక్టు విషయమైన ప్రథమ మహాసభ 1954 లో ఖమ్మంజిల్లాలో నా నియోజకవర్గమైన గోళ్ళపాడు అనే గ్రామంలో జరిపారు 1955 లో పండిట్‌జీ ఆ ప్రాజెక్టుకు పునాది వేయడం జరిగింది మొదటిదశ పూర్తి అయితే మా ఖమ్మంజిల్లాలో కొంతభాగము సాగుకు వచ్చివుండేది. 1963 నాటికి ఇది పూర్తి అవుతుం దనుకున్నాము పూర్తి అయితే మునేరు, ఆలేరు అనే 106 మైళ్ళ సంగమం ఏర్పడి పాలేరు బ్లాకుకు, తల్లంపాడు ఫిర్కాకు ఉపయోగం ఉండేది అది యిప్పుడు 7 ఏండ్ల వరకు పొడిగింపబడినందున యిప్పుడు ఉపయోగం లేకపోతోంది. అసలు రెండవ దశకు దెబ్బతీసినట్లయితే ఆ జిల్లాలో చాల ప్రాంతము దెబ్బతిని పోతుంది వారి వాదన నంగీకరిస్తే, కృష్ణాబారేజి క్రింద నున్న ఆయకట్టుకూడ దెబ్బతింటుంది. కొయ్‌నా ప్రాజెక్టు నీటిని విద్యుచ్ఛక్తికొరకు ఉపయోగించు కోవా లనుకుంటున్నారు. మనకు నీరు అధికాహారోత్పత్తిని సాధించడానికి ఉపయోగపడుతోంది మాగాణిభూమి నీరు లేకుండ సాగుకాదు.

ఇతర సమస్యలకంటె ఆహార సమస్య అత్యంత ముఖ్యమైనదని మీ కందరికి తెలిసినదే. ఆంధ్రదేశం granary of India అని చెబుతూంటారు. ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణఅని మొన్న మొన్ననే ఎస్ కె పాటిల్‌వంటి వారు చెప్పారు. ఎంతో సహాయం చేస్తామనికూడా చెప్పారు. అన్నపూర్ణయైన ఆంధ్రప్రదేశ్‌కు వారు ఇలాంటి చిక్కులు కలిగించినట్లయితే దానివల్ల మొత్తం దేశం దెబ్బతిని పోగలదు. ఇతర రాష్ట్రాలలోని కరువు ప్రాంతాలకు కొరత ప్రాంతాలకు మనం కావలసినంత ధాన్యాన్ని సప్లై చేస్తున్నాము. అందుచేత ఈ ప్రాజెక్టు మొదటిదశ పూర్తిచేసి అంతటితో నిలిపివేయాలనే వాదనలు విరమించగలరని భావిస్తున్నాను. ప్రజానీకం పట్టుబట్టి నాగార్జునసాగర్ రెండవదశ కూడా పూర్తిచేసుకోగలరని భావిస్తున్నాను. మనం ఇప్పట్లోనే ఎంతో కరకుగా చురుకుగా వుంటే తప్ప, లేకపోతే ఇతరరాష్ట్రాలు కేంద్రాన్ని మంచిచేసుకుని నదీ జలాలకు సంబంధించి మనకు అన్యాయం, తవరం చేయకుండా వదలిపెట్టరు. కాబట్టి మనం ఎంతో చురుకుగా ఈ విషయంలో వత్తిడి తీసుకువచ్చి కేంద్రానికి నచ్చచెప్పాలి. దానివల్ల ముఖ్యంగా తెలంగాణా దెబ్బతింటుంది. పోచంపాడు

ప్రాజెక్టు అనేది ముఖ్యంగా తెలంగాణాకు జీవం పోచంపాడు ప్రాజెక్టు వస్తేనే మన అభివృద్ధికిగాని కరువుకాటకాలు తొలగించుకోవడానికి గాని అవకాశా లుంటాయి ఎంతో ఒత్తిడిచేసి నానాశ్రమలు పడి మూడవ ప్రణాళికలో include చేయించుకున్నాం. శ్రీశైలం ప్రాజెక్టు అనేది పర్పడకపోతే మనం శాశ్వతంగా వెనుకబడి ఉండవలసి వస్తుంది రాయలసీమ దెబ్బతింటుంది రాయలసీమ శాశ్వతంగా రాళ్ళసీమగా ఉండిపోవలసి వస్తుంది గుంటూరు, నెల్లూరు జిల్లాలలోని మెట్ట తాలూకాలు నీటి సౌకర్యాలు లేక అష్టకష్టాలకు గురికావలసి ఉంటుంది వారి కోరికలను అంగీకస్తే ఆంధ్రప్రదేశ్ ఎన్నో ప్రమాదాలకు గురికావలసి వస్తుంది. కేంద్రప్రభుత్వం కాని దేశ సౌభాగ్యము కోరేవారెవ్వరూ కాని ఈ ఒప్పందాన్ని తిరుగదోడడానికి ప్రయత్నించరని భావిస్తున్నాను

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల): అధ్యక్షా, కృష్ణా, గోదావరిజలాల సమస్య ఈ రూపం దాల్చడం చాలా విచారకరం. బహుశా ఆంధ్రులు చాలా మెత్తటి వారన్న అభిప్రాయం ఇండియా ప్రభుత్వానికి మన పొరుగున ఉన్న రాష్ట్రాల వారికి ఉండడంవల్లనే ఈ సమస్య ఈ రూపం దాల్చిందని నేను అనుకుంటు న్నాను. ఆంధ్రకున్న సంపద ఏదైనావుంటే అది నీటిసంపద, దానిని మినహా యిస్తే మరొక సంపదలేదు. 1953 లో ఆంధ్రరాష్ట్రం పర్పడినపుడు రాజ గోపాలాచార్యులువారు ఆంధ్రశాసన సభ్యులకు వీడ్కోలు ఇచ్చే సందర్భంలో మాట్లాడుతూ ఏవో పరిశ్రమలు పెరుగలేదని కాని ఇతరసంపదలు లేవని కాని ఆంధ్రులు విచారపడవలసిన అవసరంలేదు, కావలసినంత నీటిసంపద ఉంది, కృష్ణా, గోదావరి నదులున్నాయి, మీరు మీ సంపదల నుపయోగించుకుని కావ లిసినంతగా పండించుకోవచ్చునని చెప్పారు దురదృష్టవశాత్తు గత 100 సంవ త్సరాలలో మనం నిర్మించుకున్న ప్రాజెక్టులు ఏవి అని పరిశీలిస్తే ఎప్పుడో సర్ ఆర్థర్ కాటన్ కృష్ణా, గోదావరులపై నిర్మించిన ఆనకట్టలను మినహాయిస్తే ఏమీ లేవు 1947-48 నాటికి తుంగభద్రమీద మరొక ప్రాజెక్టు నిర్మించు కున్నాము. ఆంధ్ర బ్రహ్మాండమైన ధాన్యాగారం అని చెప్పుకొంటున్నామే కాని మొత్తం జిల్లాలలో 17 తాలూకాలు మాత్రమే డెల్టా తాలూకాలు. మన సంపదను మనం సరిగ్గా వినియోగించుకోగలిగామా అంటే – గత 100 సంవత్సరాలలోను మనం నిర్లక్ష్యం చేయబడ్డాము. మద్రాసురాష్ట్రంలో ఉన్న కాలంలో నిర్లక్ష్యం చేయబడ్డాము. ఆంధ్రరాష్ట్రం 1953 లో పర్పడిన తరు వాత కృష్ణానదిమీద ఒక చిన్న బారేజి నిర్మాణం చేసుకోవడం, తుంగభద్ర హైలెవెల్ ఛానెల్ గురించి ఆలోచించడం, నాగార్జునసాగర్ ప్రారంభించడం,

ఇంకా చిన్న కార్యక్రమాలు చేసుకోవడం జరిగింది నిజానికి నాగార్జున సాగర్ ఫలితాలను కూడా మనం ఇంకా అనుభవించడంలేదు ఇటువంటి పరిస్థితులలో మనముందు వున్న ఒప్పందం చెల్లదని మైసూరు ప్రభుత్వం అంటోంది మైసూరు ప్రభుత్వం ఈ సమస్యను రేకెత్తించడం కాని మహారాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను తిరగతోడడానికి ప్రయత్నించడం కాని ఇండియా ప్రభుత్వం ఏ విధంగా సమర్థిస్తుందో ఆలోచించుకోవాలి ఇండియా ప్రభుత్వం తాను సమర్థించడం లేదని చెబుతున్నది కాని పరోక్షంగా మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు చెప్పే వితండవాదాలకు సహాయపడు తోందని చెప్పుకుంటే పొరపాటు కాదేమో ! పోచంపాడు ప్రాజెక్టునకు ప్లానింగు కమిషన్ వారి టెక్నికల్ శాంక్షన్ కావాలంటే బొంబాయి ప్రభుత్వము అభ్యంతరాన్ని చెబుతోంది. వారి అభ్యంతరమేమో పరిశీలించ డానికి మన ప్రభుత్వ ప్రతినిధులు బొంబాయి వెళ్ళి విచారించారు 'మీరు అదనముగా నీరు ఉపయోగించడానికి వీలులేదు ' అని బొంబాయి ప్రభుత్వం ఎలా చెప్పడం ? 1951 లో అన్ని ప్రభుత్వాలు అంగీకరించిన ఎగ్రిమెంటు ఉన్నది. దానిని కాదని చెప్పడానికి బొంబాయి ప్రభుత్వానికి ఉన్న అధికారం ఏమిటి ? పోచంపాడు ప్రాజెక్టు, శ్రీశైలం ప్రాజెక్టు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, తృతీయ ప్రణాళికలో తలపెట్టే ఇతర ప్రాజెక్టుకాని 1951 సంవ త్సరము ఒప్పందములో వున్న allocation of waters కు లోబడి వున్నంత వరకు బొంబాయి ప్రభుత్వం ఎటువంటి అభ్యంతరం చెప్పినా సెంట్రల్ వాటర్ పవర్ కమిషన్ అంగీకరించవలసిన - ఆలోచించవలసిన అవసరం ఏమి వుందని నేను ప్రశ్నిస్తున్నాను మైసూర్ధు ప్రభుత్వం చేసే వితండవాదం ఏమిటంటే తాము ratify చేయలేదని, ratify చేయకపోతే వారు object చేశారా అని ప్రశ్నిస్తున్నాను 1951 ఒప్పందం గూర్చి మైసూరు ప్రభుత్వం తాము formal గా ratify చేయలేదని అంటున్నారే — formal గా object చేశారా ? లేదు. Object చేయకపోవడమే కాదు. ఏ చిన్న ప్రాజెక్టు కట్టుకో వాలన్నా మాకు సహాయపడండి అంటూ 9 సంవత్సరాలకాలంగా దానిని అంగీకరిస్తూనే వచ్చారు. న్యాయసూత్రాల ప్రకారం 1951 ఒప్పందాన్ని మైసూరుప్రభుత్వం, బొంబాయి ప్రభుత్వం స్పష్టంగా అంగీకరించినట్లు తెలు స్తున్నది. బొంబాయి ప్రభుత్వం అంగీకరించి ఉండవచ్చును అంటూ మహారాష్ట్ర ప్రభుత్వం ఒకవాదం తెస్తున్నారు. బొంబాయి ప్రభుత్వంతాలూకు successors మహారాష్ట్ర ప్రభుత్వం కాదా ? అటువంటప్పుడు బొంబాయి ప్రభుత్వం చేసుకున్నఒప్పందం తాము అంగీకరించడానికి వీలులేదని, పునః పరిశీలన చేయా లని చెప్పడం చట్టసమ్మతమైనది కాదు.

Violation of the agreement లేదా యింకోవిధముగా చెప్పవలసి వస్తే మహారాష్ట్ర, మైసూరులు aggressors గా వ్యవహారం చేస్తున్నారు మన కున్న చిక్కు అంతాకూడా అదే ఇవ్వాళ మనం ఇంట్లో కూర్చున్నప్పుడు పరాయివాడు ఆక్రమణ చేయడానికి వచ్చినప్పుడు వాడిని aggressors అంటున్నాం, సాధారణముగా దొమ్మీ జరిగినప్పుడు ముందుగా కర్రలు, కత్తులు పట్టుకొని యుద్ధానికి వచ్చినప్పుడు వాడిని aggressor అంటారు ఏలాంటి ఆలోచనలేక, ఆయత్తపడకుండా ఉన్నప్పుడు ఆకస్మాత్తుగా మైసూరు ప్రభుత్వము బొంబాయి ప్రభుత్వము అక్కడ సెంట్రలు వాటరు కమీషనులో ప్లానింగు కమీషనులో యీ వ్యవహారాన్ని అంతా 4—5 సంవత్సరాలుగా సాగిస్తున్నదని అర్థమవుతున్నది. ఎందుకంటే గత 4—5 సంవత్సరాల కాలంలో మైసూరు ప్రభుత్వంవారి మాలప్రభగాని ఖీమగాని ప్రాజెక్టులు ప్రారంభించాలని అనుకున్నారు. "ఏ basis మీద మీ ప్రాజెక్టులు నిర్మాణం చేయదలచుకున్నారు. ఎంత allocation కు లోపు వ్యవహారం చేస్తున్నారు" అని అడిగినప్పుడు మైసూరు ప్రభుత్వం మనకు ఎక్కడా సమాధానం యిచ్చినట్టుగాలేదు యీ నాలుగైదు సంవత్సరాల కాలంలో. ఆ తరువాత మనం అభ్యంతర పరిచాము. సెంట్రల్ వాటర్ పవర్ కమీషనుకి వెళ్ళినతరువాత వారు అక్కడికి వ్రాస్తే పాపం ప్లానింగు కమీషనువారు / జలవిద్యుచ్ఛక్తి సంఘంవారు ఒక చిన్న సమావేశాన్ని ఏర్పాటుచేశారు. అంతేతప్ప 1951 లో ఒక ఒప్పందం ఉన్నది. యీ ఒప్పందానికి సంబంధించిన allocations కు లోబడి ఆంధ్రప్రదేశ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ఉన్నంతకాలం యివ్వాళ మైసూరు వాదాన్నిగాని మహారాష్ట్ర వాదాన్నిగాని కేంద్రప్రభుత్వం ఖాతరు చేయవలసిన అవసరం ఎక్కడా కనిపించడంలేదు. ఉన్న చిక్కల్లా వారు చాలా మెత్తగా ఉన్నారని చాలమంది అనుకొంటున్నారు. ఆంధ్రకు సంబంధించినంతవరకు వారికి అసూయ ప్రారంభమైనదేమో అనుకోవాలి. దేశంలో చాల బ్రహ్మాండమైన ప్రాజెక్టు ఒకటి నాగార్జునసాగర్ నిర్మాణం చేస్తున్నారు, శ్రీశైలంగూర్చి ఆలోచిస్తున్నారు, పోచంపాడుగూర్చి ఆలోచిస్తున్నారుకాబట్టి ఆహారధాన్యాల కోసం మనమంతా క్రమక్రమంగా ఆంధ్రప్రదేశ్ మీద ఆధారపడవలసిన పరిస్థితి వస్తుందేమో అనే ఆందోళన, అసూయ మాత్రం దానికి కారణమై ఉండవచ్చు. మనం అసూయపడడంలేదు. గత పంద సంవత్సరాలలో బొంబాయిరాష్ట్రం పరిశ్రమల విషయంలో ఏ విధముగా అభివృద్ధిచెందినదో చూచి మనం అసూయ పడడంలేదు. దేశంలో నలుమూలలుగల యావత్తు సంపద బొంబాయి బస్తీలో ఉన్నదంటే ఆశ్చర్యం యేమీలేదు. బొంబాయి మహానగరంలో వాళ్ళ మేడలు చూస్తే వాళ్ళ మిద్దెలుచూస్తే భారతదేశంలోని యావత్తుసంపద ఏ విధముగా

దోపిడిచేస్తున్నారో పరిశ్రమల పంపకంలో అనేది స్పష్టంగా కనిపిస్తున్నది మన ప్రాజెక్టులకు నీరుకావలసి ఉండగా వారి పరిశ్రమకు విద్యుచ్ఛక్తికోసం నీటిని తరలిస్తాం అన్నప్పుడు యివ్వాళ మహారాష్ట్రాన్ని భయపెట్టాలంటే అది ఎంతో కష్టమైనపని కాదంటాను మహారాష్ట్ర బట్టలకు terminal taxes వేస్తున్నాం మన రాష్ట్రంలో రానడానికి అంటే మహారాష్ట్రం చేతు లెత్త వలసినదేతప్ప మరింకేమీ లేదు,

## (Srimathi T. Lakshmikanthamma in the Chair)

అక్కడున్న కార్మికులస్థితి యేమవుతుంది ? అక్కడ ఉన్న పారిశ్రామిక వేత్తల స్థితి యేమవుతుంది ? ఈ సంగతులు వారు సరిగా అర్థంచేసుకొనడం లేదు మరొకవిధంగా ఆంధ్రప్రభుత్వం మెత్తటి ప్రభుత్వము కాబట్టి ఏదైనా త్యాగం చేయగలరు కాబట్టి ఇండియా ప్రభుత్వంలో తమకున్న పలుకుబడిని ఉపయోగించుకొని తమకు గల సత్తాను సామర్థ్యాన్ని ఉపయోగించుకొని యే విధముగానైనా మనకు అన్యాయం చేయాలనుకున్నా మన హక్కులకు భంగం కలుగజేద్దామనుకున్నా అది సాధ్యంకాదు. పూర్వం మదరాసు రాష్ట్రములోకలిసి ఉన్నప్పుడు ఆంధ్రులంతా అనైక్యతగా ఉన్న కారణంగా సరియైన నాయకత్వంలేని కొరత ఫలితంగా మనం నష్టపడ్డమాట యదార్థమే. వెంకయ్య గారు చెప్పినట్లు, రామాచార్లుగారు చెప్పినట్లు మన సరిహద్దుల విషయంలో ఎంత నష్టపడ్డామో, ఇంతా అంతా కాదు బళ్ళారి పోగొట్టుకున్నాం పర్లా కిమిడి పోగొట్టుకున్నాం. తిరుత్తని తాలూకా, మాదలపాకం వరుస వరుసగా పోగొట్టుకున్నామంటె వాస్తవానికి మన అనైక్యత కొంత కారణం కావచ్చు, తరువాత మన చేతగానితనం కొంతకారణం కావచ్చు. లేదా ఇండియా ప్రభుత్వానికి మనపట్ల సంపూర్ణమైన సానుభూతి లేకపోవడం కావచ్చునని నేను చాల స్పష్టంగా అనుకుంటాను. ఈనాడు ఇండియాప్రభుత్వం సరియైన ధోరణి అవలంబించడం లేదని చాల స్పష్టంగా చెప్పడం పొరపాటు కాబోదు. ఈ విషయాన్ని యీ స్థితికి తీసుకురావడానికి ప్రధానంగా ఇండియా ప్రభుత్వమే కారణం తప్ప మరొకటి కాదు. అందువల్ల ఇవాళ ఏదో మేము నలుగురి దృష్టిలో చాల మంచిగా ఉండాలనే ఆలోచనతో ఆర్బిట్రేషన్ అంటారు. చాలా పదాలు చెప్పవచ్చు. ఎవరిమధ్య ఆర్బిట్రేషన్ ? ఎందుకోసం ఆర్బిట్రేషన్ ? ఏ పరిస్థితులలో ఆర్బిట్రేషన్ ? అనే విషయాలను గూర్చి ఆలోచించాలి. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఇండియా ప్రభుత్వముతో కలిసి ఒక సమగ్రమైన విచారణ జరిపి ఒక ఒప్పందానికి వచ్చిన తరువాత—ఏదో సాధారణమైన బజార్లో నివసించే మనుష్యుల మధ్య చేసుకున్న అగ్రిమెంటును కాద

నడము సాధ్యంకాని పరిస్థితిలో బాధ్యత కలిగిన రాష్ట్రప్రభుత్వాలు ఒక ఒప్పందాన్ని చేసుకున్న తరువాత యీ ఒప్పందం సరికాదని రాష్ట్రప్రభుత్వానికి నాయకత్వం వహించిన అధినేతలు మాటలాడితే ఇండియా ప్రభుత్వము సరకు చేయకుండా వారి స్వేచ్ఛకు వదిలివేసి బాహాటంగా వ్యవహరించడానికి అనుకూలంగా మౌనం వహించి ఊరుకుంటే దానివల్ల జరగబోయే నష్టాన్ని గురించి ఆలోచించాలి ఇలాంటి సమస్యవల్ల ఆంధ్రకే నష్టంవస్తున్నది కాబట్టి ఏమీ ఫరవా లేదని ఊరుకుంటే అగ్రిమెంట్లను ఎప్పుడైనా భగ్నపరచవచ్చు ననే ధోరణి ఏ ఒక్క వ్యక్తికైనా లేక ఏ ఒక్క రాష్ట్రానికైనా ఏర్పడితే దేశం మొత్తంమీద ఎన్ని సమస్యలు ఏర్పడతవో అనే విషయం భారతప్రభుత్వం గ్రహించవలసిన అవసరం లేదా అని అడుగుతున్నాను ఆర్బిట్రేషను అంటున్నారు దేనికోసం ఆర్బిట్రేషను ? ఇవ్వాళ వివాదం యేమీలేదు ఇవ్వాళ మైసూరు ప్రభుత్వం మహారాష్ట్ర ప్రభుత్వం తమకు పలుకుబడి ఉన్నదనో ప్రాబల్యం ఉన్నదనో లేక ఇండియా ప్రభుత్వపు సానుభూతి అదనంగా లభిస్తుందనే ఆశతో aggressors గా వ్యవహారం చేస్తుంటే ఆర్బిట్రేషను అని చెప్పడంలో అర్థం యేమని అడుగుతున్నాను కాని మనంకూడా ఆంధ్రులకున్న సంపద యావత్తూ అనుభవించాలని కాదు. ప్రక్కనున్న వాడిని నష్టపెట్టాలనీ కాదు. ఈ రోజున మన ముందున్న మంత్రిగారి స్టేటుమెంటు చూస్తే యీ విషయాలన్నీ ఎంత జాగ్రత్తగా పరిశీలన చేశారో ఎంత సానుభూతితో వ్యవహరిస్తున్నారో తెలుస్తుంది Reorganisation దృష్ట్యా వారికి అదనంగా జలాలు కావలసివస్తే మనం ఏర్పాటు చేసుకోవలసిన నాగార్జున సాగర్ కొరకు మన పోచంపాడు కొరకు, శ్రీశైలం కొరకు యితర అవసరాలు నష్టపడనిరీతిగా సహాయం చేయడానికి సంసిద్ధంగా ఉన్నామని చెబుతున్నాను. అగ్రిమెంటుతో నిమిత్తము లేదు బొంబాయి ప్రభుత్వము చేసినదని వారు, formal గా ratify చేయలేదని వీరు చెప్పినప్పుడు చట్టసమ్మతముగా చెల్లుబడి అవుతుందా వారి వాదం అని ఇండియా ప్రభుత్వం చెప్పవలసిన అవసరము లేదా అని అడుగుతున్నాను అయితే ఇవ్వాళ వ్యవహారం ఈ స్థితికి రావడానికి మైసూరు అనుకొన్నప్పటికీ, మహారాష్ట్రం అనుకొన్నప్పటికీ దీనంతటికీ మన ఇండియా ప్రభుత్వం యొక్క ఔదాసీన్యమే కారణము. ఇండియా ప్రభుత్వము తమ దృష్టిని మార్చుకుని సరియైన దృక్పథాన్ని అవలంబించాలి. 1951 వ సంవత్సరపు ఒప్పందానికి భంగంలేని రీతిగా reorganization దృష్ట్యాఅవసరమైన సర్దుబాటులు మనమూ వారూ చేసుకునేరీతిగా చేయించడానికి మాత్రమే ఇండియా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. ఆర్బిట్రేషనుకు గాని, ట్రిబ్యునలుకు గాని మరి ఏలాంటి వ్యవహారానికి గాని ఏ విధముగాను ఆంధ్రప్రదేశ ప్రభుత్వము అంగీకరించద నేది

వారు ప్రవేశపెట్టిన తీర్మానములో స్పష్టంగానే ఉన్నప్పటికి ఆ తీర్మానాన్ని మేమందరమూ హృదయపూర్వకంగా బలపరుస్తున్నామని మనవిచేస్తూ శెలవు తీసుకుంటున్నాను

*శ్రీ బసవమానయ్య (అంధోల్) అధ్యక్షా, ఈ నదీజలాలను గూర్చి 2, 3 రోజులుగా జరుగుతున్న చర్చలను చూస్తే అస్సాములోని భాషా వివాదము, నాగాప్రాంతము, మహారాష్ట్రలకంటె తక్కువగాదని అనిపిస్తోంది. 1951లో జరిగిన ఒప్పందమువిషయములో గౌరవమంత్రిగారు, సుందరయ్యగారు మిగిలినవారందరు చెప్పిన భావాలతో ఏకీభవిస్తున్నాను. ఉద్దేశము చాల బాగా వుంది 1951 ఒప్పందం ప్రకారం మహారాష్ట్రకు 150 శతకోటి ఘనపుటడుగులు కేటాయింపు జరిగింది. కాని 136 శతకోటి ఘ.అ వినియోగం జరిగింది. ఇప్పుడు వారు demand చేసేది 588 శతకోటి ఘ అ. అదేతీరు మైసూరు 242 శతకోటి ఘ అ లకు బదులు 445 శతకోటి ఘ. అ ల జలాన్ని అడగడం జరుగుతోంది. మహారాష్ట్రవారికి electricity ని తయారుచేసి పరిశ్రమలకు వినియోగించాలనే ఉద్దేశమువుంది. మన ఆంధ్ర ప్రాంతములో నాగార్జునసాగర్ శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులకు నీరు కావాలనే వుద్దేశము. వుద్దేశాలు చాల బాగావున్నాయి కాని స్వల్పములో తగాదాలు వస్తున్నాయి. ఈమూడు ప్రాజెక్టులు తెలంగాణాకు కూడ చాల అవసరం పంజాబులో వ్యవసాయం 50 ప్రతిశతి వుందని, తెలంగాణాలో 2 ప్రతిశతి వుందని చెన్నారెడ్డిగారు చెప్పారు. మనము ఎంతముందుకు రావలసివుందో చూడండి. దేశానికి అవసరమైన ధాన్యాలు ఆంధ్రప్రాంతమునుంచి వస్తాయని కేంద్రమంత్రులు చెపుతూ వుంటారు 670 శతకోటి ఘనపుటడుగులు బొంబాయివారు, 1250 శతకోటి ఘనపుటడుగులు మైసూరువారు అడగడం అనే వితండవాదన చూస్తే ఆశ్చర్యమేస్తుంది అసలు కృష్ణానదిలో 1750 శతకోటి ఘనపుటడుగులు నీరు వుంటే దానికన్న వారు ఎక్కువ అడుగుతున్నారు ఆకాలములో నవాబ్ జైన్ యార్ జంగ్ ఇక్కడ ముఖ్యమంత్రిగా వున్నారు. ఆంధ్రప్రాంతములో పెద్ద ఫ్యాక్టరీలు లేవని మనము ఉపన్యాసములలో వింటూవుంటాము. దీనికి లోటు కేంద్రప్రభుత్వములో మన ప్రాతినిధ్యము వహించే మంత్రులు లేకపోవడమే. ఈ విషయములు అనేకసార్లు చెప్పబడ్డవి. నదీజలాల పంపిణీ విషయం గురించి కేంద్రప్రభుత్వానికి మన ప్రభుత్వము గట్టిగా చెప్పుతున్నది. ఈ విషయం కేంద్ర ప్రభుత్వం ఆలోచించవలసి వుంటుంది ఇద్దరుకూడ ఒక సంఘాన్ని పెట్టుకొని వారు చేసిన నిర్ణయానికి కట్టుబడి ఉండాలంటున్నారు. ఒకసారి 1951 లో నిర్ణయము తీసుకొన్న తరువాత ఆసమస్యను మరల ఆలోచించేధానికి వీలువుండదు.

మహారాష్ట్రవారు ఆ ఒడంబడిక మీద సంతకముచేసి ఒప్పుకొన్నట్లువుంది వారు ఎప్పుడూ ఒప్పుకోమని అనలేదు. అయితే మైసూరువారు ధృవపరచలేదని చెప్తున్నారు 1951 తరువాత 9 సంవత్సరాలు పూరుకొని ఈరోజున ధృవపరచలేదని అంటే అర్థమేమిటి ? అనుమానాలుండి అందులో ఏవయినా నిర్ణయము కాకపోతే ఏవైన కమిటీలనువేసి నిర్ణయించడమనేది వుంటుంది రీజినల్ కమిటీ వారు దీన్ని క్షుణ్ణంగా చర్చించి బలపరిచారు. అసలు ఈ నదీ జలాలు national property. దేశము యొక్క సంపత్తు, ఏవిధంగా వ్యక్తి సంపత్తు గ్రామ సంపత్తు, ప్రాంతము సంపత్తు వుందో అలాగే తరువాత దేశ సంపత్తు వుంటుంది. మనము ఈనాడు international peace కొరకు ఆలోచిస్తున్నాము ప్రపంచ శాంతిని సాధించాలనుకొన్నప్పుడు దీనిని ఏవిధముగా ఆలోచించాల్సి వుంటుంది మన గౌరవ మంత్రిగారు దీన్ని ఆంధ్రప్రదేశం సహించదు అని చెప్పారు. ఒక చిన్న విషయానికి ఇంత గట్టి శబ్దము ప్రయోగించడమేనా? 1746 లో శివాజీ భారతదేశ ఐక్యతకోసం చక్రవర్తి రాజ్యము స్థాపించాలనుకొన్నప్పుడు ఎటువంటి విభేదాలు వచ్చినవో మన మందరం చదువుకొని వుంటాము. ఆంధ్రజాతి అనే శబ్దం కూడ వారు ప్రయోగించారు. ఆంధ్ర ప్రజలు, ఆంధ్ర జాతి, ఆంధ్ర దేశము అని వాడారు. ఆంధ్రరాష్ట్రము అయిన తరువాత నేటి వరకు ప్రభుత్వములో వున్న record ను ఎత్తిచూస్తే ఎక్కడా కూడా ఆంధ్ర జాతి, ఆంధ్ర దేశము అని వాడబడలేదు. ఇది వివాదగ్రస్త విషయము. మన ఐక్యతను గట్టిగా కాపాడుకోవాలి. మొన్నటివరకు ప్రత్యేక రాష్ట్రాన్ని సంపాదించుకోలేని మహారాష్ట్రం అని వాడారు. అయితే మనము ఎవరము? భారతదేశము మన nation అని ఒప్పుకొన్న తరువాత అధ్యక్షా, మహారాష్ట్రులు ఆంధ్రులు ఏమిటి ? వీరత్వం అందరిలో వుంది. inter-case marriages ను మన ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. మరల ఈనాడు జాతి, కులం, మతం, దేశం అనే భిన్న విషయాలు రెచ్చగొట్టడం బాగుండదు ఈ సమస్యలను పరిష్కారం చేయడానికి ప్రాణాలయినా ఆహుతి చేయవచ్చు కాని అటువంటి మతవిద్వేషమైన విషయాలను ఎప్పుడూ సహించకూడదు. మనము అంతా ఒక కుటుంబం. మనది ఒక దేశము అనుకొన్న తరువాత అటువంటివి వుండకూడదు. సంజీవరెడ్డిగారు ఆంధ్రులయినప్పటికి, ఆలిండియా కాంగ్రెసు అధ్యక్షులై వుండి, ఏదో ఒక arbitration కు చెయ్యి ఊపినట్లుగా పత్రికలలో చూస్తున్నాము. అది స్థానబలమండి. అక్కడున్న వాతావరణము ఏదో చేసేస్తుంది. High Command వారు press చేసేస్తే మన మంత్రిగారు ఏమంటారో ఏ స్టేటుమెంటులు ఇస్తారో ఏమో ! కాబట్టి గట్టిగా నిలబడాలని కోరుతున్నాను. ఇప్పుడు Provincialism ను దూరము చేయాలని

అంటున్నాము భాషా కక్షలను దూరము చేయాలని అంటున్నాము. ఒకే nation కావాలనే ఈ సమయములో జాగ్రత్తగా ఆలోచించవలసియున్నది. మహారాష్ట్రవారు power ను ఎక్కువ చేయాలని అనుకొంటున్నారు. మంచిదే అదే విధముగా ఇక్కడ ప్రాజెక్టులు కట్టి సస్యశ్యామలం చేయాలని మనము ఆలోచిస్తున్నాము. బ్రిటిష్‌వారి కాలములో బెంగాలులో కరువువస్తే అప్పుడు ఇతర రాష్ట్రాలలో ధాన్యాలున్నా పంపకపోవడము వల్ల వేలాది జనము చని పోయారు, ఇప్పుడల్లాకాదు. మన ప్రాంతములో అవసరమయితే పంజాబు నుంచి గోధుమలు తెచ్చుకొంటున్నాము. ఇది సౌభ్రాతృత్వము. శ్రీమాన్ చెన్నారెడ్డిగారు కాంగో గురించి చెప్పారు. అలాగే మనమంతా ఒక చిన్న విషయానికి తగవులాడుకోకూడదు దేశ ఐక్యాన్ని కాపాడుకోవాలి మహా రాష్ట్రలో వుండబడే కమ్యూనిష్టుపార్టీ వారి అభిప్రాయమేమిటి? మైసూరులో వుండబడే కమ్యూనిష్టు పార్టీ వారి అభిప్రాయమేమిటి ? సుందరయ్యగారు బ్రహ్మాండముగా 2 గంటలసేపు ఉపన్యాసం ఇచ్చారు. ఈ విషయమేదైనా చెప్పారా అని అడుగుతున్నాను

దీర్ఘంగా ఆలోచిస్తే వెనుకచారిని వారు బొంబాయి ప్రభుత్వాన్ని support చేస్తారు. మైసూరులోవున్న కమ్యూనిస్టు పార్టీయొక్క అభిప్రాయం కూడా ఇంచుమించు అదేవిధంగా వుంది. మనదృష్టిలో మనకు ఇరిగేషన్ ఎక్కువ కావాలి. మనదేశంలోని భూములు సశ్యశ్యామలం కావాలి Power ఎక్కువ చేసుకొని దానివల్ల లాభపడాలి. ప్రతి రాష్ట్రంవారు తమప్రాంతం అభివృద్ధికావాలని కోరుతున్నారు అభివృద్ధిగురించి ప్రతిప్రాంతము ప్రయత్నించటం చాలామంచిది భాషారాష్ట్రాలు కావాలని మనమంతా ఒప్పుకొన్నాము. అస్సాంలో జరిగిన విషయాల తరువాత కేంద్రప్రభుత్వం నాగారాష్ట్రాన్ని అలాగే బొంబాయిని ఏర్పాటు చేయడానికి ఒప్పుకొన్నారు. వాటిని కేవలం ఉపన్యాసాలు ఇచ్చి ఆప్రభుత్వాలు వ్రాయగానే కేంద్రప్రభుత్వం ఒప్పుకోలేదు. భయపెట్టి గర్జించి కదిలిస్తేనే వారు ఒప్పుకొన్నారు. ప్రతివిషయాన్ని గురించి చెప్పినంతమాత్రాన, వ్రాసినంతమాత్రాన ఆర్థిక మొదలైన ఇబ్బందులదృష్ట్యా ఇప్పుడప్పుడే ఒప్పుకోవటం అనేది జరగదు. విషయాన్ని గట్టిగాచెప్పి ప్రొటెస్టు చేసి, కేంద్రానికి తీర్మానాలు పంపించి కాన్స్టిట్యూషన్‌కు లోబడి పౌరనీతికి లోబడి, పౌరహక్కులు కాపాడటానికి మనం గట్టిప్రయత్నాలు చేయాలి. మనంచేసిన ఈ తీర్మానాన్ని కేంద్రప్రభుత్వం గట్టిగా పరిశీలించి బొంబాయి వల్ల ఆంధ్రదేశానికి నష్టంరాకుండా చేయాలని మీద్వారా నేను కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఇంతటితో ముగిస్తున్నాను.

*శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి (పాలకొల్లు-జనరల్). అధ్యక్షా! అసెంబ్లీలో మన P. W. D. మంత్రిగారైన సత్యనారాయణరాజుగారు ప్రవేశపెట్టిన కృష్ణా గోదావరి జలాల పంపిణీకి సంబంధించిన తీర్మానాన్ని బలపరుస్తూ కొన్ని విషయాలను మనవి చేయదలచుకున్నాను

1951 సంవత్సరంలో ప్లానింగ్ కమిషన్ ఆధిపత్యంక్రింద మనం, మహారాష్ట్రంవారు, మైసూరువారు కలసి ఒక ఒప్పందానికి వచ్చాము అప్పుడు మైసూరువారు ఏమీ మాట్లాడకుండా వున్నారు కాబట్టి ఇప్పుడు ఏమీ సంబంధం లేదు అంటున్నారు. అప్పుడు వారు ఏమీ అభ్యంతరం పెట్టలేదు దరిమిలా అప్పుడప్పుడు ఈ సహాయం కావాలి ఆ సహాయం కావాలి అని కోరుతున్నారు. ఆనాడు వారు ఆ ఒప్పందాన్ని అంగీకరించకపోతే ఈనాడు సహాయం ఎందుకు కోరుతున్నారనే విషయం మనం ఆలోచించాలి మహారాష్ట్రులు మేము విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేయాలి. మాకు కోయినా డామ్‌వల్ల 123 శతకోటి ఘనపుటడుగుల నీరువస్తుంది. అని కోరటం అన్యాయం, మారాష్ట్రంనుండి నది వెళ్ళింది కనుక మేమూ నీరు వాడుకోవాలని వారు అంటున్నారు. మనం దానికి ఒప్పుకొన్నాము. కాని దానిని ఏవిధంగా వాడుకోవాలి మనిషికి దాహంవేస్తూ వుంటుంది. ప్రాణాలు పోవటానికి సిద్ధంగా వున్నప్పుడు అతనికి నీరు ఇవ్వాలా లేక మరోవిధంగా ఉపయోగించాలా? అదే విధంగా నీటిని ముఖ్యంగా ఆహారధాన్యాల ఉత్పత్తికి ఉపయోగించటం అవసరం. ప్రపంచంలో ఏరాజ్యముకూడ ఆహారధాన్యాల ఉత్పత్తిలేకుండ అభివృద్ధి చెందజాలదు.అన్ని రాష్ట్రాలు ఆహారధాన్యాలను అధికంగా ఉత్పత్తి చేయటానికి ప్రయత్నిస్తున్నాయి. తమప్రాంతంలో కాచ్‌మెంట్ ఏరియా ఎక్కువవున్నదని, అందుచేత విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేయటానికి అరేబియాసముద్రంలో నీటిని పోస్తామనటం విచారకరమైనవిషయం, అన్యాయమైన విషయం. ఎన్నో కోట్లరూపాయలు ఖర్చుచేసి మనం ఇతర దేశాలనుండి ఆహారధాన్యాలను దిగుమతి చేసుకొంటున్నాము. అటువంటిదానిని అరికట్టకుండా ఇక్కడ ఉత్పత్తిచేయకుండా నీటిని సముద్రంలో పోస్తామనటం అన్యాయం. మనం నదికి చివరిభాగంలో వుండటంవల్ల సమమైననేల ఇక్కడవుంది. పంటలు పండటానికి ఇక్కడ అవకాశంవుంది. ఆనాడు కాటన్‌దొర మన నదిపై ఆనకట్ట నిర్మించటంవల్ల మనకు కొంత ఉపయోగంకల్గింది. ఈనాడు పోచంపాడువద్ద, రామపాదసాగర్ కావాలని కోరాము. నీరు అక్కరలేదని మనం రామపాదసాగర్‌ను వదులుకోలేదు. ఖర్చు ఎక్కువ అవుతుంది కాబట్టి వీలులేదని అప్పుడువున్న గవర్నమెంటు అనటంవల్ల వదులుకొన్నాము. రామపాదసాగర్‌ను వదులుకొన్నా

మంటే నీటిమీద హక్కు వదులుకొన్నామని అర్థంకాదు. ఈనాడు మన ప్రభుత్వం పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులు రావాలని చెప్పటంవల్ల మహా రాష్ట్రీలు, మైసూరువారు దానికి అభ్యంతరం చెప్పటానికి దానికి సాకుగా తమకు కూడ నీరు కావాలని అంటున్నారు. మైసూరువారు మా దేశంలో ఎక్కువ వైశాల్యం ఆక్రమించింది దానిప్రకారం మాకు నీరు సప్లయి చేయాలని అంటున్నారు. వర్షపాతం, నదీజలాలు ఎక్కడ ప్రవహిస్తాయో, ఈ రెండూ ఎక్కడ సమ్మేళనంగా వుంటాయో అక్కడ వ్యవసాయం అభివృద్ధి అవుతుంది కాని కేవలం నదీజలాలు వున్నంతమాత్రాన అభివృద్ధి కాదు వర్షపాతం కూడా కావాలి మైసూరులో వర్షపాతం లేనిచోట్లకూడా లెక్కవేసి 'ఇంత ఏరియాలోవుంది కాబట్టి మాకింత నీరు కావాలి' అని కోరటం చాల అన్యాయం. వర్షపాతం, నదీజలాలు ఈ రెండు ఆంధ్రదేశంలో సమృద్ధిగా వున్నాయి. పోచంపాడు, శ్రీశైలం, శబరిమీద ఒక dam కట్టాలని మేము చెప్పాము. శబరిపై ఒక dam కడితే ఉభయగోదావరిజిల్లాలకు చాల ఉపయోగంగా వుంటుంది. 7, 8 కోట్లకంటె ఎక్కువ ఖర్చుకాదు. ప్రారంభించిన మరు సంవత్సరానికి ఆదాయం రావటానికి అవకాశం వుంది. అప్పుడు ఉభయగోదావరి జిల్లాలలో 12 లక్షల ఎకరాలు రెండవపంట పండటానికి అవకాశము వుంటుంది. ఆ విషయం అనేకసార్లు చెప్పాము పోచంపాడు వస్తుందని, శ్రీశైలం వస్తుందని, గోదావరి ఆనకట్టకు షట్టర్స్ వస్తున్నాయని ఆనందిస్తున్నాను. ఇటువంటి సమయంలో ఇలాంటి అభ్యంతరాలు తీసుకురావటము అక్రమం. కేంద్ర ప్రభుత్వం మొదటినుండి ఆంధ్రను తక్కువ వృష్టితో చూస్తున్నది. దానికి కారణం ఏమిటో తెలియదు. రాష్ట్రం ఏర్పడినప్పుడు మన రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలను విడదీసి మైసూరుకు, ఒరిస్సాకు ఇచ్చారు. ఆ అన్యాయాన్ని తీసుకొనే 'వారు మెత్తగావున్నారు అన్యాయం జరిగినా వూరుకొన్నారు. కనుక మళ్ళీ ఇప్పుడు దెబ్బలాడుదాము. మనకు కేంద్రము అండగా వుంటుంది' అని వారు అనుకొంటున్నారు దేశంలోవున్న రాష్ట్రాలన్నిటిని కేంద్రం సమదృష్టితో చూడాలి. అలా చూడకపోతే అలజడి రావటానికి అవకాశం వుంటుంది. ఎప్పుడో మనం ఎన్నితీర్మానాలు చేసినా భాషాప్రయుక్తరాష్ట్రాలు ఏర్పడకపోవటంవల్ల అనేకనష్టాలు కల్గాయి చివరకు పొట్టి శ్రీరాములుగారి త్యాగంవల్ల మనకు రాష్ట్రంవచ్చింది మనబట్టే మహారాష్ట్రీలకు రాష్ట్రం వచ్చింది. గుజరాత్ రాష్ట్రం ఏర్పడింది. మనం పెద్దపెద్ద త్యాగాలు చేయటానికి వెనుకంజవేస్తాం అనుకోరాదు. ఈ విషయంలో వేను చెన్నారెడ్డిగారు చెప్పినదానితో ఏకీభవిస్తున్నాను. మనం ఏ విషయంలో కాని రాష్ట్రాభివృద్ధి విషయంలోకాని వెనుకబడి వుండటం లేదు.

అప్పుడు మనకు స్వరాజ్యం కొరకు కూడా మన ఆంధ్రరాష్ట్రమే ఎక్కువగా త్యాగం చేసింది. ఈనాడు నదీజలాల పంపకం విషయంలో వాటిని ఉపయోగ పరచుకోవడంకోసం కూడా ఎటువంటి అభ్యంతరం ఎవరు చెప్పినప్పటికి అవసరమైతే త్యాగం చేయడానికికూటా సిద్ధంగానే ఉంది. అయితే యిది మాత్రం arbitration కు వెళ్ళడానికి ఎంతమాత్రం అవకాశం లేదు. ఆ మధ్యన పేపర్లో వచ్చిందని మనమిత్రులు చాలామంది చెప్పారు అదేమిటంటే All India Congress Committee, President అయిన శ్రీ సంజీవరెడ్డిగారు దీనిని మధ్యవర్తిత్వానికి పెడితే బాగుంటుందని అన్నారని నిజంగా ఆయన అలా అన్నారంటే నేనంగీకరించను. కాని నిజంగా ఆయన అలా అని ఉంటే మాత్రం తప్పకుండా దానిని వారు సవరించుకోవాలని కోరుతున్నాను. పోచంపాడు ప్రాజెక్టు ఉందంటే దానిని కట్టినందువల్ల మన ఆంధ్రదేశం మొత్తములో తెలంగాణా area కే చాల లాభిస్తుంది. నిజంగా దానివల్ల మా ప్రాంతాలకు ఏమీనీరు రాదు. వచ్చినప్పటికీ, రాకపోయినప్పటికి మన ఆంధ్ర రాష్ట్రం అంతా ఒకటే. వారియొక్క interest మనయొక్క interest అని మనం అందరము చూసుకొనవలసిన అవసరం చాలా ఉంది. అదికూడా రాష్ట్రములో ఒక భాగం కనుక అందువల్ల దేశం ఎక్కువ అభివృద్ధిలోకి రావడానికి అవకాశం ఉంది కనుక మనం ఈ విషయంలో గట్టిగా ప్రయత్నించవలసి ఉంది. అందువలన ఇటువంటి పరిస్థితులలో (శ్రీ) సంజీవరెడ్డిగారు ఆ విధంగా statement ను, నిజంగా ఇచ్చిఉంటే వారు దీనిని సవరించుకుంటారని నేను నమ్ముతున్నాను. తరువాత ఇంకొక విషయమేమిటంటే ఈప్రపంచంయొక్క పరిస్థితి ఏమిటంటే నీరు మెరకనుంచి పల్లానికివస్తుందికాని. పల్లాన్నుంచి మెరక్కువెళ్ళదు. అటువంటిపరిస్థితులలో మహారాష్ట్రులు ఈనీటిని పల్లంనుంచి పైకి తీసుకువెడతామంటున్నారు. అంటే క్రిందికి పారుతున్ననీటిని మెరకకు ఎక్కించి విద్యుచ్ఛక్తిని ఉత్పన్నం చేస్తామంటున్నారు. ఇది చాలా అసమంజసమైనటువంటి విషయం. దీనిని ప్రపంచం హర్షించదు. మనకు మధ్యవర్తిత్వం అక్కరలేదు. ఇంకొకటి కూడా అక్కరలేదు. ఒకసారి ఒప్పందం చేసుకొన్నటువంటి వ్యవహారములు పాటించాలి. ప్రపంచంలో ఉన్నటువంటి దేశాలు ఒక దేశానికి ఇంకొక దేశానికి మధ్యను అనేక agreements చేసుకోబడుతున్నాయి. ఒప్పందా లవుతున్నాయి. ఆ ఒప్పందాలను ఆయా దేశాలవారు పాటించడంలేదా ? ఆ విధంగానే రాష్ట్రాలకు మధ్య అయినటువంటి ఒప్పందాలను పాటించవలసిన బాధ్యత రాష్ట్రప్రభుత్వాలమీద ఉంది. ఆ విధముగా వాటిని పాటించేటట్లు చేయవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వంమీద కూడా ఉన్నది. అందుచేత కేంద్రప్రభుత్వం వారు ఈ విషయంలో వెంటనే తగాదాలు లేకుండా 1951 agreement న్యాయమైనదని,

దానికి వెనుకకు వెళ్ళమని చెప్పి ఒక statement ఇవ్వడం చాలా అవసరం. లేకపోతే చాలా గందరగోళాలు రావడానికి అవకాశం ఉంటుంది ఒకచోట ఒక విషయంలో leakage ఇస్తే ఇంకొకచోట ఇంకొక విషయంలో ఇవ్వవలసి వచ్చి ఆ విధంగానే దేశంలో కల్లోలాలు రావడానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది ఇట్టి అవకాశాలు లేకుండా కేంద్ర గవర్నమెంటువారు మన తీర్మానాన్ని అంగీకరించుచూ వెంటనే ఒక statement ను ఇవ్వాలని కోరుతూ ఇంతటితో సెలవుతీసుకొంటున్నాను

*శ్రీ జి లచ్చన్న (సోంపేట): అధ్యక్షా, ఈనాడు మనం ఈ చర్చలు రాష్ట్రస్థాయిలో పొరుగు రాష్ట్రాలయొక్క అభ్యంతరాలగురించి చర్చించుకోవలసినపరిస్థితి రావడం, నిజంగా ఇది చాలాశోచనీయం. ఇపుడు ఈ తగాయిదా మైసూరురాష్ట్రం పెట్టిందా, బొంబాయిరాష్ట్రం పెట్టిందా? అని అనుకొనే దానికంటె ఇది ఢిల్లీప్రభుత్వం పెట్టిందని చెప్పవలసివస్తుంది ఇది ఢిల్లీప్రభుత్వం కావాలని చేస్తున్నటువంటి, కల్పించినటువంటి ఆందోళనక్రింద మనం పరిగణించవలసి ఉంది ఇరుగుపొరుగు రాష్ట్రాలవారు వారికి కావలసినటువంటి అవసరాలను గురించి ఏదైనా అవకాశముంటే అడగడమనేది, అపుడు ఆయారాష్ట్రాలయొక్క, ఆయా ప్రాంతాలయొక్క, ప్రజలయొక్క అభిమానమును సంపాదించడానికి రాజకీయంగాగాని, మరొక అవసరంగా గాని ఉద్దేశించి ఈనాడు ఉన్నటువంటి ఆధునిక, ప్రజాస్వామిక పద్ధతులలో, ప్రస్తుతం అధికారంలో ఉన్నటువంటి ఈ కాంగ్రెసు ప్రభుత్వాలు ఏరాష్ట్రంలో ఉన్నప్పటికి, కేంద్రంలో ఉన్నప్పటికి తమతమ ప్రాంతంలోని ప్రజలను ఏదో విధముగా మెప్పించి ఒప్పించుకొని తమ వైపుకు తిప్పుకొనడానికి చేస్తున్నటువంటి అలజడి, ఆందోళనలు ఇవి. ఇట్లాంటివివస్తూండడం మనము చూస్తున్నాము అయితే ఈ agreements అనే వాటి కేమైనా sanctity ఉన్నదా అని

అధ్యక్షా ! ఈనాడు ఈ విషయాలన్నిటిపైనా శ్రీ సుందరయ్యగారు మూడున్నర గంటలసేపు మాట్లాడారు. రాజగోపాలనాయుడుగారుకూడా ఈ వివరాలనుగురించి మాట్లాడి ఉన్నారు. ఇంకా అనేకమంది పెద్దలు ఈ వివరాలలోకి వెళ్ళి యున్నారు. అయినా ప్రభుత్వం సభ్యులందరికి అందజేసినటువంటి note లో చాలా వివరాలున్నాయి. ఈ వివరాలను ఈనాడు శాసనసభలో చర్చించడానికి ముందే మన ఆంధ్రప్రభుత్వం తరపున మన Irrigation మంత్రిగారు పత్రికాప్రకటనద్వారా ప్రకటించారు. వివరాలవల్ల, arguments వల్ల ఈ సమస్య పరిష్కారం అవుతుందా ? అని నా ప్రశ్న. ఇది ఇదివరలో arguments మీద వచ్చిన సమస్యకాదని నా విశ్వాసం: అందువల్ల ఇది arguments వల్ల పరి

ప్కారము కాదు. ఢిల్లీ ప్రభుత్వం కావాలని ఈ తగాదాను రెచ్చకొట్టడానికి మూకీభావం వహిస్తున్నట్లుగా స్పష్టంగా కనపడుతున్నది బొంబాయి, మైసూరు, రాష్ట్రప్రభుతాలు, మేము 1951 agreement లో ఉన్నటువంటి దానిని confirm చేయలేదంటున్నారు. పదేళ్ళ తరువాత confirm చేయలేదనేమాట వారివారి యొక్క రాజకీయ, తదితర అవసరాలకు ఆయా రాష్ట్రప్రభుత్వాలకు వాళ్ళ వాళ్ళు చెప్పుకొన్నా ఢిల్లీప్రభుత్వం "ఇదేమిటి మీరు ఇట్లా అనకూడ" దని చెప్పకుండా ఆంధ్రప్రభుత్వానికి, "రండి, సమాధానం ఇవ్వండి" అని చెప్పవలసిన అగత్యం ఎందుకు వచ్చింది? అందుచేత ఇది ఢిల్లీప్రభుత్వం, కేంద్ర Irrigation, Power and Water Supply Department ద్వారా, ఆడిస్తున్నటువంటి నాటకం తప్ప యదార్థమైన విషయం కాదు. దీనిని పరిశీలిస్తే దీని బాధ్యత అంతా ఢిల్లీ ప్రభుత్వము మీదనే ఉందని నా మనవి. ఇప్పుడు అధికారులు, రాష్ట్రప్రభుత్వాలు కేంద్రప్రభుత్వం యొక్క అజ్మాయిషీ క్రింద ఉన్నవి. అందుచేత రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వంమీద ఏదైన మాట అంటే బాగుండదేమో అన్న ధోరణిలో అయితే వా రంగీకరించరు కాని, ఈ తీర్మానములో ఒక సవరణను ప్రతిపాదించవలసిన అవసర మున్నది "ఇటువంటి పరిస్థితి వచ్చినప్పటికీ ఢిల్లీ ప్రభుత్వం తటస్థంగా, మూకీభావంగా ఊరుకొని వ్యవహారం చేయడంపట్ల యీ సభవారు తమ అసమ్మతిని ప్రకటిస్తున్నా" రనేమాటలను మనము యీ తీర్మానానికి చేర్చగలిగితే ఇది చాల సమయోచితంగా ఉంటుందని, అత్యవసరమని నా మనవి. Agreements లో sanctity లేనపుడు ఉదాహారణకు ఈనాడే కాని, ఈ ఎగ్రిమెంటుకే కాని పవిత్రమైనటువంటి స్థిరత్వం లేనందువల్లనే ఇపుడు మైసూరుప్రభుత్వం confirm చేయలే దంటున్నారు. ఇపుడున్నటువంటి మంత్రివర్గం వారు చేసిన నిర్ణయం తప్పు అని రేపు ప్రొద్దున, మైసూరులో మరొక శాసనసభ వచ్చినపుడు, మరొక మంత్రివర్గం వచ్చినపుడు, ఆ మంత్రివర్గం చెప్పదని అనుకొనేదానికి అవకాశం ఉండదు. ఆ చెప్పే అవకాశము శాసనరీత్యా, చట్టరీత్యా కల్పించడమే అవుతుంది. అంతేకాదు. ఈనాడు ఇక్కడ అనేకమంది గౌరవసభ్యులు ప్రకటించి ఉన్నారు. ఏమని అంటే, ఆంధ్రరాష్ట్ర నిర్మాణసందర్భంలో ఆంధ్రరాష్ట్ర సరిహద్దులపట్ల కేంద్రప్రభుత్వం ఉద్దేశించి చేసిన అన్యాయాలవలన అప్పటిలో ఉన్నటువంటి మన మంత్రివర్గం మగీ ఖచ్చితంగా, నిర్భయంగా మరీ సాహసంతో వ్యవహారం చేసినందున ఆంధ్రసరిహద్దులను రక్షించుకోలేనటువంటి దౌర్భాగ్యస్థితిలో నున్నది అని; ఆంధ్ర ప్రజానీకంలో ఏకాభిప్రాయం ఉన్నది. అందులో ఎవరికీ భేదాభిప్రాయము లేదు. ఈ శాసనసభ యీ సరిహద్దుల నిర్ణయాలు ఇదివరకు వీటిని చేసినటువంటి మెజారిటీ పార్టీవారి యొక్క

అలసత్వమువలన జరిగినటువంటి నిర్ణయాలు వాటికి మేము బద్ధులము కామని 1962 లో వచ్చిన శాసనసభ చెప్తే కేంద్ర ప్రభుత్వం ఏమైనా సమాధానం చెప్పగలదా అని నే నడుగుతున్నాను. దానికి సమాధానం చెప్పేదానికేమైనా ఆస్కారం ఉంటుందా ? నైతికంగా కాని, చట్టరీత్యా కాని ఏవిధంగా అధికారం ఉంటుంది? ఇటువంటి సమస్యలలో ఇది చాలా తీవ్ర పరిణామాలకు దారితీసే సమస్యయై యున్నది ఇరుగు పొరుగు రాష్ట్రాలు వాదించుకోడానికి అవకాశం కల్పించడం కేంద్ర ప్రభుత్వానిదే చాలా తప్పు. ప్రాథమికంగా వారు చేస్తున్నటువంటి తప్పు ఇది ఎవరి అవసరాలకు వారు argue చెసుకోవచ్చు కాని ఈవిధంగా ఇప్పుడు మైసూరు, ఆంధ్ర ప్రజలయొక్క, ఆంధ్ర, మైసూరు ప్రజల యొక్క సౌకర్యములగురించి, ఆంధ్ర ప్రభుత్వం, ఆంధ్ర ప్రజలు ఆలోచించడం లేదని మైసూరు ప్రజలలో ఒక అపోహ, ఒక ఆవేదన కలిగించడానికి ఇంత వరకూ అవకాశం ఇవ్వడానికి కారణమై యున్నది. అసలు ఇందులో ఉన్న dispute ఏమిటి ? అసలు dispute లేదు, arbitration అంటున్నారు. అది చాలా పొరపాటు. తగాయిదా ఉంటే arbitration తగాయిదా లేనిదానికి arbitration ఎందుకు? తగాదా లేనిదే ఉన్నది అన్నట్లుగా చర్చలు జరిపించి సమావేశాలు జరిపించి తగాయిదా ఉన్నదంటున్నారు. మేము సమావేశం పెడుతున్నామని చెప్పి కేంద్ర ప్రభుత్వం పిలిస్తే ఆ ఆహ్వానాన్ని అంగీకరించ టమే తప్పు అంటాను నేను. ఆ సమావేశానికి వెళ్ళవలసిన అవసరమే లేదు ఈ విషయంలో ఏ తగాయిదా లేదు ఎక్కడైనా తగాయిదా ఉంటే చెప్పండి ఇందులో, ఈ తీర్మానంలో స్పష్టంగా వ్రాసే ఉన్నారు దీనికి పెడర్థాలు కల్పించవచ్చు ఈ తీర్మానంలో స్పష్టంగా ఈ సరిహద్దులయొక్క మార్పుల వల్ల ఏదైనా ఒక ప్రాంతం పూర్వం agreement చేసుకొనినప్పుడు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఉన్న ప్రాంతం మైసూరుకు వెళ్ళినా, అలాగే పూర్వం agreement కాలంలో ఉమ్మడి హైదరాబాదులోని ప్రాంతం బొంబాయి రాష్ట్రానికి వెళ్ళినా, మైసూరు రాష్ట్రానికి వెళ్ళినా ఆయా ప్రాంతాలకు సంబంధించి, దాని విస్తీర్ణాన్నిబట్టికాని, ఆయకట్టునుబట్టిగాని, జనాభానుబట్టి కాని వారికి వెళ్ళవలసినటువంటి నీటిపంపకంలో మార్పులు అంగీకరిస్తామని ఆంధ్రప్రభుత్వం పదేపదే చెప్తూనే ఉన్నది. ఆ విషయం ఈ తీర్మానంలో కూడా స్పష్టంచేయబడి ఉన్నది. దానిగురించి చర్చలు జరపాలి; ఇదివరకు చేసినటువంటి agreement సరియైన agreement కాదు కాబట్టి, నూతనంగా agreement చేసుకోవాలని బొంబాయి, మైసూరు రాష్ట్రాలు అడుగుతున్నాయి కాబట్టి చర్చించడానికి రమ్మని పిలవడంవల్ల, ఢిల్లీ ప్రభుత్వం ఈ తగాదాను అంగీక రిస్తున్న దన్నమాట. ఆ తప్పు అంతా ఢిల్లీ ప్రభుత్వానిదే. ఆనాటి కేంద్ర

Irrigation మంత్రిగా ఉన్నటువంటి గాడ్గిల్ వచ్చి, ఈ రాజీ ఈ settlement జరిపితే అదే ఢిల్లీ ప్రభుత్వం, ఒక్క గాడ్గిల్ మారిపోతే మారిపోవచ్చు కాని, నెహ్రూగారి నాయకత్వం ఉండే ఉన్నది, అప్పుడున్నటువంటి పరిస్థితులలో మావారేదో తెలియకచేశారని మైసూరు ప్రభుత్వం అనుకున్నా, బొంబాయి రాష్ట్రప్రభుత్వం అనుకున్నా కేంద్రప్రభుత్వంలోని మనుషులు మారిపోలేదు నాయకత్వం మారిపోలేదు ఆ మనుషులు, ఆ పద్ధతులు యథావిధిగా సాగుతూనే వస్తున్నాయి.

వారందరూ యథాతథంగా ఉంటూవుండగానే, అసలు తగాదా ఉన్నదని వారు complaint పెడితే అని అనడం ఎందుకు! ఏమిటి తగాదావున్నది? ఇందులో మాకేమీ తగాదా కన్పడడంలేదు. వారిని వారు విచారించి సంజాయిషీ పరచి, సర్దుబాటు చేయడానికి బదులు, ఒకప్రక్క ఐక్య భారతదేశము ఐకమత్యంగా ఉండాలని, అన్ని రాష్ట్రప్రభుత్వాలు, కేంద్రప్రభుత్వము పరస్పర విశ్వాసాలతో సంఘటిత శక్తితో నిలువవలసినటువంటి అగత్యం యీనాడు ఏ రూపములో మరింత ఎక్కువగా ఉండాలని చెప్పుతున్న సందర్భములో, ఈ మైసూరుకు ఆంధ్రులకు, ఆంధ్రులకు మహారాష్ట్రకు ఒక విధమైనటువంటి విద్వేషాలు, అపోహాలు, భేదాభిప్రాయాలను రెచ్చగొట్టేదానికి, అవి మరి అభివృద్ధి పొందేదానికి ఈచర్చలు కొనసాగించడం చాలా పొరపాటు కాబట్టి ఇటువంటి చర్చలు జరగడానికి వీలులేదని కేంద్రప్రభుత్వాన్ని వెంటనే స్పష్టంగా కోరుతూనయినా ఈ తీర్మానంలో ఒక సవరణ చేర్చవలసిన అవసరం ఉన్నదని నేను మనవి చేస్తున్నాను. Dispute ఉన్నదని మైసూరు, బొంబాయి రాష్ట్రాల వారు చేస్తున్నటువంటి ఈ వాదన సమంజసమైనది కాదని, సమాధానం చెప్పి, dispute లేదని స్పష్టపరచవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వముది. ఇప్పుడు మైసూరు ప్రభుత్వానికిగాని, బొంబాయి ప్రభుత్వానికిగాని ఎన్ని యథార్థమైన, వాస్తవికమయిన, న్యాయమైన arguments చెప్పినప్పటికినీ, ప్రస్తుతం వారి అవసరాలనుబట్టి, రాజకీయంగా గాని, ఇతరత్రాగాని, వారికి ఉన్నటువంటి పరిస్థితులనుబట్టి "మేము మాయొక్క కేసును విడిచిపెట్టుకొంటాము" అనేమాట వారు చెప్పుతారని మనము ఆశిస్తే పొరబాటు పడుతున్నామని నా విశ్వాసం. వారు ఎప్పుడూ ఆ మాట చెప్పరు, చెప్పలేరుకూడా. వారు ఉన్న పరిస్థితులలో మరి ఎవరున్నా నరే, ఆ మాట చెప్పరనే నావ్యక్తిగత అభిప్రాయం. అందువలన నేను మనవిచేసేది, ఇపుడు ఉన్న ఈ తీర్మానం అందరు ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నటువంటిదే, ఇందులో ఎవరికి ఏమీ భేదాభిప్రాయాలు లేవు. ఒకవేళ భేదాభిప్రాయం ఉంటె, పత్రికాలోకానికి కనవడిన అభిప్రాయమే మంత్రిమండలిలో

ఉన్నదేమోనని అనిపిస్తున్నది. ప్రజలకు సంబంధించినంత వరకు, ఎక్కడా భేదాభిప్రాయము ఉన్నట్లు కన్పడడం లేదు, ఏమైన, ఆ మంత్రిమండలి పక్షమున ఒక తీర్మానం వచ్చింది ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా బలపరచడంలో మరి సభ్యులందరి యొక్క ఆవేదన తెలపడంలో వారి దృష్టికి ఒక విషయాన్ని తీసుకురావలసి యున్నది, ఏ పరిస్థితులలోనైనా సరే, ఏ సందర్భాలలోనైనా సరే ఈ విషయంలో మంత్రిమండలి గట్టిగా ఉండి, ఈ తీర్మానంలో పిసం ఎత్తైనా వెనుకకు పోకుండా దృఢంగా ఉండవలసిన బాధ్యత ఈనాడు ఉన్న మంత్రిమండలికి గాని, రేపు ప్రొద్దున ఏ మంత్రిమండలి వచ్చినాసరే దాని బాధ్యత అయి ఉన్నదనే విషయం గుర్తించే, గమనించే ప్రభుత్వము ఈ తీర్మానాన్ని శాసనసభకు తెచ్చిందని నేను ఆశిస్తున్నాను ఎటువంటి పరిస్థితులలోనైనాసరే, ఎటువంటి వొత్తిడి వచ్చినప్పటికైనాసరే ఈనాడు ప్రభుత్వము పెట్టిన ఏ తీర్మానాన్ని అయితే శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించి బలపరుస్తున్నదో, దానిని పిసమెత్తైనా మార్పురాకుండా, పొల్లులేకుండా, కామాలు, ఫుల్‌స్టాపులుకూడా మార్చకుండా దానిని అమలుపెట్టే దానికి కృషి చేయాలి అందుకే అనుకొంటాను, మన ప్రతిపక్ష నాయకులు సుందరయ్యగారు దీనికి ఒక సలహాసంఘం వేస్తే బాగుంటుందని అన్నట్లు నాకు జ్ఞాపకము; నేను కూడా ఆ విధంగానే అభిప్రాయపడుతున్నాను. ఏదైనా ఒక సందర్భంలో, ఈ తగాదాను రెచ్చగొట్టడానికి ఢిల్లీప్రభుత్వము గాని, ఆ ప్రభుత్వములో పెద్దమనిషి తరహాగా కనపడుతున్నవారు, వారితో వారిమాట అడి, వీరితో వీరిమాట అడి ఈ తతంగాన్ని కొనసాగించి, ఆఖరుకు వొత్తిడిచేసే సందర్భములో, పార్టీ క్రమశిక్షణకు లోబడి ఉండవలసిన అవసరం ఈ democracy లో ఉన్నది గనుక అటువంటి సందర్భంలోకూడా ఈ తీర్మానానికి ఏమైనా ముప్పు వాటిల్లకుండా ఏ విధమైన భంగంకలగకుండా, చూడవలసియున్నది ప్రస్తుతము ఇక్కడ రాష్ట్రస్థాయిలో అధికారములో ఉన్నటువంటివారు ఎంత పట్టుదలగా ఉన్నా, అక్కడ కేంద్రస్థాయిలో మళ్ళ అదేపార్టీ అధికారంలో ఉన్నది గనుకను, అక్కడ భిన్నాభిప్రాయాలు కన్పడుతున్నవి గనుకను ఈ విషయం గురించి arbitration వేసుకొంటె మంచిదేమోనని వారు చెప్పవచ్చు. ఆ విధంగా అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్న సంజీవరెడ్డిగారు చెప్పినట్లుగా ఒక వార్త ఉన్నది. దానికి contradiction లేదు కనుక అని ఉంటారేమో అని పిస్తుంది ప్రపంచానికి. అటువంటప్పుడు రేపుప్రొద్దున దీని పరిస్థితి మారిపోవచ్చు. కనుక ఏ సందర్భములలో కూడా ఈ తీర్మానంలో ఒక అక్షరంకూడా పొల్లు పోకుండా ఉండేట్లు చూస్తారని, ఆ విధంగా హామీ ఇస్తారని నేను ఆశిస్తున్నాను. అయితే అటువంటి హామీని ఇచ్చి, ఈ తీర్మానాన్ని అక్షరాలా అమలుపరచి

జాగ్రత్తగా కొనసాగించడానికి సుందరయ్యగారు చెప్పినటువంటి సలహాలను కూడా పాటించడం మంచిదని నా అభిప్రాయం. అన్నిపక్షాలకు, అన్ని గ్రూపులకు సంబంధించి ఒక సలహాసంఘం ఏర్పరచుకొని ఉన్నట్లయితే మంచిది. ఒక వేళ అదృష్టం కలిసివచ్చి కేంద్రప్రభుత్వానికి విజ్ఞానోదయం కలిగి ఇందులో తగాదాలేదు, dispute లేదు, చర్చలు అనవసరం అని ప్రకటనచేశారా సంతోషము కాని అటువంటి ప్రకటన చేయకుండా వారు ఇంకా దీనిని కొనసాగించే సందర్భంలో ఉన్నప్పుడు, మనకు ఒక సలహాసంఘము తప్పనిసరిగా అవసరమని స్వతంత్రపార్టీ పక్షముగా మేముకూడ అభిప్రాయపడుతున్నాము అందువల్ల ఆ కమిటీవేసే విషయం వారు మరొకసారి ఆలోచించడం మంచిదని నేను అభిప్రాయపడుతున్నాను. రెండవది arguments అంటె, మనం ఎంతచెప్పుకొన్నా, ఎవరికికావలసిన arguments వారికి ఉంటాయి. ఈ తగాదాగురించి ఇటు ఆంధ్ర కన్నడ సోదరులమధ్యగాని, అటు మహారాష్ట్ర ఆంధ్ర సోదరుల మధ్యగాని ఒకవిధమైన వైషమ్యాలకు, విద్వేషాలకు, ఈర్ష్యలకు తావు ఇచ్చేటటువంటి ఈ చర్యలను ఈనాటితో ముగింపుచేయాలని ఈ తీర్మానంలో చేర్పడానికి మరి అధికారపక్షం అంగీకరిస్తే చాలసంతోషము. అది లేనప్పుడుకూడా శాసనసభద్వారా నేను ఆ విధంగా కేంద్రప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. ఈ విధంగానే ఈ తగాదాను కొనసాగించినట్లయితే, ఆంధ్ర-మైసూరు, ఆంధ్ర-మహారాష్ట్రలమధ్య ఏవోతగాదాలు వస్తాయి అనుకొంటె అది పొరబాటు. కేంద్ర ప్రభుత్వము యొక్క ఉనికికే ముప్పువస్తుందని నేనుచెప్పుతున్నాను. దాని యొక్క నిలకడకు, నిజాయితీకి ఇది తీరనికళంకము దానియొక్క భవిష్యత్తుకు ఇది తీరనిముప్పు తెస్తుందని చెప్పుతున్నాను. ఇది కేంద్రప్రభుత్వము ప్రత్యేకంగా దృష్టిలోపెట్టుకొని ఈ తగాదా విషయాన్ని వదలిపెట్టాలి. Agreement ఒకటి చేసుకొన్నప్పుడు, దానికొక sanctity ఉండాలి. ఒత్తిడులవల్ల ఒకరి అవసరాలనుబట్టి రాజకీయ, తదితర కారణాలవల్ల ఆ agreement ను పునరాలోచన చేయాలి అని అనడం సబబుకాదు. ఆ విధంగా మీరు అనకూడదని చెప్పవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వానికి ఉన్నది. కేంద్ర ప్రభుత్వము ఆ బాధ్యతను నెరవేర్చవలసిన అవసరమున్నదని నేను మనవి చేస్తున్నాను. ఈ agreement లో ఏ మార్పులు వచ్చినా, 1962 తరువాత ఆంధ్రరాష్ట్ర సరిహద్దులలో మార్పు కూడా జరిపించడానికి అంగీకరించవలసినగతి కేంద్ర ప్రభుత్వానికి పడుతుందని, అది అంగీకరించకపోయినా అది జరిపించడానికి ఆంధ్రప్రజలు తయారయ్యే పరిస్థితులు కల్పించడానికి కారకులు అవుతారనిమాత్రం వారిని నేను హెచ్చరిస్తున్నాను. రాజకీయంగా తెస్తున్నటువంటి ఈ అలజడిని, ఈ ద్వేషాన్ని ఆపవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా మేము బలపరుస్తున్నాము.

*శ్రీ బి సత్యనారాయణరావు (మధిర) · అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన సమస్య. స్వరాజ్యం సంపాదించుకోడానికి భారతప్రజలు ఏ విధంగా కష్టాలను ఎదుర్కోవలసి వచ్చిందో, తదుపరి దానిని సద్వినియోగం చేసుకోవడం కూడా మనకు క్లిష్టసమస్యగా పరిణమిస్తున్నది రామరాజ్య స్థాపన జరుగుతుందని గాంధీగారు కలలు గన్నారు. అప్పుడు రామరాజ్యమంటె దశరథుడు మాట ఇచ్చినందుకు ఆయన రాజ్యాన్నికూడా తిరస్కరించి త్యాగముచేశాడు ఇప్పుడు రామరాజ్యం ఏ విధంగా ఉన్నదంటే, ఇచ్చినమాటనుకూడా తిరగదోడే స్థాపకులు సిద్ధమైనారు నిజంగా మనం ఏదైతే గౌరవాన్ని పొందవలెనో, దానికి పొరబాటు చేస్తున్నాము. ఆ మహారాష్ట్ర ప్రభుత్వం గాని, మైసూరు ప్రభుత్వం గాని ఒకనాడు హైదరాబాదులో ఒకే ప్రాంతములో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు వాళ్ళంతా. అందరం కూర్చొని ఇక్కడ తీర్మానాలు చేశాము. పొరుగు రాష్ట్రాలతో మనం గౌరవంగా అగ్రిమెంట్స్ చేసుకొన్నాము ఈ అగ్రిమెంట్స్ యొక్క పరిణామదశలో మనం సజీవంగా ప్రజలకు సేవచేయగలుగుతున్నాము అసలు ఈ అగ్రిమెంట్స్ లేవంటే, ఈ ప్రపంచంలో ఎక్కడా రాజ్యమే లేదు. నీరేకాదు. ఆకాశంమీద కూడ అగ్రిమెంట్స్ కావాలంటున్నారు. U-2 విమానము issue వచ్చినప్పుడు అమెరికా, రష్యాలు **atmosphere** లో కూడ తగినటువంటి భాగం ఎవరికి న్యాయంగా సంక్రమించవలెనో తేల్చుట అవసరమని అన్నారు ఈ స్థితిలో మన ప్రభుత్వాలు 1951 లో చేసుకొన్న అగ్రిమెంట్సును తిరగతోడాలని ప్రయత్నం చేస్తున్నారు అది సమంజసం కాదు అసలు కోయినావద్ద **diversion** కు మనం అంగీకరించడంతో, తదుపరి **industrialisation** పేరుతో **major diversion** చేసుకోవచ్చునని బహుశా వారు అనుకొని ఉంటారు అది పొరపాటు అనాడు **liberal** గా ఉండి మద్రాసు 2%, హైదరాబాదు గవర్నమెంటు 2%, ఇద్దరూ కలిసి 4% **spare** చేశారు. **Industrial development** కొరకు బొంబాయికి ఇచ్చారు. కాని భారత దేశంలో ఆహారకొరత ఉన్న యీ పరిస్థితులలో **further diversion** చేయుట తప్పు. ప్రజలకు ఆహారాన్ని అందచేయవలసిన బాధ్యత భారత ప్రభుత్వముమీద ఉన్నది. కాబట్టి **Koyana Diversion Scheme** పూర్తిగా ఆపివేయాలి, ఇదివరకు **agree** అయినదికాక యింకా **further** గా కావాలంటే దానికి ఒప్పుకొనేదిలేదు.

ఇప్పుడు మైసూరు ప్రభుత్వంలో ఉన్నవారుగాని, మహారాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నవారుగాని, ఒకనాడు యీ శాసనసభలో భాగస్వాములే. వారం

దరూ కలసి చేసుకొన్నదే 1951 agreement. అయితే మైసూరుప్రభుత్వం, 1944 లో అగ్రిమెంటు చేసుకొన్నట్లు 1951 లో అగ్రిమెంటుమీద సంతకం పెట్టలేదని అంటున్నారు కాని 1944 అగ్రిమెంటు దాదాపు 1951 అగ్రిమెంటులో incorporate చేయబడింది కాబట్టి ధర్మందృష్ట్యా, న్యాయందృష్ట్యా ప్రభుత్వాలు గతంలో చేసుకొన్న ఒడంబడికలను పాటించడం ప్రజాస్వామ్యానికి, ప్రజల శ్రేయస్సుకు, ఆర్థికాభివృద్ధికి, అన్నివిధాలా శ్రేయోదాయకంగా ఉంటుంది. ఎప్పుడో గతప్రభుత్వం చేసినది యీనాడు లేదంటే ఎవరు ఒప్పుకుంటారు ? ఈనాడున్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి యోగ్యుడు, అనుభవజ్ఞుడు బొంబాయి రాష్ట్ర విభజనసందర్భంలో గుజరాత్ వారితో బొంబాయి పట్టణం గురించిగాని, మిగతా సమస్యల పరిష్కారం గురించిగాని, లేక విదర్భ రాష్ట్రం కొరకు చేసిన ఆందోళన గురించిగాని, అన్ని సమస్యలు సమర్థనీయంగా ఎదుర్కొన్నారు. కాని యిప్పుడు ఎవరైనా గుజరాత్ వారు వచ్చి యిదివరకు చేసుకొన్న అగ్రిమెంటు రద్దుకావాలని, తిరిగి బొంబాయి పట్టణం కావాలని ఉద్యమం లేవదీస్తే సమంజసమా? వారు ఒప్పుకొంటారా? కేంద్ర ప్రభుత్వంవారు కల్పించుకొని తిరిగి మహారాష్ట్రం వారిని, గుజరాత్ వారిని కూర్చొనబెట్టి చర్చలు సాగిస్తారా? అది అసమంజస మైనటువంటిది. ఎన్నియో national and international agreements జరుగుతవి. బ్రిటిషువారి నుంచి మనం రాజ్యం స్వాధీనం చేసుకొన్నాము. ఇక్కడ బ్రిటిషు ప్రభుత్వం చేసిన commitments ఎన్నో ఉన్నవి. వారినుండి తీసుకొన్న రాజ్యానికి మనం సక్రమమైన వారసులం Major, minor irrigation projects కు సంబంధించి nation ముందు commit అయి ఉన్నాం. ప్రతిపార్టీ election manifesto ప్రకటించింది. అనేక వాగ్దానాలు చేశారు ప్రజలకు చేకూర్చ వలసిన సౌకర్యములకొరకు ప్రణాళికలు వేసుకొంటున్నాము ఇంతవరకు రెండు ప్రణాళికలు వేసుకొన్నాము. మూడవ ప్రణాళిక తయారుచేసుకొంటున్నాం. రెండవ ప్రణాళిక మొదటి ప్రణాళిక continuity. దాని తరువాత మూడవది. ఒకదాని కొకటి continuity ఉన్నది. దాని ననుసరించి మూడవ ప్రణాళిక చర్చిస్తున్నదశలో ఇర్రిగేషన్ మినిష్టర్సు నందరినీ సెప్టెంబరు నెలలో చర్చలకు అక్కడకు పిలచినారు. ఆ చర్చలలో reorganisation of states కు consequential గా నీటిని ఏవిధంగా పంచాలనే సందర్భం వచ్చినప్పుడు అసలు 1951 అగ్రిమెంటే లేదనడం పెద్దమనుష్యుల తరహా కాదు. అది ఎల్లా ఉన్నదంటే ఏదో లంకణాలకు పెడితేగాని పథ్యానికి దిగరన్నట్లుగా, అసలు ఒడంబడికే లేదంటే కొంతవరకైనా పరిష్కారానికి వస్తారేమోననే ఉద్దేశంతో ఆవిధంగా అని ఉండవచ్చు. కాని అది పెద్దమనుషులు చేయవలసిన పనికాదు.

ఇది ప్రజారాజ్యం. మనం ఒక కాలంలో monarchs క్రింద ఉన్నాము. ఆనాడు monarchs అక్రమపరిపాలన చేస్తున్నారనుకొన్నాము. కాని monarchs కూడ సత్యానికి కట్టుబడి యుండేవారు. నక్షత్రకుడు ఎంత అబద్ధ మాడమని చెప్పినా హరిశ్చంద్రుడు వినలేదు ఇచ్చిన మాటకై రాజ్యాలను కూడ ఆనాడు తిరస్కరించారు ఈనాడు ఉన్నది ప్రజాప్రభుత్వం ఈ ప్రజా ప్రభుత్వంలోనే నక్షత్రకులుగా తయారయి ఆ విధంగా అనడం మంచిది కాదు. ప్రజాప్రభుత్వం యొక్క అధినేతలు చెప్పవలసిన మాటలు కావు అవి. ఎక్కడ చూచినా "సత్యమేవ జయతే" అని వ్రాసుకొంటున్నాము. ఆవిధంగా సత్యం పలుకుతున్నారా? ఆచరిస్తున్నారా? చేసుకొన్న ఒడంబడికలకు కట్టుబడు తున్నారా? రామరాజ్య స్థాపకులు ఒడంబడికలను భగ్నపరచుట మంచిదికాదు. "స్వరాజ్యం నా జన్మహక్కు" అని ఏనాడో శ్రీ బాలగంగాధర తిలక్ మనకు భిక్ష పెట్టినాడు అటువంటప్పుడు "పరజలము నా హక్కు" అనుట ఏమి న్యాయం? ఏమి ధర్మం? ఇది మహారాష్ట్ర పెద్దలు ఆలోచించవలసినది కాదా? Commandable area లో ప్రవహిస్తున్న జలానికి catchment area లెక్క కట్టమంటారు. Scarcity conditions అంటారు,—ఒకసారి poverty అంటారు. Poverty నుంచి scarcity కి, scarcity నుంచి catchment area కు agreements మారుస్తుండడం సమంజసం కాదు ఏ సూత్రం ప్రకారం ధర్మంకాదు ఇది సృష్టిలో మనకు లభించిన జలాలు గవర్నమెంటుకు హక్కు లేదు. భాషాప్రయుక్తరాష్ట్ర విభజన చేసుకొన్న ప్రజానీకంయొక్క సొత్తు. ఆంధ్రప్రజలకు సృష్టిలో సంక్రమించిన హక్కు దానినిసమంజసంగా ప్రాజెక్టు కట్టుకొని ఆ నీటిని ప్రజానీకానికి వినియోగించాల్సిన దశలో పొరుగురాష్ట్రాల వారు ఆ రకంగా చెప్పడం న్యాయంకాదు ఇప్పుడు గోదావరినదిమీద దుమ్ము గూడెంవద్ద సర్ ఆర్థర్ కాటన్ కట్టించిన ఆనకట్టఉన్నది. దానిని ఆంధ్రరాష్ట్ర పెద్దలు చూచిఉంటారు. దానిని navigation purposesకు ఉపయోగిస్తు న్నారు చాల strongగా నేఉన్నది. Irrgation కు కూడఉపయోగించవచ్చునను కుంటాను. నిపుణులను పంపి పరిశీలించాలి. constructions incomplete గా వదిలారు. పూర్వపు హైదరాబాదు ప్రభుత్వ కాలంలో పోచంపాడు ప్రాజెక్టుకు కృష్ణవరం అనే పేరుతో, నందికొండతోబాటు సర్వే జరిగింది. అప్పుడు commit అయినారు. ఆ commitmentను fulfil చేయకపోతే ప్రజలు ఏమను కుంటారు? విశాలాంధ్ర ఏర్పడిన తరువాత అన్యాయం జరిగిందని అనుకొంటారు. ఈ భాషాయుక్త రాష్ట్రాల నిర్మాణం ప్రజల పురోభివృద్ధికోసం జరిగిందిగాని, అన్యాయాల కొరకుకాదు. పాత commitments లేవని, క్రొత్తవి చేయా అనడం తప్పు. మనలో మనము పిలుచుకొని సంప్రదించు కొందామా? (talk

చేద్దామా అని) ఒకే విధంగా అనుకొంటున్నాము ఆ విధంగా చేస్తే dispute ఉందని, accept చేసినట్లు అనుకొంటారు అందువల్ల 1951 అగ్రిమెంటు ప్రకారము కేంద్రప్రభుత్వంవారు నీటిని distribute చేయాలి. Planning Commission తప్పక decision తీసుకోవాలి 1951 అగ్రిమెంటును కాదన డానికి వీలులేదు. తిరిగి ఏవిధమైన దౌత్యాలకు అవకాశము ఉండకూడదు. కేంద్రప్రభుత్వమువారు మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలవారిని పిలిచి "మీకు ఏమీ నష్టము రాదు; ఆ నదీజలాలు మీ ప్రాంతాలలోకూడ సద్వినియోగం అవుతాయి" అని నచ్చచెప్పవలసి ఉన్నది ఆ విధంగా నచ్చచెప్పే అధికారం కేంద్రప్రభుత్వమువారికి ఉన్నది. ఆంధ్రులము అప్పుడప్పుడు దురదృష్టవంతులం అవుతూ ఉంటాము మనకు సృష్టి ఇచ్చిన సహజసంపదలను మనం పొందలేకపోతున్నాము. మనము అన్యాయం చేయబడుతున్నాము. అంతేగాక దురదృష్టవశాత్తు కొన్ని పొరపాట్లు జరుగుతూ ఉంటాయి. విశాలాంధ్ర ఉద్యమం ప్రారంభం అయినప్పుడే తెలంగాణా ఉద్యమంకూడ ప్రారంభమై మనలోమనం తగాదాలాడుకొన్నాము. దానిఫలితంగా, గొప్ప ఖనిజసంపద కలిగినటువంటి బస్తర్ ప్రాంతం మనకు రాకుండాపోయింది. ఆనాడు చాలా మంది విశాలాంధ్ర నిర్మాణాన్ని ఐదు సంవత్సరాలకు వాయిదా వేయమన్నారు. విశాలాంధ్ర ఏర్పడితే యీనాడే ఏర్పడాలి, లేకపోతే అసలు ఏర్పడకూడదు; ఈ ఐదు సంవత్సరాల వాయిదా వుండకూడదు—అని అన్నాను. సుందరయ్యగారు చెప్పినట్లు ప్రభుత్వము ఒక ఎడ్వయిజరీబాడీ ఏర్పాటుచేస్తే బాగుంటుంది. మన ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటుచేసి, సెంట్రల్ గవర్నమెంట్‌వద్ద మన కేస్‌ను స్ట్రాంగ్‌గా పెట్టవలెను. ఇది డిసైడెడ్ ఫేక్టర్ కాబట్టి కేంద్రప్రభుత్వం మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలవారిని పిలిచి కన్‌విన్స్ చేసి యీ నీటిపంపిణీ విషయములో వారికి అన్యాయము జరగలేదని నచ్చచెప్పటానికి ప్రయత్నము చేయవలెను. మనము కొన్ని ప్రాజెక్టులు నిర్మించటానికి కమిట్ అయినాము. 51 ఒడంబడిక ప్రకారము మన ప్రాంతంలో కృష్ణా, గోదావరినదులపై మన ప్రభుత్వం నిశ్చయించిన ప్రాజెక్టు లన్నీ కట్టినపుడే మనప్రజలకు మనం సంపూర్ణమైన సేవ చేయగలిగినవారము అవుతాము. ఈవిషయంలో మన ఇరిగేషన్‌మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు చాలా ఇనిషియేటివ్ తీసుకున్నారు. వారికి చాలా ఇన్‌స్పిరేషన్ వచ్చింది. ఆ కాన్‌ఫరెన్స్‌లో వారు 1951 ఒడంబడికను స్ట్రాంగ్‌గా డిఫెండ్‌చేశారు. వారు యీ విషయంలో నాయకత్వం వహించారు. వారు ఇంతమందిని యీ సమస్యపైన ఇన్‌స్పైర్ చేయగలిగారు. మనరాష్ట్రంలో చాలా వెనుకబడిన ప్రాంతాలు ఉన్నవి. తెలంగాణా, రాయలసీమ ప్రాంతా

లను పురోభివృద్ధి చేయవలసిన అవసరం ఉన్నది మనకుకూడ ఎలక్ట్రిసిటీ కావలసిఉన్నది మనంకూడ నీటిచో ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి చేసుకోగలము. మహారాష్ట్రవారు ఇతరపద్ధతులలో ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి చేసుకోవచ్చును వారు చాలా ధనవంతులు. ఆటమిక్ ఎనర్జీయే వారు వుత్పత్తి చేసుకొంటున్నారు. అక్కడ ధనఉన్నది. మనది బీదప్రాంతం మనరాష్ట్రంలో సృష్టిసంపదఅయిన నదీజలాలను వినియోగించి వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయటానికి కృషిచేస్తారని, యీ విషయంలో మనప్రభుత్వం కేంద్రానికి నచ్చచెప్పగలుగు తారని ఆశిస్తున్నాను. ఈ సందర్భంలో మాయొక్క శక్తిసామర్థ్యాలు మీకు (మనప్రభుత్వానికి) చేదోడువాదోడుగా ఉంటాయని మీద్వారా వారికి మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ యస్ కాశిరెడ్డి (పొదిలి) : అధ్యక్షా, అంతర్‌రాష్ట్ర మంత్రుల సమావేశంలో మైసూరు మహారాష్ట్ర ప్రభుత్వాలు మనం అనుకోనివిధంగా తయారై, హఠాత్తుగా యీ సమస్యను తీసుకువచ్చి పెట్టాయి. ఈనాడు యీ సమస్య చాలా తీవ్రరూపందాల్చింది. తీవ్రరూపందాలుస్తున్న ఆ సమస్యగురించి కేంద్రం ఏమాత్రం జోక్యం పట్టించుకోవటంలేదు. మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు పత్రికలలో స్టేట్‌మెంట్స్ ఇవ్వటం, ఆఖరుకు అసెంబ్లీలో తీర్మా నాలు పెట్టి పాస్‌చేయటం వరకు పరిస్థితులు వచ్చినవి. మనంకూడ మన అభి ప్రాయాన్ని తెలియజేయవలసినటువంటి అవసరం ఉన్నది ఇంకా అనేకమైన ఇతర విషయాలుకూడ మన చర్చలలో వస్తున్నవి. భూభాగాలకు సంబంధించిన విషయాలుకూడ యీనాటి చర్చలలో వస్తున్నవి. మనము ఉద్రేకాలకు లోను కాకుండా సౌమ్యంగా ప్రజలను చైతన్యవంతులనుచేసి, వారు యదార్థపరిస్థితు లను అర్థముచేసుకొనుటకొరకు ఇక్కడ చర్చలు చేస్తున్నాము. ఇతర రాష్ట్రాల వారుకూడ ఇక్కడ జరిగిన చర్చలను సౌమ్యంగా ఉన్నది ఉన్నట్లుగా అర్థం చేసుకొంటారని ఆశిస్తున్నాను. స్వాతంత్రం పొందిన తర్వాత, మనం కృష్ణలో 13 పర్సెంట్, గోదావరిలో 20 పర్సెంట్ నీటిని మాత్రమే ఉపయోగించు కొంటున్నాము. మిగతా 80 పర్సెంట్ నీటిని సముద్రముపాలు చేస్తున్నాము. ఆ నీటినంతా మనం సంపూర్ణంగా వినియోగించుకొని అధికపంటలు పండించుకో గలిగితే ఇతరదేశాలనుండి మనం ఆహారం దిగుమతి చేసుకోవలసిన అవసరము లేకుండాపోతుంది. ఈ సంవత్సరంకూడ 700 కోట్లరూపాయలు ఖర్చుపెట్టి అమె రికానుండి ధాన్యం కొనుక్కోవలసిన దుస్థితిలో ఉన్నాము. 1951వ సంవత్సరంలో అన్నిరాష్ట్రాలకు సంబంధించిన ఇంజనీర్స్, ప్రభుత్వాధినేతలు కలిసి, సమస్యలు చర్చించుకొని, ఒక పవిత్రమైన ఒడంబడిక చేసుకోవటం జరిగింది. ఆనాడు ఏదో

హఠాత్తుగా సమావేశమై తొందరపాటుగా ఏర్పాటుచేసుకున్న ఒడంబడిక కాదు అది 15, 20 సంవత్సరాలనుండి ఇన్‌వెస్ట్‌గేట్ చేయబడిన ప్రాజెక్టులన్నీ దృష్టిలోపెట్టుకొని అనాడు చర్చలు జరుపుకొని ఆ ఒప్పందానికి రావటం జరిగింది. ఆ ఒడంబడిక ప్రకారంగానే (ప్రాజెక్టుల పేరు మారినప్పటికీ - కృష్ణా పెన్నారు పేరు మారినా - రామపాదసాగర్ పేరు మారినా-) మనం ప్రాజెక్టులు నిర్మించుకుంటూ మనదేశంలో ఉన్న దారిద్ర్యాన్ని పోగొట్టి అన్ని ప్రాంతాలకు ధాన్యం అందించగలవిధంగా పథకాలు తయారుచేసి అమలుజరుపుకొంటున్నాము ఆ పథకాలను కేంద్రప్రభుత్వముకూడ అంగీకరించినది రాష్ట్రాల మార్పిడివల్ల ఏర్పడిన పరిస్థితులను దృష్టిలోపెట్టుకొని స్వల్ప సర్దుబాటులు చేసుకొనుటకై ఏర్పరచబడ్డ అంతర్ రాష్ట్ర మంత్రులసమావేశంలో 25 సంవత్సరాల దాకా తిరగతోడకూడదని నిర్ణయించుకొన్న ఒడంబడికను తాము అంగీకరించేది లేదని మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలు వాదించి, హఠాత్తుగా మనం అనుకోనిరకంగా ఒక క్రొత్త సమస్యను చొప్పించడం జరిగింది "1951 ఒడంబడికను మేము ఒప్పుకోము. ఆ ఒడంబడికపై మేము సంతకం పెట్టలేదు" అని వారు చేసే వాదన రాష్ట్రప్రభుత్వ గౌరవానికి తగినట్లులేదు. రాజకీయ వేత్తలు, ప్రభుత్వ అధినేతలు చేయవలసిన వాదనకాదు అది. అక్కడ కేచ్‌మెంట్ ఏరియా ఉన్నదా అంటే లేదు, అక్కడ ఉన్నవి కొండలు. జనాభా చూస్తే, అక్కడ చాలా తక్కువ పర్సెంట్ ఉన్నది. ఎక్కడ భూమి వాలుగా ఉంటే, అక్కడ నీరు పారటానికి అవకాశం ఉన్నది. ఏ ప్రాంతంలో జనాభా ఎక్కువ ఉన్నదో, ఏ ప్రాంతంలో కరువు ఎక్కువగా ఉన్నదో, ఎక్కడ తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితం సాధింపవచ్చునో ఆలోచించి, అనాడు ఆ ఒడంబడికను తయారుచేయటం జరిగింది. ఇప్పుడు క్రొత్తవాదనలు తీసుకువచ్చి, అసలు వాదనలను, అసలు విషయాలను ప్రక్కకు నెట్టటం సరైన విషయముకాదు.

కృష్ణానది క్రింద scarcity area చాల ఉన్నది. commandable area 1,40,00,000 ఎకరాలు అయినప్పుడు కనీసం కోటి ఎకరాలవరకు సాగులోకి తీసుకురావడానికి అవకాశం ఉన్నది. నాగార్జునసాగర్ ప్రాజెక్టుక్రింద, ఖోస్లా కమిటీ తయారు చేసినటువంటి సూచనల ప్రకారము, దాదాపు 40 లక్షల ఎకరాలదాకా సాగు అవుతుంది. అక్కడ చాల వాలుగా ఉంటుంది. ఖర్చు తక్కువ అవుతుంది. ఆ ప్రాంతంలో గుంటూరుజిల్లాలో నరసరావుపేట, పల్నాడు, సత్తెనపల్లి, వినుకొండ తాలూకాలు చాల వెనుకబడిన ప్రదేశాలు. నెల్లూరుజిల్లాలో దర్శి, పొదిలి, కనిగిరి, కందుకూరు, ఉదయగిరి, నెల్లూరు south, అంటే ఆత్మకూరు, రాపూరు, గూడూరు, సూళ్ళూరుపేట వీటన్నిటికి నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా నీళ్ళు అందివ్వడానికి వీలు ఉన్నది. ఇవి

బ్రిటిష్‌వారి హయాములో జమిందారీ పరిపాలనక్రింద చాలా neglect చేయబడినటువంటి ప్రాంతాలు, ఎజ్టుభూములు, కేవలం వర్షాలమీదనే ఆధారపడి ఉంటాయి ఏవిధమైన నీటివసతులు లేవు చిన్నచిన్న చెరువులు ఏవైన ఉంటే అవి వర్షం వస్తేనే తప్ప లేకుంటే ఉపయోగం ఉండవు. 4, 5 సంవత్సరాలు సేద్యం చేసి, 5, 6 సంవత్సరాలు సేద్యం చేయకుండా వదలి పెడుతూ ఉండడం జరుగుతుంది అవి సారవంతమయిన భూములు కావు ఎకరం 50 రూపాయలకు 20 రూపాయలకు దొరుకుతుంది. అవికూడ చేసుకోడానికి వసతి లేనటువంటి బీదప్రజానీకం అక్కడ ఉన్నారు పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు చెప్పినట్లు యితర రాష్ట్రాలతో పోల్చి చూసుకున్నట్లయితే విద్యలో, పెట్టుబడిలో, అన్ని విషయములలో వెనుకబడి ఉన్నది మన రాష్ట్రం. వాస్తవమయిన figures చూపించారు కాబట్టి అది అందరు అంగీకరించేటటువంటి విషయమే మనరాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలు అని అందరూ అంగీకరించినటువంటి రాయలసీమ, నెల్లూరు, గుంటూరు, నల్లగొండ, వరంగల్, ఖమ్మమెట్ జిల్లాలు బాగుపడడానికి కృష్ణా, గోదావరి జలాలు మాత్రమే ఉపయోగపడుతవి. ఈ ప్రాంతాలు బాగుపడడానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టు కావాలని, ప్రభుత్వము, ప్రతిపక్షాలు అందరు కలిసి కేంద్ర ప్రభుత్వంమీద ఒత్తిడి చేసినప్పుడు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. అప్పుడు ప్రజలు ఎంతో సంతోషపడ్డారు. ఇప్పుడు అది నిర్మాణంలో ఉన్నది. దానికి అనేకమైన ఆటంకాలు కలుగజేస్తున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు మొదటిదశ ముగిసేవరకే అని చెప్పితే, అలాకాదు, రెండు దశలు కావాలని రాష్ట్రప్రభుత్వం, ప్రతిపక్షాలు, ప్రజలు అడుగుతున్నారు ఇప్పటికి 40 కోట్లు ఖర్చుపెట్టబడింది 11 వేల క్యూసెక్కుల నిరుపట్టే కాలువే త్రవ్వుతున్నారని మనకు తెలుసు. ఇంకొకసారి యింకొక సొరంగాన్ని 11 వేల క్యూసెక్కులు కలిగినటువంటి దానిని త్రవ్వాలంటే ఎంతో ఆలస్యం కావడమే కాకుండా చాల ఖర్చుతో కూడినటువంటి విషయం. అందుచేత యిప్పుడే రెండవసొరంగం కూడ 22 వేల క్యూసెక్కుల కాలవ త్రవ్వాలని అక్కడి ప్రజానీకం కోరుకుంటున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుద్వారానే ఆ ప్రాంతాలు బాగుపడతాయి తప్ప రెండోమార్గం లేదనే విషయం అందరికీ తెలిసినటువంటిదే. 1951 వ ఒడంబడికకు అనుగుణముగా పథకాలను తయారుచేసుకున్నాము. శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా రాయలసీమలో కర్నూలు-కడప జిల్లాలలో 5 లక్షల ఎకరాల భూమి సాగుకావడానికి 4 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని తయారు చేసుకోడానికి పథకాలు తయారు చేసుకుని కొన్ని ప్రారంభంచేసి తక్కినవికూడ ప్రారంభం చేయడానికి సిద్ధంగా ఉన్నటువంటి పరిస్థితులలో

"మాకు కొంతనీరు కావాలి"అని అంటున్నారు వాళ్లు ఉన్న నీటిని సక్రమంగా ఉపయోగించడంలేదు. ఎంతోనీరు అరేబియా సముద్రంలో పడుతోంది. ఉన్న అవకాశాలన్నిటినీ ఉపయోగించుకొని యింకా ఏదైనా నీరు అదనంగా కావాలని కోరే పద్ధతిలో ప్రభుత్వాలు తయారుకాకుండా ఆ ఒడంబడికనే అంగీకరించము. దానిని పూర్తిగా తిరిగితోడాలనే ఉద్దేశముతో ఆ రాష్ట్రాలు తయారు కావడము చాల ఆశ్చర్యకరము, విచారకరము ముగ్గురు మూడు విధాలుగా వాదించి మధ్యవర్తిత్వానికి వదలివేస్తామనేటటువంటిది సరైన విషయం కాదు. అంతర్జాతీయ నిబంధనలు ఉన్నాయి. అలానే మనదేశంలో ఏర్పాటు చేసుకున్న ఒడంబడికలు ఉన్నాయి. వీటన్నిటిని లోతుగా చర్చించి అందరు కోరుతున్నారు. కాబట్టి అన్నిరాష్ట్రాలు కోరుతున్నాయి కాబట్టి అందరికి ఒకటే వాదన అనే విధంగా కేంద్రం అర్థం చేసుకోవడంగాని లేక ఎవరు గట్టిగా అడిగితే, ఎవరు గట్టిగా గలభాచేస్తే వాళ్ళమాటలు వినడంగాని లేక కేంద్రంలో ఎవరికి పలుకుబడి ఉన్నదో వాళ్ళ ప్రక్కన మాట్లాడడం గాని కేంద్రంలో ఆ రాష్ట్రాల తరపున ఉన్న మంత్రులు తరువాత చూద్దామిలే అంటారన్న భయముతో కేంద్రం యిలాంటి serious అయిన, ప్రమాదకరమైనటువంటి, దేశ ఐక్యతనే భంగం చేసేటటువంటి సమస్యమీద మౌనం వహించడం కేంద్రానికి ఏవిధంగా చూచినాకూడ సమర్థనీయం కాదు. నిన్న జరిగినటువంటి చర్చలు కేవలం మన రాష్ట్రంలో మన జనానికి వాస్తవమైనటువంటి విషయాలు తెలియడమే కాకుండా గౌరవసభ్యులకుకూడ ఎన్నో విషయాలను తెలియజేసినాయి. ప్రభుత్వం పెట్టినటువంటి ప్రకటనమీద ప్రతిపక్ష నాయకులు శ్రీ పి. సుందరయ్య గారు thorough గా చదివి చెప్పినటువంటి సమాచారం, కేవలం వాదన చేయడమే కాకుండా మనం చేసే వాదన సరైనదని, మనం ఎందువల్ల కోరుతున్నామో ప్రజలు అర్థం చేసుకుని చైతన్యవంతులై మన వెనకాల ఉండడానికి ఉపయోగ పడుతుంది. ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు పార్టీలు ప్రజలుకూడ మన వాదనలను లోతుగా పరిశీలించి facts and figures ను పరిశీలించడానికి కూడ అవకాశం ఉంటుంది. కేంద్రప్రభుత్వంకూడ అన్ని విషయాలు తమకే తెలుస్తాయని అనుకోవడం సరికాదు. కేంద్రప్రభుత్వంకూడ మనయొక్క దృఢమైనటువంటి అభిప్రాయాలు ఏమిటో ఈ చర్చలవల్ల అర్థంచేసుకుంటుంది; మనం మన న్యాయమైన కోర్కెలకోసం గట్టిగా నిలబడాలి. ఇకనైన ఈ చర్చలను దూరంగా పోనివ్వకుండా, ఎవరు యిష్టంవచ్చినట్లు వారు ప్రకటించుకోనివ్వకుండా అందరు కలిసి చర్చించుకొని జనాభా మార్పిడులను బట్టి 1951 ఒడంబడికలో ఏమైన మార్పులు కావాలంటే చేయడానికి కేంద్ర ప్రభుత్వము తయారు కావాలి. మంత్రి పదవులలో ఉండి బాధ్యతవహించినటువంటి

పార్టీలు ప్రభుత్వాలే ఈ రకంగా రచ్చకెక్కినట్లయితే జనాభాను ప్రక్కకు లాగి ఐక్యతను చెడగొట్టడానికి దారి తీసినట్లు అవుతుంది. ఇది arbitration వల్ల tribunal వల్ల పరిష్కారం సాధ్యం కాదు. అన్నిపార్టీల సలహాలు తీసుకుని దీనిని పరిష్కారం చేయడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకోవాలని, అందులో మన ప్రభుత్వం తన పాత్రను సమర్థతతో నిర్వహించాలని, అందుకుగాను యింకా దోహదం యివ్వడానికి సూచనలు సలహాలు తీసుకోడానికి సుందరయ్య గారు చెప్పినట్లు ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను

*శ్రీ ఎస్. కె. వి. కృష్ణావతారం (తాడేపల్లిగూడెం-జనరల్) : అధ్యక్షా, కృష్ణా గోదావరి జలాలకు సంబంధించి 1951 సంవత్సరంలో జరిగిన ఒప్పందాన్ని తిరగతోడాలని మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలు చేసే ప్రయత్నాలను నిరసిస్తూ, తిరస్కరిస్తూ మన Irrigation and Power మంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను

*(Sri P. Rajagopal Naidu in the Chair)*

ఆంధ్రప్రదేశ్ యొక్క కేసును చాలా చక్కగా ఆయన ప్రెజెంట్ చేశారు. అందుకు వారిని నేను అభినందిస్తున్నాను. వారు సభకు ఇచ్చిన ఉపన్యాసమువలన చాలా వివరాలు సభకు తెలిశాయి ఈ సమస్య ఆంధ్ర ప్రజానీకములో పెద్ద అలజడిని, ఆందోళనను తీసుకువస్తున్నది. అయితే అందుకు మనం ఆందోళన పడవలసిన అవసరంలేదు. ఈ సమస్య చాలా ముఖ్యమైనది, తీవ్రమైనదే గాని అందుకుమనం పెద్దగా ఆందోళనపడవలసిన అవసరం ఎక్కడాలేదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మనకు చాలా బలమైన వాదనవుంది. బలమైన వాదన వున్నప్పుడు అట్టే ఆవేశానికి గాని, ఆందోళనకు గాని తావు లేదని మనవిచేస్తున్నాను

Both in fact and law we have got a very good case. I mean that we need not be afraid that our case will not be properly presented. We have got the Minister very able and courageous, who I am sure, will present our case ably before the Centre. I am also sure that we have got the best and experienced engineers who can brief our hon. Minister on the several complex and complicated problems of the case.

నేను న్యాయవాదిగా చెప్పేదేమంటే 1951 అగ్రిమెంటును మార్పు చేయవలసిందిగా కోరుటకు మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలకు ఎట్టి కేసు కూడా లేదు. అగ్రిమెంటుయొక్క హక్కులను కాపాడవలసిన బాధ్యత వ్యక్తుల

పై నేగాక, రాష్ట్రాలపై దేశముపై యున్నది ఒకసారి అగ్రిమెంటు జరిగిన తరువాత ఆ అగ్రిమెంటును ఆక్షేపించాలంటే—'ఇది సరియైనదికాదు, మిస్ రిప్రజెంటేషన్ వుంది' అని అవతలివారు ఋజువుపరిస్తేతప్ప న్యాయశాస్త్రం ప్రకారం ఆ అగ్రిమెంటును మార్చడానికి వీలులేదు అందులో రెవ్యూకుకూడా చాలా లిమిటెడ్ స్కోప్ వుంది ఏ కోర్టులోనయినాసరే ఒక కేసుకు ఒప్పుకొని, రెవ్యూ చేయవలయునంటే—ఒక స్పష్టంగావున్న విషయాన్ని జడ్జి దృష్టికి తేవడంవలన—ఏకారణంచేత నయితేనేమి అది చేయుటవలన, if it is an error apparent on the face of the record దాని రెవ్యూకు అవకాశం వుంది తప్ప—1951 లో అగ్రిమెంటు జరిగి ఆయా ప్రభుత్వముల తరఫున సాంకేతిక నిపుణులు ఆ సమావేశములో పాల్గొనిచేసి, ఇప్పుడు—9 సంవత్సరాలు అయి పోయినతరువాత—ఆ అగ్రిమెంటును తిరగ తోడవలయునన్న అది లా ప్రకారం జరగదు. వారికి అలాంటివాదన చేయడానికి అవకాశంకూడా లేదు ఈ సమస్యపై మనం ఇప్పుడు కేంద్రాన్ని అనుమానించడం కూడా అంత సమంజసం కాదని నేను చెబుతున్నాను ఎందుకంటే వారిచేతిలోనే ప్రస్తుతం యీ సమస్యవుంది కనుక మనం ముందుగానే మనకు వారు న్యాయం చేయరనిగాని, మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలకు అండగావుండి యీ సమస్యా పరిష్కారంలో అసమంజసంగా ప్రవర్తిస్తారనిగాని మనం యిప్పుడే భావించు కొనకూడదని నేను అనుకొంటున్నాను.

శ్రీ బసవమానయ్య : అధ్యక్షా, 'కోరం' లేదు.

శ్రీ ఆర్ బి. రామకృష్ణరాజు : దీనికి 'కోరం' యొక్క అవసరం లేదు.

(Quorum bell was rung).

శ్రీ యస్. కె. వి. కృష్ణావతారం : అందువలన ముందుగనే మనం కేంద్ర ప్రభుత్వం మనకు అన్యాయం చేస్తున్నదనిగాని, మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలకు అండగా నున్నదనిగాని ఆరోపించడం మాత్రం ఎంతమాత్రం మంచిది కాదు. ఇది పాలసీ క్వశ్చెన్ కాదు. కాబట్టి యీ సమస్య అంతా కేంద్రంయొక్క చేతిలో నున్నది. ఎందుకంటే—'ఇంటర్ స్టేట్ వాటర్ డిస్‌ప్యూట్స్ ఆక్టు 1956 ప్రకారంగా రాష్ట్రాలమధ్య యిటువంటి తగాదాలు వచ్చినట్లయితే ఆ తగాదాల విషయంలో రెండవ రాష్ట్రంగాని, యితర రాష్ట్రాలుగాని ఫలానా రాష్ట్రం యిదివరకు జరిగిన అగ్రిమెంటుకు వ్యతిరేకంగా నడుస్తున్నదని ఆరోపణ చేసి నట్లయితే అప్పుడు వారికి వాటర్ డిస్‌ప్యూట్ వుందని వారు భావించినప్పుడు-

"When any request under section 3 is received from a State Government in respect of any water

dispute and the Central Government is of the opinion that water dispute cannot be settled by negotiation, the Central Government shall by notification in the official gazette constitute a water dispute tribunal for the adjudication of water disputes."

దానికిముందు కూడా ఒకవిధమైన ప్రెలిమినరీ రెక్విజిట్స్ వున్నవి. స్టేట్ గవర్నమెంట్ అన్ని సందర్భాలలో కంప్లైయింట్స్ వున్నవని చెప్పడానికి వీలు లేదు. అందుచేత ఇంటర్ స్టేట్ వాటర్ డిస్ప్యూట్ ఆక్టు ప్రకారం—

"If it appears to the Government of any State that a water dispute with the Government of another State has arisen or is likely to arise by reason of the fact that the interests of the State, or of any of the inhabitants thereof, in the waters of an inter-State river or river valley have been or are likely to be affected prejudicially by an executive action or legislation, taken or passed or proposed to be taken or passed by the other State."

ఇది ఏమీ వర్తించదు.

The failure of the other State or any authority thereof to exercise any of their powers with reference to the use, distribution and control of such waters"

ఇదికూడా వర్తించదు

మూడవది, ఇది చాలా ముఖ్యమైనది.

"The failure of the other State to implement the terms of any agreement relating to the use, distribution and control of such waters..."

కాబట్టి ఏ విధంగా చూసినప్పటికి, ముఖ్యంగా ఇంటర్ స్టేట్ వాటర్ డిస్ప్యూట్ ఆక్టు ప్రకారం ఇక్కడ డిస్ప్యూట్ వుందని కేంద్రాన్ని ఆర్బిట్రేషన్, ట్రిబ్యునల్‌ను వేయవలసిందిగా కోరుటకు ఎంతమాత్రం ఆస్కారం కనిపించటంలేదు. ఈ మూడు ప్రొవిజన్సు ప్రకారం అట్టి అవకాశం వారికి లేదు. కనుక కేంద్రంపైన యీ సమస్యా పరిష్కారపు బాధ్యత అంతావుంది. 'కేంద్రప్రభుత్వం' అన్నప్పుడు ఆ శాఖకు సంబంధించి మినిష్టర్‌కు మాత్రమే సంబంధించిన విషయం కాదిది. ఇలాంటి తీవ్రమైనసమస్య వున్నప్పుడు మొత్తం సెంట్రల్ కాబినెట్ అంతా కూర్చుని పరిష్కరించవలసిన వున్నది. రాష్ట్రాల మధ్య సుహృద్భావాన్ని అంతమొందింపజేసే ఇటువంటి విషయాలలో కేంద్రం సరియైన తీర్పునిస్తుందని, ఇంకెట్టి వివాదాలకు తావు నివ్వదని, ఇందులో

వాటర్ డిస్‌ప్యూట్ ఏమీలేకుండా వారు న్యాయంచేస్తారనే ధైర్యం నాకు వున్నది. ఎందుకంటే - నావల్ ఆఫీసర్ నానావతి కేసును మనం పరిశీలించాము. నానావతి కేసులో అడ్వకేట్ ఆర్గ్యూచేస్తూ కొన్ని విషయాలలో కేంద్రంయొక్క హక్కులుకూడ చట్టానికి లోబడి (చట్టబద్ధమై) వున్నవని చెప్పారు. ఆ విధంగా కేంద్రప్రభుత్వపు హక్కులుకూడ చట్టబద్ధమై వున్నవి ఆ కారణంచేత సెంట్రల్ గవర్నమెంట్ కూడ వాటర్ డిస్‌ప్యూట్ వున్నదని అనడానికి ఎట్టి అవకాశంలేదు. మనది చాలా బలమైనకేసు. దానిని అనుభవజ్ఞులైన మన ఇంజనీయర్సుయొక్క సలహాలను తీసుకొని మంత్రిగారు ప్రెజెంట్ చేయవలసిందిగాను, వారివాదనలో బలంలేదని, తప్పకుండా మనకేసుకు జయం చేకూరుతుందని విజ్ఞప్తిచేస్తున్నాను.

ఇంతపెద్ద సమస్యలు వచ్చినప్పుడు point of time లో ఒక finality of agreement ఉండాలి. 1951 లో జరిగిన అగ్రిమెంటును 25 సంవత్సరముల వరకు review చేయడానికి వీలులేదు 25 సంవత్సరాలని ఉన్నప్పటికీ reviewకు సంబంధించిన సమస్యలుంటే తప్ప కాలపరిమతి పెట్టుకున్నాము కదా యని 1967 లో review చేయడానికి ఎంతమాత్రం కూడ సావకాశం లేదు. Boundaries కు సంబంధించిన సమస్యలు మనం చూచాము. అనేకం అనుభవించాము. బౌండరీ విషయాలలో ఒక టైములో చూచినప్పుడు జనాభా లెక్కలు ఒక విధంగానూ, కొంతకాలం పోయిన తరువాత జనాభా లెక్కలు మరొక విధంగానూ ఉంటాయి. మార్పులు వస్తాయి. ఆ విధంగానే జలసంపద, జలప్రవాహాలకు సంబంధించిన లెక్కలు ఒకేసారి తీసుకోవడం జరుగుతుంది. 1951 లో అన్ని పరిస్థితులను సమగ్రంగా ఆలోచించి యీ నీటివంపకం చేయడం జరిగింది. దీనిని తిరగతోడడానికి ఎట్టి అవకాశంకూడ లేదు. అప్పుడు ప్రత్యేకంగా నాగార్జునసాగర్ క్రింద ఏయే ప్రాంతాలను చేర్చాలనేది ఆలోచించాము. పశ్చిమ గోదావరి జిల్లాలోని upland areas నాగార్జున సాగర్ క్రిందికి వస్తాయని అచ్చటి ప్రజ లెంతో ఆశతో నున్నారు. ఇప్పుడు ఏలాంటి మార్పులు చేసినా ఆ ప్రజలకు పెద్ద అశనిపాతంలా వుంటుంది. ఇటువంటి పెద్ద విషయాలలో agreement జరిగినప్పుడు ఒక finality అనేది ఉండాలి. ఏదో ఒకపార్టీ పునఃపరిశీలించాలంటే అట్లా చేయడానికి ఎంతమాత్రంకూడ వీలు లేదు. నే నింతటితో సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ పి. హెచ్. సుబ్బారాయుడు (తాడిపత్రి) : అధ్యక్షా, ఆంధ్రదేశం ఏమి నోము నోచుకున్నదో గాని ప్రకృతి మనకు అనుకూలించినా, ఇతర రాష్ట్రాల కంటె ఎక్కువగా నదీజలాల ప్రవాహం వున్నా, గత శతాబ్దంనుంచి జరిగిన

దేశంయొక్క చరిత్ర చూచినట్లయితే మన రాష్ట్రంలో జరిగిన సంఘటనలు మరే రాష్ట్రంలోను జరగలేదని తెలుస్తుంది. మన రాష్ట్రంలో ఎన్ని ప్రాజెక్టు లకు investigation చేశారు? investigations కొరకు ఎంత డబ్బు ఖర్చు చేశారు? ఈ శతాబ్దకాలంలో ఎన్ని ప్రాజెక్టులు కట్టినారు? కట్టడంలో ఎన్ని అవాంతరాలు వచ్చాయి? ఇంకా ఎన్ని కట్టబోతున్నారు—ఇవన్నీ ఆలోచించిన ట్లయితే భారతదేశంలో ఇతర ఏ రాష్ట్రంలోనూ ఇక్కడ జరిగినటువంటి సంఘటనలు జరిగివుండవని నా అభిప్రాయం. సర్ ఆర్థర్ కాటన్‌గారు ఆంధ్ర దేశానికి చేసిన సేవ అమోఘమైనది. కృష్ణాపైన, గోదావరిపైన, తుంగభద్ర పైన ఎక్కడెక్కడ ప్రాజెక్టులు కట్టడానికి వీలున్నదో, ఎక్కడెక్కడి నీరు ఉపయోగించుకోడానికి ఎక్కువ అవకాశా లున్నాయో వారే తెలియచేశారు. వారివల్లనే కృష్ణాడెల్టా గాని, గోదావరిడెల్టా గాని ఏర్పడినాయి పులిచింతల నందికొండ, తుంగభద్ర యివన్నీ వారివల్లనే వచ్చాయి. వారే మనకు దాత మనం యీ ప్రాజెక్టుల నొక్కొక్క దానినే తీసి ఆలోచిద్దాము కృష్ణకు రెండు ముఖ్యమైన ఉపనదు లున్నాయి. ఒకటి తుంగభద్ర, రెండవది భీమ మలప్రభ, గడ్డప్రభ అనేవి కూడ ఉన్నాయనుకోండి. ఆంధ్రరాష్ట్రం నీటి విష యంలో ఎక్కువ అనుకూలత కలిగియున్నదనేది నిర్వివాదమైన విషయం. ఈనాడు మైసూరు ప్రభుత్వమే కాని, మహారాష్ట్ర ప్రభుత్వమే కాని, మరే పెద్దమనిషైనాసరే యీ విషయం ఒప్పుకోక తప్పదు. ఇక్కడ ప్రకృతి అను కూలించింది ఇవి మనం చెప్పే మాటలేకాదు. ఖోస్లా కమిటీవారు కూడ చెప్పారు. మలప్రభ కృష్ణలో కలిసేటంతవరకు ప్రవాహం ఎగుడు దిగుడుగా ఉండడంవల్ల deep fall ఉండడంవల్ల నీటిని ఎక్కువగా ఉపయోగించుకో డానికి అవకాశాలు లేవని. కాలవలు త్రవ్వడం humanly impossible అని ఖోస్లా కమిటీ ...expert committtee... రిపోర్టులో వ్రాశారు. దీనినిబట్టి ఆ నీటిని రెండు విధాలుగా ఉపయోగించుకోవచ్చు. ఒకటి విద్యు చ్ఛక్తికి, రెండు వ్యవసాయానికి. నీరు పరిమితంగా ఉన్నప్పుడు, భారతదేశంలో ఆహార కొరత ఉన్నప్పుడు, కోటానుకోట్ల రూపాయలు ఇతరదేశాలకు పంపించుకోవలసిన దౌర్భాగ్యస్థితిలో ఉన్నప్పుడు ఈ నీటిని సద్వినియోగం చేసు కోవడం ఎట్లా? ఆహారకొరతను తీర్చుకోవడం ఎట్లా? ఆహారకొరతను తీర్చ డమేకాదు; ఒక్కొక్క ప్రాంతంయొక్క అవసరాలను దృష్టిలో పెట్టుకొని చూడవలసి యుంటుంది. ఈనాడు మైసూరురాష్ట్ర కోరికలుగాని, మహారాష్ట్ర కోరికలుగాని కాదని ఆంధ్రరాష్ట్రానికే అన్ని సౌకర్యాలు కలుగజేయాలని మేము ఎప్పుడుకూడ అడగము. అది న్యాయంకాదు. ఆ విధంగా అడుగ బోము. అసలు ప్రవాహం ఏ విధంగా ఉన్నది? ఆ ప్రవాహాన్ని ఉపయో

9

గించుకోడానికి ఎక్కడెక్కడ అనువైన స్థలాలున్నాయి; ఎంత భూమికి ఆ నీరు పారుదల అవుతుంది ? భూమి సారం ఏమిటి ? పరిస్థితి ఏమిటి , వర్షపాతం ఎంత ఉన్నది ? ఇవన్నీకూడ దృష్టిలో ఉంచుకోవాలి. ఇవన్నీ చూచినప్పుడు మిగతా రాష్ట్రాలకంటే ఆంధ్రకు ఎక్కువ అనుకూలత ఉన్నదని స్పష్టం అవుతుంది తుంగభద్ర ప్రాజెక్టు విషయమై మెకంజీగారినుంచి నాలుగైదు investigation reports వచ్చాయి. తుంగభద్ర నీటిని నెల్లూరువరకు కూడ ఉపయోగించుకోడానికి plan వేశారు మల్లాపురం డామ్ సైటునుంచి ఎంత నీరు ఉపయోగించుకోడానికి అవకాశా లున్నాయి, వాటి శక్తిసామర్థ్యాలు ఎట్లా ఉన్నాయి అనేదికూడ పరిశీలించారు చివరకు మైసూరు గవర్నమెంటుతో అగ్రిమెంటుకూడ అయింది

1944 వ సంవత్సరంలో మద్రాసు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న రోజున catchment గురించి కాని rainfall గురించి కాని ఆనాడు మైసూరు ప్రభుత్వం తలలో పుట్టలేదా అని నేను అడుగుతున్నాను Commandable area ఇటువంటివన్నీ వారిదృష్టిలో లేకపోయాయా అని అడుగుతున్నాను అదే విధంగా ఈనాడు ఏ బేసిస్ మీద మార్చి తిరిగి allocate చేయాలని అంటున్నారో ఆనాడు అటువంటి బేసెస్ ఉన్నదని బొంబాయి ప్రభుత్వానికి వారి ప్రతినిధులకు తెలియకుండాపోయిందా అని అడుగుతున్నాను ఈనాడు మైసూరు ప్రభుత్వం ఒకటే చెబుతోంది - మేము 1957 ఒప్పందానికి సంతకం పెట్టలేదని అంటున్నారు. అటువంటిది అవసరంలేదని నేను చెబుతున్నాను. అంతకుముందే వారికి పరిమితమైన నీటితోనే, కృష్ణా నీటితోను, భీమానీటితోను సంబంధం లేకుండా, 1944 ఒప్పందంలో సంతకము చేశారు. ఒక్కచుక్క ఎక్కువ ఉపయోగించవలసి వచ్చినా - లక్కవల్లిలో పవర్ కుగాని మరొక రీతిగా గాని ఉపయోగించవలసివస్తే భీమా ఆనకట్ట దిగువను వదలిపెట్టాలని స్పష్టంగా కండిషన్సు ఉన్నాయి. మల్లాపురం డాముకుపైన 15 T.M.C. నీరు ఉపయోగించుకోవాలి అని స్పష్టంగా ఉన్నపుడు ఈనాడు కె. సి. రెడ్డిగారివంటి బాధ్యతకలిగిన కేంద్రప్రభుత్వమంత్రి 'మేము సంతకం చేయలేదు కనుక ఇది చెల్లదు' అనడం అర్థరహితంగా ఉంది, వారి గౌరవానికి కూడా అంతబాగా కనిపించడంలేదు. ఆ ఎగ్రిమెంటులో వారు సంతకం చేయవలసిన పనిలేదు. వారికి పరిమితమైనది తుంగభద్రతోనే అని 1944 ఒప్పందంలో స్పష్టంగా ఉంది. 1958 లో తుంగభద్రనీటి ఎగువకాలువ విషయం వచ్చినపుడు, ఖోస్లా రిపోర్టు వచ్చినపుడు, కృష్ణా-పెన్నారు ప్రాజెక్టుపై విపరీతమైన ఆందోళన వచ్చినపుడు—అప్పటినుంచి కూడా చెప్పాం. తుంగభద్ర నీరు కొద్దిగా ఉంది. తుంగ

భద్ర ప్రాజెక్టు అనేది కేవలం క్షామప్రాంతాలకు ఉపయోగపడేందుకు ఉద్దేశించబడింది, అందుకై గతశతాబ్దంనుంచి ఇన్వెస్టిగేషన్స్ జరిగాయి. ఆనాడు మద్రాసు కాబినెట్‌లో వుండే బాధ్యతగలిగిన మంత్రిగారు—ఆయన మా మిత్రుడే, బళ్లారి ప్రాంతంనుంచి వచ్చినవారు – పదేపదే సూచిస్తూ ఉండేవారు మెకంజీ స్కీము అంటావు, దానివల్ల ఒరిగేది ఏమిటి, ఐర్లెండు స్కీము బాగాలేదా అనేవారు. 1888 లో ఐర్లెండు అనే ఇంజనీరు ఇన్వెస్టిగేట్ చేసి ఒక రిపోర్టు ఇచ్చారు తుంగభద్రా బేసిన్‌లోనే Wet-irrigation డెవలప్ చేయాలని అన్నారు ఈనాడు మైసూరుప్రభుత్వం భద్రమైన గాని తుంగభద్రా left canal కు గాని 33 T M C ఎక్కువ అడుగుతోంది అంటే ఆ ఉద్దేశంతోనే అడుగుతోంది, కంప్లీట్‌గా Wet-irrigation డెవలప్ చేయాలని వారి ఉద్దేశం. ఆనాడే మాకు ఆ విషయం అర్థమైంది దానివల్లనే right side canal గురించి left side canal గురించి పేచీలు ఉంటున్నాయి. ఈ ప్రాజెక్టును conceive చేసినపుడే, investigation చేసినపుడే హైదరాబాదుస్టేటులో వుంటూ ఇపుడు ఆంధ్రప్రదేశ్‌లో వుంటున్న గద్వాల మొదలైన తాలూకాలకు నీరు అందించవలసిన బాధ్యత ఉంది. ఆ హక్కు ఈనాటికి మనకుఉంది ఆ claim మనం తప్పనిసరిగా put-up చేయాలి—Left-Canal నుంచికూడా ఏ రకమైన ఇరిగేషన్ అయినప్పటికి, పరిమితమైన నీరును అన్నిరాష్ట్రాలకు క్షామబాధ నుంచి ఎంతవరకు అవకాశంఉందో ఆలోచించి సూచనలు చేయవలసివుంది ఒరిజినల్‌గా మద్రాసు ప్రభుత్వంవారు 95% మెట్ట అని శాంక్షన్ చేశారు తదుపరి ⅔ తరి, ⅓ మెట్ట అని మార్చారు అనుకోండి, అదేమోస్తరుగా కృష్ణా నీటివిషయం తీసుకుందాం మలప్రభకుపైన ఎక్కువ అవకాశాలు లేవు. చాలా లిమిటెడ్ అవకాశాలు ఉన్నాయి. మహారాష్ట్ర ప్రభుత్వం పవర్ కోసమని కోయినా ప్రాజెక్టు అనే పేరుతో కృష్ణ జలాలను సముద్రంలోనికి తరలించడం ఏ పరిస్థితులలోను ఏ రాష్ట్రంకాని కేంద్రప్రభుత్వంకాని అనుమతించకూడదు. అంతకంటె అన్యాయమైనది, అపకారంచేసేది మరొకటి వుండదు. మనం నదులకు దిగువభాగంలో వున్నాం కనుక నందికొండ కడతామంటేను శ్రీశైలం కడతామంటేను వారికి ఏ విధమైన ఆక్షేపణకాని ఎందుకో అర్థం కావడంలేదు. 50, 60 సంవత్సరాలుగా కృష్ణానది రీడింగ్స్ తీసుకుంటే చాలా వేరియేషన్స్ ఉన్నాయని తెలుస్తున్నది. ఒకప్పుడు 800 T M.C. వుంటేఒకప్పుడు 300 T M C. కూడా వస్తున్నది. మనం last లో వున్నాము. కొన్ని దిగువ ప్రాంతాలలో వర్షాలు పడనిచోట్ల, ప్రతి సంవత్సరం ప్రాజెక్టులు నిండనిచోట్ల carry over రిజర్వాయర్లు కడతారు. చివరి ప్రాంతంలో ఉన్నటువంటివారు నందికొండలో 590 అడుగుల రిజర్వాయరు కట్టినందువల్ల పైనుండేవారికి వచ్చేనష్టం. ఏమిటో?

నాకు అర్థంకావడంలేదు. దానివల్ల వారికి ఉపయోగంకూడాఉంది. ఒక సంవత్సరం నీరు తక్కువ వచ్చినా, మరొక సంవత్సరం ఎక్కువ వచ్చినా, రిజర్వాయరులో నీళ్ళు ఎక్కువ ఉండడానికి అవకాశం ఉన్నట్లు తేలితే అవసరంవస్తే ఉపయోగించుకోడానికి అవకాశాలు ఏర్పడతాయి అదేవిధంగా శ్రీశైలం ప్రాజెక్టు తీసుకోనండి. దానివల్ల నష్టం ఏమిటి? ప్లానింగ్ కమిషన్, కేంద్ర ప్రభుత్వమూ శాన్క్షన్ చేసిన నందికొండ ప్రాజెక్టుకు అందవలసిన నీరు శ్రీశైలం నుంచి పారాలి మనప్రభుత్వం ముసుగులో పెట్టుకుంటే ప్రయోజనంలేదు. తుంగభద్ర నీటితో పారుదలకాని రాయలసీమ ప్రాంతానికి కృష్ణ నీటిని దిగువనుంచి తెప్పిస్తే అక్కడవుండే కరువుకాటకాలను నివారించడానికి సాధ్యంకాదు కర్నూలుజిల్లా, కడప, గండికోట దిగువప్రాంతానికి కృష్ణ నీటిని అందించినప్పుడే రాయలసీమకు ఎక్కువ సదుపాయం కలగడానికి అవకాశం ఉంది. మద్రాసు రాష్ట్రంలో అన్నిచోట్లకంటె వర్షాభావం వున్న ప్రాంతం యాడికి తాడిపత్రి తాలూకాలో ఉంది - పెన్నారు ఉత్తరభాగంలో వున్న జమ్మలమడుగు కూడ అటువంటిదే. ఆ ప్రాంతాలు ఈనాడు తుంగభద్ర హైలెవెల్ కెనాల్ స్కీములో చేర్చబడలేదు. దానికి ఇన్వెస్టిగేషన్లు కంప్లీటు కాని కారణంచేత, అంతకుముందు ముగించిన ఇన్వెస్టిగేషన్ రిపోర్టును ఆధారంగా పెట్టుకొని మొదటిప్రణాళికలో include చేయాలనే ఉద్దేశంతో కేంద్రప్రభుత్వానికి పంపినందువల్ల ఆ నాడు అవి చేర్చబడలేదు. ఈ విషయం వెంకటకృష్ణయ్యగారు దృష్టికి తీసుకురావడం జరిగింది. ఆ నాడు డిప్యూటీ ముఖ్యమంత్రిగా ఉండి పి. డబ్ల్యు. డిని చూసే సంజీవరెడ్డిగారి దృష్టికికూడా తీసుకురావడం జరిగింది. అటువంటి ప్రాంతాలకు కృష్ణనీరు అందించే ఏర్పాటు చేస్తామని అన్నారు. అనంతపురం జిల్లాలో తుంగభద్ర హైలెవెల్ ఛానెల్తో నీరు అందని ప్రాంతాలు అనేకం ఉన్నాయి. మాకు wet irrigation తో పని, కరువునుంచి మమ్ములను రక్షించండి, లేకపోతే మరొకప్రాంతానికైనా చేరుకుంటాము, ఆ ప్రాంతం ఏదో చెప్పగలిగితే, తుంగభద్ర నీరు అందని ప్రాంతాలకు - అంటే కడపజిల్లా, గండికోట దక్షిణప్రాంతాలకు, ఇంకా ఏ ఏ ప్రాంతాలకు కృష్ణా పెన్నారు ప్రాజెక్టు క్రింద నీరు ఇవ్వడానికి ఉద్దేశించబడిందో వాటన్నింటిని కృష్ణనీరు తప్పనిసరిగా అందించినపుడే రాయలసీమను కరువునుండి రక్షించటానికి సాధ్యం అవుతుంది. అదేవిధంగా పెన్నారు దక్షిణభాగం, నెల్లూరు జిల్లాలోని ప్రాంతాలను కూడ రక్షించుకోగలుగుతాము. దమ్మిడీ ఎక్కువ ఖర్చుకాకుండా పవర్ కావలసినంతగా డెవలప్ చేసుకునే అవకాశా లున్నాయి. బద్వేల్ వాలీ క్రాస్ చేయడానికి కూడ అవకాశా లున్నాయేమో పరిశీలించాలి. పూర్తిగా wet

irrigation డెవలప్ చేయాలని మైసూరువారు అనుకుంటున్నారు. భీమాపై ఆనాడు హైదరాబాదు ప్రభుత్వం 115 T.M C. upper krishna projectకు ప్రొవైడ్ చేశారు మనకు వచ్చే 470 T.M.C నందికొండదగ్గర సిద్ధేశ్వరం దగ్గర ఉపయోగించబోతున్నాము. కృష్ణానీటిని పవర్ కోసం ఉపయోగించడం అనే మహారాష్ట్రవాదన ఏ ప్రభుత్వమూ ఒప్పుకోదు, ఒప్పుకోకూడదు విద్యుచ్ఛక్తి నాలుగైదు రాష్ట్రాలకు కలిపి power grid పెట్టబోతున్నారు దేశం మొత్తంమీద ఒకే grid ఏర్పాటు చేసే అవకాశం ఉంది.

కావలసినంత పవరు డెవలప్ చేయడానికి అవకాశం ఉంది వరదల నుంచి రక్షించడానికి అవకాశం ఉంది ఆంధ్రదేశమును కరువునుంచి, వరదల నుంచి రక్షించడానికి తప్పనిసరిగా ప్రాజెక్టులు, రిజర్వాయర్లు అవసరం పోచంపాడు దగ్గర 500 T. M C. నీరుంది. 240 T. M C. మహారాష్ట్రకు యిచ్చారు పోచంపాడు దగ్గర ఉపయోగించేది 240 T. M. C. అనగా 20 వంతుల నీరు మాత్రమే అదికూడా ఉపయోగించ కూడదంటే అర్థంలేనటువంటిది. Catchment గాని run off గాని తీసుకుంటే క్రిందనే ఎక్కువ ఉండేది. వాదనకోసం వీలున్నంతవరకు లాగవలెననే దృష్టితో మహారాష్ట్రలు చేస్తున్నారు మన అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆంధ్రకు న్యాయం చేకూరుస్తారనే నమ్మకం ఉంది సెంట్రల్ పవర్ కమిటీ ప్రొవిజినలుగా మనకు allocate చేశారు Reasonable గా మైనరు అడ్జస్టుమెంట్సు చేసుకుని వివాదం తొందరగా తేల్చుకుంటే ఆంధ్రదేశానికి క్షేమం, మహారాష్ట్రానికి క్షేమం మైసూరు క్షేమం. సెంట్రల్ గవర్నమెంటుపై ఒత్తిడి తీసుకువచ్చి వివాదము తొందరగా తేల్చివేయాలని కోరుతూ యీ తీర్మానాన్ని సమర్థిస్తున్నాను.

(*The Deputy Speaker in the Chair*)

*శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు అధ్యక్షా, గోదావరి కృష్ణానదులకు ఎన్ని కట్టలు కట్టినా ఎంత ఎత్తైన కట్టలు కట్టినా ఎన్ని సొరంగాలు త్రవ్వినా ఆ కట్టలలో ఎంతనీరు ఉండినాకూడ మా చిత్తూరు జిల్లాకు యేమీ ప్రయోజనం లేదు. అయినా కూడ యీ సమస్య యావత్తు మన రాష్ట్రం మొత్తానికైన సమస్య అని నిరూపించుటకు నేను మాటలాడదలచుకున్నాను. మనకు సంబంధం లేదుగదా ఎవరు ఎట్లాపోతే యేమని ఉండడానికి సాధ్యమయే సమస్యకాదు. ఇది యావదాంధ్ర రాష్ట్రమునకే ప్రాణతుల్యమైన సమస్య. రాష్ట్రములో ఏ భాగంలో ఎవరికైనా బాధకలిగితే రాష్ట్రం అంతా బాధపడవలసిన మహా గొప్ప సమస్యగా పరిణమిస్తుంది. కాబట్టి యీ విషయాన్ని ప్రాంతదృష్టితో కాకుండా యావత్తు రాష్ట్రానికి దీనిని సమన్వయించి దీనికై పాటు పడవలసిన

దనే విషయాన్నిదృఢపరచుటకు నేనుకొన్ని విషయాలు మాటలాడదలచుకున్నాను "నీరే ప్రాణాధారం" అని పెద్దలు చెప్పారు. ఈ సూక్తి వ్యక్తికే కాకుండా దేశానికి ప్రవర్తించే సూక్తి, సత్యము వ్యక్తి ప్రాణమునకు నీరు యేవిధంగా ఆధారమో అదే ప్రకారం యావత్తు దేశంలో ఉండే ప్రాణులకు నీరు ప్రధానము. నీటిని ఏ విధముగా అనువు పరచుకుని ఉపయోగించుకుంటే దేశంఅంతా అభివృద్ధికి వస్తుందో అటువంటి సందర్భాలను చక్కపరచడానికి ఆయా దేశాలకు సహజమైన స్వభావసిద్ధమైన హక్కులు కలవు మనదేశంలో నది పారుతూఉంటే, నదిపైన యేదైనా నిర్మాణం చేసుకోవలసి వచ్చినప్పుడు దానికి యితరుల యొక్క ఆక్షేపణగాని వారి సమ్మతంగాని సాధారణంగా ఉండనక్కరలేదు కాని మనకు స్పష్టంగా తెల్పిన విషయమే— ఒకచిన్ననదిగాని పెద్దనదిగాని, దాని విషయమై నీటి తగాదా వచ్చినప్పుడు ప్రస్తుతం ఏ విధముగా ఎవరికైతే ఉపయోగపడుతున్నదో అటువంటి ఉపయోగానికి భంగం లేకుండా పైన ఉన్నవారు ఏ విధముగా చేసుకోవచ్చుననే సూత్రం సామాన్యంగా అందరికి తెలిసిన సూత్రం. న్యాయబద్ధమైన సూత్రం చట్టంలో యేర్పడ్డ సూత్రం. కాబట్టి యిప్పుడు మన గోదావరి, కృష్ణానదులమీద ఉండే నిర్మాణం యే విధముగా భంగం లేకుండా చేసుకోవలసినభారం మనమీద ఉంది. ఒకవేళ 1951 వ సంవత్సరంలో జరిగిన కట్టుబాటు, సంధి యిప్పుడు చెల్లకూడదని ఎవరైనా వాగ్దానం చేసినట్లయితే ధవళేశ్వరము ఆనకట్ట, కృష్ణా బ్యారేజిల గతి ఏమిటి ? వాటినికూడ రద్దుచేయవచ్చునుకదా సాధ్యమైతే. ఎన్నో సంవత్సరాలుగా కట్టలు కట్టుకుని దానివల్ల దేశం అంతా సుభిక్షంగా, సారవంతంగా సస్యశ్యామలంగా ఉంటూ వచ్చినా కూడా దానిని ఎవరైనా రద్దుచేయడానికి పూనుకుంటే చేయవచ్చును కదా. అప్పుడు మనం యేమిచేస్తాం ? వారిదగ్గరికి వీరిదగ్గరికి అర్జీలు దాఖలు చేసుకుంటూ ఉంటామా లేకుంటే హక్కులను కాపాడుకోడానికి ప్రయత్నం చేస్తామా? సామాన్య ప్రజలుకూడ నీటికివచ్చే తగాదాలతో కోర్టుకు వెళ్ళడము ప్రతిరోజూ చూస్తూ ఉన్నాం. ఒక చిన్న కాలువలోనుంచి, బావిలోనుంచి లేదా చెరువులోంచి నీరు తీసుకోడానికి తగాదా వచ్చినప్పుడు దానివిషయమై రైతులు ఎంతవరకు పోరాడుచున్నారో ఎంత డబ్బు ఖర్చు చేయుచున్నారో ప్రాణాలు కూడా ఏ ప్రకారంగా అర్పిస్తున్నారో చూస్తునే ఉన్నాం. వ్యక్తికి, వ్యక్తికి సంబంధం ఏ విధంగా ఉంటుందో అదేవిధమైన సంబంధం రాష్ట్రానికి రాష్ట్రానికి ఉండవలసి ఉంటుంది. అటువంటి సందర్భంలో అటువంటి తగాదా వచ్చినప్పుడు కర్తవ్యము ఏమి అనేది గమనించవలసి ఉంటుంది. 1951 వ సంవత్సరంలో జరిగిన ఒడంబడిక చెల్లదని చెప్పింది యెవరు? చెప్పదగిన హక్కు కలిగినవారు యెవరు ? యావత్తు దేశం ఒకటిగా ఉన్నప్పుడు కేవలం రాష్ట్రాలు భిన్నంగా

ఉన్నవనే కారణంచేతనే యిదివరకు దృఢమైన కార్యాలన్నీ చెడిపోవడానికి మార్గదర్శకం చేయడం యేమాత్రం సమంజసంకాదు 1951 సంవత్సరంలో జరిగిన ఒడంబడిక ననుసరించి ఆంధ్రరాష్ట్రంలో బ్రహ్మాండమైన ప్రయత్నాలు జరిగినాయి. ఒడంబడికయొక్క సత్యాసత్యములు నిజానిజములను గూర్చి మహోపన్యాసములు చేసిన శ్రీ రాజుగారి ఉపన్యాసము, శ్రీ సుందరయ్యగారి ఉపన్యాసము విన్న తరువాత శత్రువులకు కూడ సందేహం నివృత్తి అయిపోతుంది. అటువంటి సత్యం విషయంలో తగాదాలు పెట్టుకుని లేనిపోని కాలయాపన చేసుకుంటూ కక్షలకు దారితీసిన దానివల్ల ఫలితము యేముంది? వ్యక్తులమధ్య వివాదంవస్తే దెబ్బలాడుకుంటారు కోర్టులకు పోతూఉంటారు. దేశంలో తగాదా వచ్చినప్పుడు దానిని తీర్చేవా రెవరు? తగువైన ఒకసంస్థ ఉండడానికి సాధ్యంకాదు U N. O లో జరుగుతూ ఉండేది ప్రత్యక్షంగా చూస్తున్నాం మనదేశంఅంతా ఒకటి. దేశంలోని రాష్ట్రాలన్నీ ఒకే కట్టుబాటుకి లోబడిఉండేదేశం మనది వ్యక్తులమధ్య ఏ ప్రకారం నీతినియమాలు ఉండవలెనో ఆ ప్రకారం మన రాష్ట్రంలో నీతి నియమాలు లేకుండాపోతే ఒకరాష్ట్రం మరొకరాష్ట్రంతో దెబ్బలాడుకోడంతప్ప గత్యంతరంలేదు దెబ్బలాటలు లేకుండా చూడవలసినవారు ఎవరు? దేశమును పరిపాలించేది భారతప్రభుత్వం ఆ ప్రభుత్వంకూడా చేయకపోయినప్పుడు మనం యేమి చేయవలసి ఉంటుంది సంధికి రమ్మని పిలిచినప్పుడు పోవడం మాట్లాడడం సంధి జరగలేదని భావించుకోవడము. దీనికంటె వేరేమార్గం ఉన్నదా అనే విషయం గమనించవలసిఉంది శ్రీ గౌతు లచ్చన్నగారు మాట్లాడుతూ పార్టీ సమస్యగా బయలుదేరారు. కాంగ్రెసువారు ఒకవేళ ఆదేశము యిస్తే దానికి గవర్నమెంటు లోబడిపోవచ్చునవే అభిప్రాయం కనపరిచారు నాకు ఏవిధమైన సందేహమూ లేదు ఇది పార్టీకి సంబంధించిన విషయముకాదు అన్ని పార్టీలకు అన్నివర్గాలకు సంబంధించిన సమస్య. ఏదో ఒకపార్టీ ఆదేశం యిస్తే మన గవర్నమెంటు లోబడుతుందని నమ్మడానికి ఆస్కారం లేదు ఈ విషయంలో ఆమూలాగ్రంగా యింతచర్చ, తీవ్రమైన విమర్శ జరిపించి మనప్రభుత్వము చేసిన ప్రయత్నం చాల ప్రశంశనీయమైన ప్రయత్నం.

ఈ ఉపన్యాసాలవల్ల ' ఈ వాదవివాదాలవల్ల ఈ సమస్య పరిష్కారమవుతుందనే నమ్మకము నాకులేదు ఎవరిమాట వారు చెపుతున్నారు ఏమైనప్పటికి 1951 లో జరిగిన ఒడంబడిక స్థిరమైన ఒడంబడిక ఇది న్యాయమైన రైటు అని నా అభిప్రాయము. భారతప్రభుత్వం ఈ విషయములో న్యాయం చేయకపోయినా సుప్రీంకోర్టుకు పోవలసిన ప్రయత్నము చేయడానికి తగుమైన

ఆధారాలున్నవి కాబట్టి దీనిని సుప్రీమ్‌కోర్టు కయినాసరే తీసుకొనివెళ్ళి సత్యాన్ని నిరూపించడానికి ప్రయత్నం చేయాలని వారిని ప్రోత్సహించడానికే ఈ కొద్ది నిమిషాలు తీసుకోడానికి ప్రయత్నము చేశాను. మన సత్యనారాయణ రాజుగారికి ప్రత్యేకముగా ఈ విషయమై ఉత్సాహం కల్పించవలసిన అవసరం లేదని వారి ఉపన్యాసాలవల్ల కనపడుతోంది ఇది వారి ధర్మమయినా కూడ దీనిలోవున్న విషయాలను బయటపెట్టి అందరికి తెలియచెప్పి పట్టుదలతో నిర్వర్తిస్తున్నందుకు వారిని అభినందిస్తున్నాను. దీన్ని arbitration కు పంపవలసిన అవసరంలేదని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ మౌలా సాహెబ్ అధ్యక్షా, మంత్రిగారు నదీజలాల పంపకము తగాదా విషయములో చదివిన స్టేటుమెంటు విన్నాము. ఈనాడు 1951 ఒప్పందానికి బదులుగా కొత్తఒప్పందం కావాలని వారు అంటున్నట్లు తెలుస్తోంది. దీన్ని అందరు సుదీర్ఘముగా రాజకీయ నిపుణతతో ఆలోచించవలసి వుంది. ఇరుగుపొరుగు రాష్ట్రాల అన్యోన్యత భగ్నముచేసే రకముగా ఇది తయారయ్యేటట్లు తోస్తున్నది వాయువు అవారము, మేఘములు ఖనిజసంపదలు, అడవులు దేశములోవున్న నదులు ఉమ్మడి ఆస్తిగా భావించాలి. హిందూదేశ ప్రభుత్వంలో గాని, మహమ్మదీయ ప్రభుత్వంలో గాని ఒప్పందాలన్నిటిని అదే దృష్టితో చేస్తూ వచ్చారు. సముద్రంలోని నీరు ఆవిరి రూపంలో మేఘాలుగామారి వర్షాలు కురిసినా ఆ నీరంతా నదులద్వారా తనజన్మస్థానం సముద్రంలోకి ప్రవహించితీరాలి. ఈ నీరు మాది, ఇది మా సరిహద్దులలో వుంది అనిచెప్పడం చాల విచారకరం. కేంద్ర ప్రభుత్వం మొత్తం హిందూదేశంయొక్క ఐక్యతను కాపాడాలి. 1951లో ఏర్పాటు చేసుకొన్న ఒప్పందాన్ని అమలుజరపడమే న్యాయమని వారికి సూచిస్తున్నాను. ఉమ్మడి మద్రాసు రాష్ట్రములో ఈ ఒప్పందము జరిగింది. ఏ రాష్ట్రములో జిల్లాలలో వర్షములు కురిసినపుడు వారి పట్టా భూములలో నిల్వచేసుకొన్న నీరు వారిదికాని ఒక ప్రవాహముగా ఏర్పడి ఒక నదిగా ఒక జిల్లానుంచి మరొక జిల్లాకు తద్వారా సముద్రములోకి పోయే నీటిని ఎవ్వరూ అరికట్టడానికి వీలులేదని మనవిచేస్తున్నాను. నాగార్జునసాగర్ కుడికాల్వ 26 వేల ఘ. అ. నీరు పారడానికి వీలుగా త్రవ్విస్తామని ఉమ్మడి మద్రాసు ప్రభుత్వంవారు చెప్పారు. సర్కారు జిల్లాలలోని కొన్ని ప్రాంతాలు వెనుకబడివున్నవి ఈ నాగార్జునసాగర్ కుడికాలవ నెల్లూరు జిల్లాలోని దర్శి, పొదిలి, కనిగిరి, ఉదయగిరి తాలూకాలకు చాల తోడ్పడుతుందని ఆశించాము. కావలి కనుపూరు కాలవకూడ దీనిలోని ఒక భాగమనుకొన్నారు, దానిని వారు ఆనాడు మద్రాసు ప్రభుత్వంవారు ఆమోదించారు, తరువాత ఆంధ్రప్రభుత్వము

ఏర్పడింది. ఆ కాల్వ తగ్గించే విషయము వచ్చినపుడు కొంత ఆందోళన జరిగింది అప్పుడు ముఖ్యమంత్రిగావున్న గోపాలరెడ్డిగారు 21 వేల ఘ అ. నీరు పారే కాల్వకు తక్కువ లేకుండా త్రవ్విస్తాము ఇది నెల్లూరు వరకు. మొదటి దశలో కాకపోయినా రెండవ దశలో అయినా వచ్చేటట్లు చేస్తామని హామీ ఇచ్చారు. 1955 ఏప్రిల్ 22 తేదీనుంచి దీనిని గురించి నేను అనేక ఉపన్యాసాలు చేశాను. ఏమయినా అది రాదనే సందేహం ఆనాడే ఏర్పడింది. 1959 డిసెంబరులో అప్పటి ముఖ్యమంత్రిగారు ఈ నాగార్జునసాగర్ నెల్లూరు జిల్లాకు లేదు అని చెప్పారు. మా ఆశలన్నీ నిరాశలయి పోయినవి. ప్రపంచ శాంతిదూత అయిన శ్రీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు కూడ 1955 జనవరి 15 వ తేదీన ఉదయగిరి ప్రాంతము చాల వెనుకబడిన ప్రాంతము, ఇటువంటి ప్రదేశము హిందూదేశములో ఎక్కడా చూడలేదని తెలిపి వున్నారు. గౌరవనీయులయిన అప్పటి గవర్నరు శ్రీ చందూలాల్ త్రివేదిగారు ఈ ప్రాంతానికి ఇదే మోక్షమని నాగార్జునసాగర్ స్కీము sanction చేశారు. ఈ ప్రాంతాలను దర్శించాలని అనేక ఉపన్యాసాలద్వారా వారికి విజ్ఞప్తి చేశాను. కాని రాలేదు. ఆ కొరత తీర్చలేదు

ఈ ప్రాంతాన్ని దర్శించాలని భీమసేన్ సచార్‌గారికి తే 14-2-60 న ఒక మెమొరాండం ఇచ్చాను. ఏదో రాజకీయ విభేదాలతో ఒక ప్రాంతాన్ని నాశనం చేయటం తప్పు. అక్కడకూడ కొన్నిప్రాంతాలలో బంగారంలాంటి భూములు వున్నాయి. సముద్రతీరంలో వున్నవారు మాప్రాంతంలోని నీరే ఆవిరైయె మేఘాలుగామారి మీకు వర్షాలు కురుస్తున్నాయి. వాటిని నవీన పద్ధతులలో మేము అరికట్టలేము. రష్యావారు చంద్రమండలం చుట్టూ రాకెట్‌ను తిప్పినట్లుగా మా తెలివితేటలతో మేఘములను అరికట్టుతామంటే దేశం ఏమౌతుంది ? అందరమూ ఒకే దేశస్థులమని మైసూరు ప్రభుత్వంవారికి మనవి చేస్తున్నాను దేశ క్షేమందృష్ట్యా రాజకీయ విభేదాలకు చోటివ్వకుండా నాగార్జున సాగర్‌కు ఎలాంటి ఆటంకము లేకుండా, కుడికాలువలో నీరు తగ్గకుండా చూడాలి. 1951 లో చేసుకొన్న ఒప్పందాన్ని దృష్టిలో పెట్టికొని హిందూదేశం భూభాగంలోవుండే సముద్రము, మేఘాలు, అడవులు గనులు వీటిని common property గా, ఎగుమతి దిగుమతులలో వచ్చేవాటాలు అన్ని రాష్ట్రాలకు యిస్తున్నారు కనుక ఆ ఒప్పందాన్ని అమలుజరిపి మనకు న్యాయం కలుగ చేయాలి. హిందూదేశంలో అనేక రాష్ట్రాలువున్నా మొత్తం దేశం అంతా ఒకటే అనే దృక్పథంతో మెలగుతున్న మన విషయాన్ని ప్లానింగ్ కమిషన్ వారు సుదీర్ఘంగా ఆలోచించి దేశానికి దీనివల్ల దుష్ఫలితాలు రాజాలవు. సత్ఫలితాలు రాబోతాయి అనే విషయాన్ని గుర్తించి 1951 సంవత్సరంలో ఉమ్మడి మదరాసు రాష్ట్రంలో నీటితగాదా పంపకం చేసుకొన్న ఒప్పందాన్ని

తప్పక వారు అమలుజరిపి ఆంధ్రప్రదేశ్ ఉద్దేశాలను వారు తప్పక పాటించాలి. మన ఇరిగేషన్ మంత్రిగారు చెప్పిన విషయాలను, మన సలహాలను, కోర్కెలను మైసూరు ప్రభుత్వంవారు, మహా రాష్ట్రప్రభుత్వంవారు నెరవేరుస్తారని అందరి స్నేహ సంబంధాలకోసం తోడ్పడుతారని ఆశిస్తూ ఇంతటితో సెలవు తీసికొంటున్నాను.

***श्री वन्देमातरम रामचन्द्र राव** (आसफ नगर). अध्यक्ष जी। सब से पहले मै रिवर ट्रेनिंग एण्ड इरिगेशन और प्लेनिंग कमीशन की सीरीज़ की एक पुस्तक में से कुछ भाग आपके सामने पढकर सुनाना चहता हूँ।

"A serious obstacle to the development of irrigation is the division of the human community into several political jurisdictions. The Irrigation Commissioners pronounced this difficulty as one of the artificial conditions and as one of the limitations in irrigation

"Our conception must change ~~and a river should~~ be regarded as one natural economic unit for the benefit of the whole community, and serve in the full development, of which political frontiers must not be allowed to interfere."

सही तौर पर देखा जाये तो अभी मै ने जो उदाहरण आपके समक्ष पढ़ा हैं वह इससे संबंधित है और इसपर जरूर विचार करना चाहिये। इसको दृष्टिगत रखते हुए आज जो समस्या सामने उपस्थित हुए है उसपर विचार करना चाहिये। नदी जल, इसकी रूप से एक नैसर्गिक और आर्थिक एकाई है जिसका सामूहिक लाभ के लिये विनियोग होना चाहिये। राजकीय सीमा इसके लिये बाधक सिद्ध नही होनी चाहिये। गोदावरी और कृष्णा, इन दो नदियों के सबंध में मैं यह कहे बिना नहीं रह सकता कि यह हमारे आर्थिक उन्नति के लिये सचमुच लाभप्रद है। इनका विनियोग बहुत ही सही ढंग से होना चाहिये। बदकिसमती से इस संबंध में पोलिटिकल फ्रानटियर का सवाल कुछ बाधक बना हुआ है। इस लिये समस्या हमारे सामने प्रस्तुत हुई है। पोलिटिकल फ्रानटियर्स का मामला अन्तर प्रदेशिक भी होसकता है, अन्तर राष्ट्रीय भी होसकता है और सैद्धान्तिक भी। इसी तरह की एक समस्या भारत और पाकिस्तान के दरमियान प्रस्तुत हुई थी, खुशकिसमतो से यह समस्या हाल ही में हल होगई है। और जो अन्तर राष्ट्रीय उलझनें पैदा हुई थीं उनका तसफ्रिया

होचुका है। आज गोदावरी और कृष्णा के ताल्लुक से जो समस्या हमारे सामने है वह अन्तर राष्ट्रीय नही है बल्कि अन्तर प्रादेशिक है और कुछ हद तक सैद्धान्तिक भी है। अन्तर राष्ट्रीय इस लिये कि इस में जो झगडा या विवाद है वह न केवल अपने प्रदेश का है बल्कि महाराष्ट्र और मैसूर से भी संबंध रखता है। इस लिये यह अन्तर प्रादेशिक है। इन्टर स्टेटल (Inter statal) है। यह मसला सैद्धान्तिक इसलिये है कि एक तरफ हमारे इरिगेशन एण्ड पावर के मन्त्री आनरबल श्री सत्य नारायण राजू का यह कहना है कि यदि कोयना नदी का जल आजकल जिस तरह अरेबियन समुद्र में जाकर निरर्थक रूप से गिर जाता है यदि उसको उसी तरह जारी रखा जाये तो इस से प्रतिवर्ष लगभग दस पन्द्रह करोड रुपये का नुकसान होता है। यह नुक़सान एक वर्ष के लिये नहीं है अपितु सदा सदा के लिये यह नुक़सान जारी रहेगा। और यह नही होना चाहिये। आगे चलकर वह यह भी कहते है कि आन्ध्र प्रदेश को सश्य श्यामला ग्रेनरी आफ़ इन्डिया भी कहा जाता है। यह तब ही होसकता है जब कि इस प्रदेश को नदी जल सपूर्ण रूप से प्राप्त हो वह अधिक से अधिक उत्पादन करे जिस से भारत की शाम परिस्थिति के निवारण में वह सहायक हो। एक तरफ तो आनरबल श्री सत्यनारायण राजू साहब का यह वाद है। मैं इस वाद के सबम्ध में यह ज़रूर कहूँगा कि इस में बहुत ज़बरदस्त अर्थ है। इस को बहुत ही लाइटली ब्रश एसाइड (Brush aside), नही किया जासकता। वैसे ही महाराष्ट्र के चीफ मिनिस्टर श्री चवान का भी आरग्युमेंट होसकता है। वह अपने प्रदेश के लिये भी यही कहेंगे और इस के लिये स्वीडन का उदाहरण देंगे जहाँ के उत्पादन में सब-क्रिय सहायक यानी कानट्रिब्युशन (contribution) शक्ति का होता है। वह है :

"Generally, 92 per cent of the total output is being generated by thermal stations. When Sweden has been able to do this to its advantage, not to its detriment, why not India emulate Sweden's example?"

कहना यह है कि जब स्वीडन के अंदर ९२ फीसद आउट पुट (out put) हाइड्रो पावर या हाइड्रो एनरजी से ही प्राप्त होता है। तो फिर क्यों न भारत वर्ष स्वीडन के एगज़ामपल का अनुकरण करे। अनुकरण करने से कोई नुक़सान तो न होगा फ़ायदा ही होगा। चवान

साहब का ऐसा वाद समर्थनीय होसकता है। लेकिन इस कानटेक्स्ट (context) में नही। फिर भी यह तो नही कहा जासकता कि चवान साहब का यह वाद बिलकुल निरर्थक है इस लिये इस को लाइटली ब्रश एसाइड किया जासकता है। इस दृष्टि से देखा जाये तो गोदावरी और कृष्णा की जो समस्या हमारे सामने हो वह न केवल अन्तर प्रादेशिक है अपितु सैद्धान्तिक भी है। और यह सैद्धान्तिक झगडा हमारे सामने प्रस्तुत हुआ है। इन परिस्थितियो में क्या यह ठीक होगा कि हम इन अन्तर प्रादेशिक झगडे को इतना आगे बढाये जिस से समूचे देश में एक प्रकार का संक्षोभ पैदा होजाये। मै नही समझता कि इस चीज़ को श्री अल्लूरी सत्यनारायण राजू भी समर्थन करेंगे। उन्होंने यह प्रस्ताव सभा के सामने रखते हुए स्पष्ट रूप में बतलाया कि इस प्रस्ताव के रखने से मेरा यह मतलब नही है कि भारत में जो पेरोकियलिज़म (Parochialism) या सकोचित भावना आजकल बढती जारही है उस में मैं कुछ एड (Add) करूँ या उस में और सहायक साबित हूँ। एक समस्या उत्पन्न हुई इसलिये वह इसको हमारे सामने रखने पर मजबूर हुए है। श्री सत्यनारायण राजू का यह दृष्टिकोण समर्थनीय है। किन्तु इन दृष्टिकोण को सामने रखते हुए उन्होंने जो प्रस्ताव हमारे सामने रखा है, उनसे प्रार्थना करूँगा कि वह उस प्रस्ताव में कुछ संशोधन करें। मैं उनका प्रस्ताव आपके सामने पढकर सुनाता हूँ।

This Assembly views with deep concern the efforts that are being made by some neighbouring States for *de novo* allocation of Krishna and Godavari waters.

पहले वाक्य में श्री राजू ने अपनी सदभावना के कारण जिन स्टेट्स से हमारा झगडा है उनके नाम वहाँ नहीं लिखे हैं। इस तरह उन्होंने अपनी जिस दृष्टिकोण का परिचय दिया है मैं कहूँगा कि उसको न केवल सब मेम्बर्स सराहना चाहिए बल्कि अगर समस्त देश में इस तरह का दृष्टिकोण होजाय तो अच्छा है। यह दृष्टिकोण जो संकोचितता को न बढ़ाने और दूसरे प्रदेशों के प्रति विद्वेष न व्यक्त करने का है वह सचमुच समर्थनीय हैं। इसी दृष्टिकोण को और बढ़ाते हुए मैं यह कहूँगा कि अगर इस प्रस्ताव में से "By some neighbouring States" के दो चार अलफ़ाज़ डेलिट (delete) करदिये जाये तो इस प्रस्ताव का

जो अर्थ है वह निरर्थक नही होने पाता। प्रस्ताव के द्वारा आप जो विचार प्रकट करना चाहते है वह इन को निकालदेने में भी स्पष्ट होजाते है। "By some neighbouring states" से ठीक तौर पर मैसूर ओर महाराष्ट्र स्टेट्स की ओर सकेत होता है। इस चीज़ का दिगदर्शन होता है। मैं सच बोलने और वास्तविकता को प्रकट करने से नही डरता। सच बोलना मेरा फ़र्ज़ है। लेकिन जब हम इस देश में जो एक तरह का विक्षिप्त वातावरण है उसको दूर करने के लिये आगे बढ रहे है तो क्यों न एक दो पद और आगे बढकर यह दो तीन शब्दों को निकालदे। इस से प्रस्ताव निरर्थक तो नही बनजाता। मैं इरिगेशन एण्ड पावर मिनिस्टर साहब से यह प्रार्थना करूँगा कि वह इसपर .

**श्री अल्लूरि सत्यनारायण राजू :** एक मिनट के लिये माफ़ कीजिये। जिन शब्दों को आप प्रस्ताव से निकालदेना चाहते हैं, आप की जो चाह है वह मेरे लिये स्पष्ट नही है। क्या आप उस को स्पष्ट करने की तकलीफ़ उठावेंगे ?

**श्री वंदेमातरम रामचन्द्र राव :** आनरबल मिनिस्टर साहब का यह दृष्टिकोण है यह समस्या या विवाद पोलिटिकल फ्रानटियर्स की वजह है और मैसूर और महाराष्ट्र प्रातों से है। अगर किसी आदमी से यह कहें कि तुम एक प्रकार का झगडा खडा कर रहे हो इस तरह उसके मुँह के सामने कहें तो उसको इस बात का ध्यान होने पर भी अपनी गलती को नही मानेगा क्यो कि यह एक नैसर्गिक प्रतिक्रिय है। और वह बहेस करेगा कि मै ने ग़लती नही की है। मुझे जो कहना है वह मैं ने कह दिया है मै उसी पर टिके रहता हूँ। मैसूर और महाराष्ट्र से हमारा विवाद है। यह एक ऐसा सत्य है कि इस पर कोई भी परदा नही डालता। लेकिन मैसूर और महाराष्ट्र से विवाद रहने के बावजूद इन शब्दों को उपयोग न करके "नैबरिंग स्टेट्स" "Neighbouring States" के अलफ़ाज़ इस्तेमाल किये गये है। इन शब्दों को भी निकाल दिया जाये तो हमारा दृष्टिकोण और समग्र रूप से प्रकट होता है इसी आशा से प्रेरित हो कर ही मै ने आप से यह प्रार्थना की है। मैं यही दो तीन अलफाज़ डेलिट करने का सुझाव दे रहा हूँ। मै समझता हूँ कि मै अपने आप को स्पष्ट कर सका हूँ। अगर मिनिस्टर साहब अभी इसको स्पष्ट नहीं समझते है तो मै फिर कोशिश करूँगा। जहॉतक मैं समझता हूँ मिनिस्टर साहब इस मतलब को समझगये है। ऐसी स्थिति में जब कि हम अपने सहृदयता

का प्रदर्शन कर रहे है, इसी एसेम्बली के कुछ आनरेबल मेंबर्स जिनका नाम लेना मै उचित नही समझता वह अपने ऐसे विचारो का प्रदर्शन कर रहे है जिससे हम जो इस झगडे को मिटाकर एक अच्छे वातावरन के निर्माण की कोशिश कर रहे है। वह इस मार्ग में बाधक साबित हो रहे है। मुझे ऐसा अनुभव हो रहा है। पहले ही हमारे देश में कई ऐसी भयानक और भीषण समस्याएँ और विवाद खडे है जिनके दुशपरिणाम न केवल उत्तर भारत पर अपितु दक्षिण भारत पर भी पड रहे है। मेरा विचार है कि यह समस्या भी कही उन ही मै मिलकर उन बातों में सहायक सिद्ध न हो। यह मेरी एगज़ाइटी (anxiety) है कौतूहलता है। ऐसी परिस्थिति में प्रत्येक पक्ष और विशेपकर जो सजीदा पक्ष होता है उसका कर्तव्य होजाता है कि वह ऐसी समास्याओं में संजीदगी से व्योहार करे। हम किसी तरह से १९५१ के अग्रिमेन्ट से विचलित होने वाले नहीं है। हमको अच्छी तरह से मालूम है कि १९५१ अग्रिमेंट पर स्थिर रहने का जो निर्णय है वह गलत नही है। वह अन्यायपूर्ण नही है। हमको इस बात का भी विश्वास है कि जब यह समस्या केन्द्रीय सरकार के पास जायेगी तो वह इतनी नादानी नही करेगी कि हमारा जो स्टेन्ड है या हम जो फैसला लिये है उस फैसले को ठुकरादे या गलत करार दे। केन्द्रीय सरकार की ओर से आजतक एक भी ऐसा अपक्रम नही हुआ है जिससे हमको केन्द्रीय सरकार पर शुबह या सदेश करने की जरूरत पडे कि हमारा जो स्टेण्ड है वह केन्द्रीय सरकार के विचार के प्रतिकूल है या विरूद्ध। केन्द्रीय सरकार की यह कोशिश रही है कि इस प्रकार के जो छोटे छोटे झगडे प्रदेशों में मध्य में पैदा होते है उनको वह सुलझाये। एक फेडूल टाइप आफ गवर्नमेंट (Federal type of Government) में इस प्रकार की समस्याएँ पैदा होना नैसर्गिक है, एक लाज़मी बात है। इसी देश में नहीं किसी भी फेडूल स्टेट को लीजिये चाहे अमेरीका ही को लीजिये हर जगह किसी न किसी बहाने चाहे वाटर प्राबलम हो या कुछ और ऐसी समस्याएँ पैदा होती ही है। यहाँ गोदावरी और कृष्णा वाटर के संबन्ध में जो विवाद है वह अस्वभाविक नहीं है या कोई एक्स्ट्राआर्डिनरी (extraordinary) बात नहीं हैं। ऐसी समस्याएँ प्रिइंडिपेन्डेन्स डेज़ (Pre-independence days) में भी थी और अब पोस्ट-इंडिपेन्डेन्ट डेज़ (Post-independent days) में भी है और यह चलते रहेंगे। मै नहीं चाहता कि हम इस को कोई एक्सट्रा आर्डिनरी (extra-ordinary) रूप देकर इसपर

चर्चा करें। यह एक मामूली बात है। ऐसे झगडे पैदा होना आर्थिक उन्नति के लिये ज़रूरी भी है तथापि हमें इनको देश की ऐक्यता को दृष्टि में रखकर और इन्हें साधारण समझकर हल करना ही अकलमन्दी की बात होगी। जो प्रस्ताव पेश हुआ है मै उसका पूर्ण रूप से समर्थन करता हूँ और यही कहूँगा कि इस समस्या पर कोई हीट (heat) न पैदा की जाये। यह कहा गया कि श्री चवान या मैसूर वाले इस समस्या को कोर्ट में खीचने की कोशिश कर रहे है। यह ठीक बात नही है। मै आप को कान्स्टीट्यूशन आफ इंडिया का आर्टिकल २६२ पढ़कर सुनाता हूँ। उस में स्पष्ट लिखा है कि ·

Article 262 of the Constitution reads as follows·

262 (1) Parliament may by law provide for the adjudication of any dispute or complaint with respect to the use, distribution or control of the waters of, or in, any inter-State river or river valley

(2) Notwithstanding anything in this Constitution, Parliament may by law provide that neither the Supreme Court nor any other court shall exercise juris diction in respect of any such dispute or complaint as is referred to in clause (I)

इसमें यह बात स्पष्ट है कि केन्द्रीय सरकार इस चीज को कभी सुप्रीम कोर्ट में नही जाने देगी। और न जाने देना चाहिए। मै समझता हूँ श्री अल्लूरी सत्यनारायण राजू जो हमारे इरिगेशन एण्ड पावर के एबल मिनिस्टर है वह इस मसले का गवर्नमेन्ट आफ़ इण्डिया से तसफ़िया करवाएँगे और कोर्ट और अदालत बाजी की जो बातें चल रही है उसकी नौबत न आने देंगे। हम सदा से सोबर माईन्डेड पीपल (Sober minded people) रहे है। यह हमारा ट्रेडीशन (Tradition) है। हमें यह नही भूलना चाहिए कि हम भारतीय पहले है और कुछ और बाद में है। हमारा हर क़दम इसी विचार से प्रेरित होना चाहिए। हम इसी तत्व को दूसरो के सामने भी रख सकते है। और यह कह सकते है कि वह भी इसी दृष्टि से व्योहार करें।

इतना कहते हुए मैं अपने कथन को समाप्त करता हूँ, और जो प्रस्ताव आया है उसका समर्थन करता हूँ।

*The House then adjourned to meet again at 9-00 a. m. on Monday the 5th December, 1960.*

★